ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



**పాత్రికేయులు కావలెను**

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న ప్రజా రిపబ్లిక్ తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888



Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Districts

సంపుటి - 02 సంచిక -246 | పేజీలు - 12 | వెల - 03/- | గురువారం18 డిసెంబర్ 2025


## హైదరాబాద్‌కు రాష్ట్రపతి

**ద్రౌపది ముర్మకు స్వాగతం పలికిన గవర్నర్, డిప్యూటీ సిఎం**



**హైదరాబాద్,డిసెంబర్ 17 రిపబ్లిక్ న్యూస్.** శీతాకాల విడిది కోసం రాష్ట్రపతి ద్రౌపది ముర్మ హైదరాబాద్‌కు చేరుకున్నారు. హకీంపేట ఎయిర్‌పోర్టులో తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క తదితరులు మిగతా 2లో...

## మహిళా క్రికెటర్ శ్రీచరణికి నగదు ప్రోత్సాహకం

**రూ.2.5 కోట్ల చెక్‌ను అందజేసిన మంత్రి లోకేశ్**




**అమరావతి,డిసెంబర్ 17 రిపబ్లిక్ న్యూస్.:** మహిళా క్రికెటర్ శ్రీచరణికి రాష్ట్ర ప్రభుత్వం నగదు ప్రోత్సాహకం అందజేసింది. ఇటీవల జరిగిన ఐసీసీ మహిళల వన్డే ప్రపంచకప్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించిన మిగతా 2లో...



# జిల్లా కలెక్టర్లే ప్రభుత్వానికి బ్రాండ్ అంబాసిడర్లు

**5వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు**

**‘స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్’ మన విధానం**

**-నిత్య విద్యార్థుల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు**

**విమర్శలకు బెదిరేదీ లేదు..**

**పీపీపీతోనే మెరుగైన వైద్య సేవలు**

**అమరావతిడిసెంబర్ 17 రిపబ్లిక్ న్యూస్.** జిల్లాల కలెక్టర్లు ప్రభుత్వానికి అంబాసిడర్లుగా పనిచేయాలని, ప్రభుత్వంపై సానుకూలత రావాలంటే అధికారులదే కీలకపాత్రగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు ఏపీ గురించే చర్చించుకునేలా... ప్రభుత్వంపై ప్రజలకున్న విశ్వసనీయత కొనసాగించేలా చూడాలని అధికారులకు మార్గదర్శనం చేశారు. పొలిటికల్ గవర్నెన్సు అనేది కీలకమని... కలెక్టర్లు తమ ప్రతిభ ద్వారా కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా చూడాలని సీఎం చెప్పారు. మిగతా 2లో...



## సొంత గడ్డపై ఉన్నట్లుంది

**మీ ప్రజాస్వామ్య ప్రయాణం అభినందనీయం**

**సింహాల గడ్డపై అడుగిడడం...సొంత గడ్డపై ఉన్నట్లుంది**

**ఇథియోపియా పార్లమెంటులో మోడీ ప్రసంగం**



**న్యూఢిల్లీ,డిసెంబర్ 17 రిపబ్లిక్ న్యూస్.** ఇథియోపియా ప్రజాస్వామ్య ప్రయాణాన్ని ప్రధాని మోడీ ప్రశంసించారు. 140 కోట్ల భారతీయ ప్రజల తరఫున స్నేహపూర్వక సోదరభావ శుభాకాంక్షలు తెలిపారు. ఇరుదేశాల జాతీయ గీతాలు.. ప్రజల్లో మాతృభూమి పట్ల గర్వాన్నీ, దేశభక్తినీ ప్రేరేపిస్తాయని కొనియాడారు. ఇథియోపియా పర్యటనలో ఉన్న భారత ప్రధాని నరేంద్ర మోదీ.. ఆ దేశ పార్లమెంట్ సంయుక్త సమావేశంలో ప్రసంగిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సింహాల దేశంలో అడుగుపెట్టడం పట్ల తన సొంత గడ్డపైనే ఉందన్న భావన కలుగుతోందన్నారు. మిగతా 2లో...



## కమీషన్ల కోసమే వైద్య కళాశాలల ప్రైవేటీకరణ

**వెంటనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి : సజ్జల**



6లో.

## స్వచ్ఛ రథం సత్ఫలితాలనిస్తోంది



**లక్ష్యాల సాధనకు కలెక్టర్లు నిబద్ధతతో పనిచేయాలన్న పవన్**

- గిరిజన గ్రామాలకు రహదారి కల్పించే ‘అడవి తల్లి బాట’కు అధిక ప్రాధాన్యం
- ‘పల్లె పండుగ 1.0’ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో వేల కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం
- పంచాయతీరాజ్ సిబ్బంది శిక్షణలో దేశంలోనే ఏపీకి ప్రథమ స్థానం
- ఉపాధి హామీ పథకం ద్వారా లక్షలాది కుటుంబాలకు ఆర్థిక చేయూత

## పార్లమెంటులో మూడు కీలక బిల్లుల ఆమోదం

**వ్యతిరేకించిన ప్రతిపక్షాలు..ఆందోళన**

**విస్తృత పరిశీలనకు పంపాలని డిమాండ్**

**తిరస్కరించిన అధికార పక్షం**

**బీమా రంగంలో వందశాతం ఎఫ్‌డీఐ బిల్లు కూడా..**



**న్యూఢిల్లీ డిసెంబర్ 17 రిపబ్లిక్ న్యూస్.** పార్లమెంటు ఉభయ సభల్లో మూడు కీలక బిల్లులను కేంద్రం ఆమోదించింది. ఉపాధి హామీ చట్టం %-% 2005 సవరణ, వీబీ జీ రామ్ జీ బిల్లు, పౌర అణుశక్తి రంగాన్ని ప్రయివేటీకరించే శాంతి బిల్లులను బుధవారం ప్రతిపక్షాల ఆందోళనల మధ్యే అధికార పక్షం ఆమోదింపజేసుకుంది. రాజ్యసభలో ప్రతిపక్షాల నిరసనల మధ్య బీమా రంగంలో వంద శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డీఐ) ను అనుమతిస్తూ బిల్లును ఆమోదించారు.

మిగతా 6లో...

# ఆ ఐదుగురు బిఆర్‌ఎస్ సభ్యులే

**అనర్హత పిటిషన్లను కొట్టివేస్తూ స్పీకర్ సంచలన తీర్పు**

**ఆ ఐదుగురు పార్టీ మారినట్లు రుజువు లేదు**

**తెల్లం, బండ్ల, గూడెం, ప్రకాశ్‌గౌడ్, అరికెపూడి బిఆర్‌ఎస్ సభ్యులే**

**హైదరాబాద్,డిసెంబర్ 17 రిపబ్లిక్ న్యూస్.** ఎమ్మెల్యేలు పార్టీ మారానడానికి ఎలాంటి ఆధారాలు లేవు.. అందువల్ల వారిని అనర్హులుగా ప్రకటించలేమని తెలంగాణ తెలంగాణ స్పీకర్ ప్రసాద్‌కుమార్ స్పష్టం చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యేల అనర్హత వ్యవహారంలో దాఖలైన పిటిషన్లపై స్పీకర్ ప్రసాద్‌కుమార్ తీర్పు వెలువరించారు. తెల్లం వెంకట్రావు, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, గూడెం మహిపాల్‌రెడ్డి, ప్రకాశ్‌గౌడ్, అరికెపూడి గాంధీపై దాఖలైన అనర్హత పిటిషన్లను కొట్టి వేస్తూ కీలక నిర్ణయం ప్రకటించారు. ఐదుగురు ఎమ్మెల్యేలు పార్టీ మారినట్టు ఆధారాలు చూపలేకపోయారని తీర్పులో పేర్కొన్నారు. అనర్హత వేటుకు తగిన ఆధారాలు లేవని, సాంకేతికంగా ఆ ఐదుగురు ఎమ్మెల్యేలు భారత రాష్ట్ర సమితిలోనే ఉన్నట్టు స్పష్టం చేశారు. మిగతా 2లో...





## కాంగ్రెస్‌దే పైచేయి

**పంచాయతీల్లో అత్యధిక స్థానాలు కైవసం**

**ఇదే ఊపుతో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు**

**22న కొత్త సర్పంచ్‌ల ప్రమాణస్వీకారం**

**ప్రశాంతంగా మూడోవిడత పోలింగ్**

**హైదరాబాద్డిసెంబర్ 17 రిపబ్లిక్ న్యూస్.** గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. ఈ నెల 11, 14, 17 తేదీల్లో మూడు విడతల్లో జరిగిన పోలింగ్‌లో అన్నింటా హస్తం హవా కొనసాగింది. రాష్ట్రంలో మొత్తం12,728 సర్పంచ్ స్థానాలను ప్రభుత్వం నోటిఫై చేసింది. ఇందులో 22 స్థానాల్లో ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదు. రెండు స్థానాలపై కోర్టు స్టే విధించింది. 1,207 స్థానాలు ఏకగ్రీవం కాగా 11,497 స్థానాలకు పోలింగ్ జరిగింది. మిగతా 2లో...

# సొంత గడ్డపై ఉన్నట్లుంది

తన స్వస్థలమైన గుజరాత్ కూడా సింహాలకు నిలయం కావడమే ఇందుకు కారణమని మోదీ పేర్కొన్నారు. ప్రధాని మోదీ ప్రసంగించిన పార్లమెంట్లలో ఇది 18వది కావడం విశేషం. ఈ సందర్భంగా.. భారత జాతీయ గేయమైన 'వందేమాతరం', ఇథియోపియా జాతీయ గేయం రెండూ మాతృభూమిని తల్లిగా సూచిస్తాయని మోదీ అభివర్ణించారు. మన వారసత్వం, సంస్కృతి, ప్రకృతి అందాల పట్ల గర్వపడటమే కాకుండా.. దేశాన్ని పరిరక్షించేందుకు అవి మనల్ని ప్రేరేపిస్తాయని మోదీ పేర్కొన్నారు. తనకు లభించిన ఇథియోపియా అత్యున్నత పౌర పురస్కారాన్ని వినయంతో స్వీకరిస్తున్నట్లు తెలిపారు. భారతీయుల తరపున ఈ గౌరవాన్ని చేతులు జోడించి దేశ గౌరవాన్ని చాటుకున్నారాయన. ఇరు దేశాల మధ్య సాంస్కృతిక సారూప్యతలను ఈ సందర్భంగా ప్రత్యేకంగా కొనియాడారు. ఇథియోపియాలో అతిపెద్ద విదేశీ పెట్టుబడిదారులలో భారతీయ కంపెనీలూ ఉన్నాయని ప్రధాని మోదీ గుర్తు చేశారు. ఇరు దేశాలూ అభివృద్ధి చెందుతున్న దేశాలు కాబట్టి పరస్పర సహకారం అందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ ద్వైపాక్షిక సంబంధాన్ని వ్యూహాత్మక భాగస్వామ్యంగా వృద్ధి చేయాలని తాము నిర్ణయించుకున్నట్లు పేర్కొన్నారు. ఈ రెండు దేశాలు వాతావరణంతో పాటు స్ఫూర్తినీ పంచుకుంటాయని ఈ సందర్భంగా మోదీ తెలిపారు.

## ప్రధాని నరేంద్ర మోదీకి అరుదైన గౌరవం

**ఇథియోపియా దేశ అత్యున్నత పురస్కారం ప్రదానం**



భారత ప్రధాని నరేంద్ర మోదీకి ఇథియోపియా దేశ అత్యున్నత పురస్కారం వరించింది. అదిస్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్‌లో మంగళవారం జరిగిన ఓ కార్యక్రమంలో ఆ దేశ ప్రధాని డాక్టర్ అబి అహ్మద్ అలీ.. 'ది గ్రేట్ ఆనర్ ఆఫ్ నిషాన్ ఆఫ్ ఇథియోపియా' అవార్డుతో మోదీని సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ స్పందిస్తూ.. భారతీయులందరి తరఫునా ఈ అవార్డు స్వీకరిస్తున్నానన్నారు. భారత్-ఇథియోపియా బంధాలను పటిష్ఠం చేసేందుకు సహకరించిన ఎందరో భారతీయులకు ఇది గుర్తింపు అభివర్ణించిన మోదీ.. ఆ దేశ ప్రధాని అబీ అహ్మద్ అలీకి కృతజ్ఞతలు తెలిపారు. మోదీ.. తన తొలి ద్వైపాక్షిక పర్యటనలో భాగంగా ఇథియోపియా రాజధాని అదిస్ అబాబా చేరుకున్నారు. అంతకముందు.. విమానాశ్రయంలో ఆయనకు అబీ అహ్మద్ అలీ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇరు దేశాల ప్రధానుల మధ్య పరస్పర ప్రయోజనకర విస్తృత స్థాయి ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. థియోపియాకు వెళ్లడానికి ముందు జోర్డాన్ దేశంలో పర్యటించారు మోదీ. ఆ దేశ రాజధాని అమ్మాన్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు. రానున్న ఐదేళ్లలో భారత్-జోర్డాన్ ద్వైపాక్షిక వాణిజ్య బంధాన్ని రెట్టింపు చేసి 500 కోట్ల డాలర్ల స్థాయికి చేరుకునేలా ప్రయత్నం చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. భారతదేశ ఆర్థికాభివృద్ధిలో భాగస్వామ్యం వహించి లబ్ధి పొందాలని ఆ దేశ వాణిజ్య సంస్థలను కోరారు మోదీ. ఈ కార్యక్రమంలో ఆ దేశ యువరాజు హుసేన్ సహా వాణిజ్య, పరిశ్రమల శాఖల విభాగాధిపతులు పాల్గొన్నారు.

# ఆ ఐదుగురు బిఆర్ఎస్ సభ్యులే

**(మొదటి పేజి తరువాయి)**

మొత్తం 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లు దాఖలు చేయగా.. ఎనిమిది మందికి సంబంధించి విచారణ పూర్తి చేశారు. దానం నాగేందర్, కడియం శ్రీహరిపై దాఖలైన పిటిషన్లకు సంబంధించిన విచారణ ఇంకా పూర్తి కాలేదు. అనర్హత పిటిషన్లపై సభాపతి త్వరగా నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ భారత రాష్ట్ర సమితి సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ పై ఈనెల 19న మరోమారు విచారణ జరగనుంది. ఎనిమిది మందికి సంబంధించి విచారణ పూర్తి చేసిన సభాపతి.. బుధవారం ఐదుగురికి సంబంధించి తీర్పు ఇచ్చారు. పోచారం శ్రీనివాస్‌రెడ్డి, కాలే యాదయ్య, సంజయ్ కుమార్‌కు సంబంధించి గరువారం తీర్పు వెలువడనుంది. రాష్ట్రంలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అంశంపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కీలక తీర్పునిచ్చారు. ఐదుగురు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లను స్పీకర్ కొట్టివేశారు. వారిపై అనర్హత వేటు వేసేందుకు తగిన ఆధారాలు లేవని స్పీకర్ గడ్డం ప్రసాద్ స్పష్టం చేశారు. పార్టీ మారినట్లు సరైన ఆధారాలు చూపలేదని తీర్పు సందర్భంగా స్పీకర్ పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, గూడెం మహిపాల్ రెడ్డి, తెల్లం వెంకట్రావు, బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, కడియం శ్రీహరి, దానం నాగేందర్, కాలె యాదయ్య, పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎం సంజయ్ కుమార్ లు తమ పార్టీ తరఫున గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి మారారని, వారిపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు అసెంబ్లీ స్పీకర్‌కు ఫిర్యాదు ఇచ్చారు. ఈ విషయంలో స్పీకర్ ఆలస్యం చేస్తుండటంతో.. బీఆర్ఎస్ నేతలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వీరి పిటిషన్లపై పలు దఫాలుగా విచారించిన సుప్రీం ధర్మాసనం.. డిసెంబర్ 18వ తేదీలోగా నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు సూచించింది. సుప్రీంకోర్టు సూచన మేరకు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్..బుధవారం ఐదుగురు ఎమ్మెల్యేల కేసులో తీర్పును వెలువరించారు. పార్టీ ఫిరాయింపుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేసిన పిటిషన్లను స్పీకర్ కొట్టేశారు. ఇక, మిగిలిన వారిలో ముగ్గురు ఎమ్మెల్యేలకు సంబంధించిన కేసులో గురువారం నాడు తీర్పు వెలువరించనున్నారు. మరో ఇద్దరు ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిలను ఇంకా విచారించాల్సి ఉంది. వీరికి స్పీకర్ నోటీసులు జారీ చేసినప్పటికీ.. ఎలాంటి రెస్పాన్స్ ఇవ్వలేదు. వీరి విషయంలో స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది సస్పెన్స్‌గా మారింది.

# హైదరాబాద్‌కు రాష్ట్రపతి

**(మొదటి పేజి తరువాయి)**

ఆమెకు స్వాగతం పలికారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు డిసెంబర్ 17 నుంచి 22 వరకు పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. హకీంపేట, అల్వాల్, బొలారం, తిరుమలగిరి, కార్ఖానా ప్రాంతాల్లో వాహనాల డైవర్షన్ కొనసాగుతుంది. రాష్ట్రపతి పర్యటన ముగిసే వరకు డ్రోన్లు, పారా గ్లైడర్స్, మైక్రోలైట్ ఎయిర్‌క్రాఫ్ట్స్ ఎగురవేతపై నిషేధం. 18న సికింద్రాబాద్ లోని రాష్ట్రపతి నిలయంలో ఆమె విశ్రాంతి తీసుకుంటారు. 19న రామోజీ ఫిలిమ్ సిటీలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాలకు హాజరవుతారు. పలు అభివృద్ధి శంకుస్థాపన ప్రారంభోత్సవాలు చేస్తారు. 20న గచ్చిబౌలిలో బ్రహ్మకుమారీస్ శాంతి సరోవర్ సంస్థ నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో పాల్గొంటారు. 21న రాష్ట్రపతి నిలయంలో ప్రముఖుల కోసం 'ఎట్ హోమ్', పౌరుల భేటీ లో పాల్గొంటారు. 22న సాయంత్రం ప్రత్యేక విమానంలో తిరిగి ఢిల్లీకి బయలుదేరుతారు.

## మహిళా క్రికెటర్ శ్రీచరణికి నగదు ప్రోత్సాహకం

**(మొదటి పేజి తరువాయి)**

శ్రీచరణిని ప్రభుత్వం ఘనంగా సత్కరించింది. మంత్రి నారా లోకేష్ రూ.2.5 కోట్ల చెక్‌ను శ్రీచరణికి అందజేశారు. బుధవారం ఉండవల్లి నివాసంలో క్రికెటర్ శ్రీచరణికి మంత్రి లోకేష్ స్వయంగా చెక్‌ను అందించారు. ఆమె ప్రతిభను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం భారీ ప్రోత్సహకాలు ప్రకటించిన విషయం తెలిసిందే. రూ.2.5 కోట్ల మేర నగదు ప్రోత్సాహంతో పాటు విశాఖలో 500 గజాల విస్తీర్ణం గల ఇంటి స్థలాన్ని సర్కార్ కేటాయించింది. అలాగే డిగ్రీ పూర్తయిన తర్వాత శ్రీచరణికి రాష్ట్ర ప్రభుత్వంలో గ్రూప్-1 హోదా ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో రవాణా, యువజన క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు, క్రీడాశాఖ స్పెషల్ సీఎస్ అజయ్ జైన్, శాప్ ఎండీ భరణి, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ట్రెజరర్ డి.శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ బి.విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌దే పైచేయి

**(మొదటి పేజి తరువాయి)**

మూడు విడతల్లోనూ కాంగ్రెస్ మెజార్టీ సర్పంచ్ స్థానాలను దక్కించుకుంది. తుది వార్తలు అందే సమయానికి కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులు 6,822 స్థానాల్లో గెలుపొందారు. బీఆర్ఎస్ మద్దతుదారులు 3,518 స్థానాల్లో గెలిచారు. బీజేపీ 703 చోట్ల, ఇతరులు 1,654 స్థానాల్లో విజయం సాధించారు. నిజామాబాద్, నల్లగొండ, ఖమ్మం, కామారెడ్డి, జగిత్యాల, సంగారెడ్డి, మహబూబాబాద్ సహా 28 జిల్లాల్లో కాంగ్రెస్ ఆధిక్యాన్ని చాటింది. ఆ పార్టీ బలపర్చిన అభ్యర్థులు పెద్దఎత్తున గెలుపొందారు. సిద్దిపేట, కుమరంభీం ఆసిఫాబాద్, మెదక్, రంగారెడ్డి, వరంగల్, నాగర్‌కర్నూల్ జిల్లాలో ఆ పార్టీ మద్దతుదారులు గట్టి పోటీ ఇచ్చారు. రెండో విడతలో నిర్మల్ జిల్లాలో అనూహ్యంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను వెనక్కి నెట్టి బీజేపీ మద్దతుదా రులు మెజార్టీ స్థానాలను దక్కించుకున్నారు. మొత్తంగా కాంగ్రెస్ అభ్యర్థులు మెజార్టీ స్థానాలను దక్కించుకోగా, బీఆర్ఎస్ రెండవ స్థానంలో నిలిచింది. కాంగ్రెస్ పార్టీ 53, బీఆర్ఎస్ 27.5, బీజేపీ 5.5, ఇతరులు 14 శాతం స్థానాలను దక్కించుకున్నారు. సర్పంచ్ స్థానాల్లో గణనీయ మైన స్థానాలు దక్కించుకున్న నేపథ్యంలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించాలనే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని తెలుస్తోంది. సర్కార్ మౌఖిక ఆదేశాల మేరకు అధికారులు తగిన కసరత్తు చేస్తున్నట్టు సమాచారం. తుది విడత పంచాయతీ ఎన్నికల్లోనూ అధికార కాంగ్రెస్ పార్టీ మెజార్టీ స్థానాలు దక్కించుకుంది. మొదటి, రెండో విడతల్లో అత్యధిక స్థానాలు గెలుచుకుని ఊపు మీదున్న ఆపార్టీ.. చివరి విడతలోనూ సత్తా చాటింది. బుధవారం జరిగిన పోలింగ్‌లో 3,752 సర్పంచ్ స్థానాలకు 12,652 మంది, 28,410 వార్డు స్థానాలకు 75,618 మంది అభ్యర్థులు పోటీ పడ్డారు. తుది వార్తలు అందే సమయానికి కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులు 1,948 స్థానాల్లో గెలుపొందారు. బీఆర్ఎస్ మద్దతుదారులు 1,017 స్థానాల్లో గెలిచారు. బీజేపీ 197 చోట్ల, ఇతరులు 417 స్థానాల్లో విజయం సాధించారు. నిజామాబాద్, నల్లగొండ, ఖమ్మం, కామారెడ్డి, జగిత్యాల, సంగారెడ్డి, మహబూబాబాద్ మొదలగు 25 జిల్లాల్లో కాంగ్రెస్ ఆధిక్యాన్ని చాటింది.

# జిల్లా కలెక్టర్లే ప్రభుత్వానికి బ్రాండ్ అంబాసిడర్లు

**(మొదటి పేజి తరువాయి)**

ప్రతీ నిమిషం తనని తాను మరింత ఉన్నతంగా తీర్చిద్దుకుంటున్నాని అధికారులకు ముఖ్యమంత్రి వివరించారు. ఆంధ్రప్రదేశ్ లో ఇక నుంచి స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ ఉండాలని ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తరహా విధానాన్నే పరిపాలనలోనూ తెస్తున్నట్టు సీఎం ప్రకటించారు. రాష్ట్ర సచివాలయంలో రెండు రోజుల పాటు జరుగుతున్న 5వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో బుధవారం వివిధ అంశాలపై సీఎం జిల్లా కలెక్టర్లకు సూచనలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్లు, అధికారుల పనితీరును స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్సే కొలమానంగా తీసుకుంటామని స్పష్టం చేశారు. కొన్ని జిల్లాలు అనుసరించే బెస్ట్ ప్రాక్టీసెస్ మిగతా జిల్లాల్లోనూ అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. కొన్ని అంశాల్లో ప్రజాప్రతినిధుల సేవలను కూడా వినియోగించుకోవాలని సూచించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఎవరైనా నిత్య విద్యార్థిగానే ఉండాలని, నిరంతరం వివిధ అంశాలను తెలుసుకుంటూ అభివృద్ధిలో భాగస్వామి కావాలని చెప్పారు. కలెక్టర్ల సదస్సులో చర్చలు మొక్కుబడిగా సాగకుండా... అర్థవంతమైన సమీక్షలు, చర్చలు జరపాలన్నారు. ప్రజల్లో సంతృప్తిని పెంచేలా పౌరసేవలను అందించాలని కలెక్టర్లను కోరారు.





**ఫిర్యాదులన్నింటికీ పరిష్కారం చూపాలి**

ముఖ్యమంత్రి మాట్లాడుతూ... 'ప్రజా పాలనలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు వీలుగా ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నాం. ప్రజల నుంచి వచ్చిన గ్రీవెన్సులను కూడా వేగంగా పరిష్కరించి పారదర్శకంగా ఆన్‌లైన్‌లో ఉంచండి. లిటిగేషన్లపై ప్రజల్లో చైతన్యం పెంచి వాటిని పరిష్కరించుకునేలా అవగాహన పెంచుదాం. నీటి సమస్యలు, మద్దతు ధరలు లేకపోవటం, భూ వివాదాలు, విద్యుత్ బిల్లులు ఎక్కువ రావటం లాంటి సమస్యలు కూడా గత ప్రభుత్వం నుంచి వారసత్వంగా పెద్దఎత్తున వచ్చాయి. ఇప్పుడు మనం నీటి భద్రత తెచ్చాం, రైతులకు మెరుగైన ధరలు దక్కేలా చూస్తున్నాం. విద్యుత్ ఛార్జీలు పెంచకపోగా... తగ్గించాం. వ్యవస్థలో ఉండే లోపాలను అడ్డుగా పెట్టుకుని కొందరు పనిచేయకుండా తప్పించుకుంటున్నారు. రెవన్యూ శాఖలో ఈ పరిస్థితి ఎక్కువగా ఉంది. ఫైళ్లను పరిష్కరించుకుండా తమ వద్ద నుంచి వేరే వారికి పంపించేస్తున్నారు. ఇకపై ఫిర్యాదులన్నింటికీ పరిష్కారం చూపాలి. డేటా డ్రివెన్ గవర్నెన్స్ ద్వారా నిర్ణయాలు తీసుకోవాలి. ప్రతీ శాఖ ఆన్‌లైన్ ద్వారా ఫైళ్లు నడపాలి సేవలు అందించాలి. చేసిన పనిని సామాజిక మాధ్యమాల్లో అందరూ గొప్పగా చెప్పుకునే స్థాయిలో మన చర్యలు ఉండాలి.' అని అన్నారు.

**పరిపాలనలో పవన్, లోకేష్ భేష్**

ఇళ్లు లేని పేదలు, రైతులు, మహిళలు, చిన్నారులు, యువత ఇలా అన్ని వర్గాలకు మంచి చేయడం ద్వారా ప్రజల్లో సానుకూలత వస్తుందని ముఖ్యమంత్రి సూచించారు. జీఎస్డీపీ, కేపీఐ, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించేలా చర్చించాలన్నారు. నిర్దేశించిన లక్ష్యాల ద్వారా ఫలితాలు ఎలా వస్తున్నాయన్నదే ముఖ్యమని, మనం చక్కగా ప్రజలకు సేవలందిస్తున్నాం... కానీ మరింత సమర్థవంతంగా పని చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. లోటుపాట్లను సవరించుకుంటేనే ప్రజల్లో సంతృప్తి వస్తుందన్నారు. 5,757 మందికి కానిస్టేబుళ్లుగా నియామక పత్రాలు ఇవ్వడం చాలా సంతోషమనిపించిందని సీఎం అన్నారు. నియామకపత్రం తీసుకున్న ఓ కానిస్టేబుల్ తన ఊరికి రోడ్డు లేదని ఉప ముఖ్యమంత్రికి సమాచారం అందిస్తే... అదే వేదిక నుంచి ఆ రోడ్డుకు రూ. 3.90 కోట్లు మంజూరు చేయించామన్నారు. ఉప ముఖ్యమంత్రి వేరే రంగం నుంచి వచ్చినా... పరిపాలనలో చక్కటి పనితీరు కనబరుస్తున్నారని, మంత్రి లోకేష్ గూగుల్ డేటా సెంటర్ విశాఖకు తీసుకువచ్చారని ప్రశంసించారు. గత పాలకుల నిర్వాకం వల్ల నిర్వీర్యం అయిపోయిన కేంద్ర ప్రాయోజిత పథకాలన్నీ పునరుద్ధరించామని చెప్పారు.



**సూపర్ సిక్స్... సూపర్ సక్సెస్**

'సూపర్ సిక్స్‌ను సూపర్ సక్సెస్ చేశాం. పేదలకు ఆర్థికంగా అండగా ఉండేందుకే సూపర్ సిక్స్ పథకాలను తీసుకొచ్చాం. సామాజిక భద్రత పెన్షన్లను మొదటి తేదీనే అందిస్తున్నాం. తల్లికి వందనం ద్వారా ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ ఇస్తున్నాం. అన్నదాత సుఖీభవ ద్వారా రైతులకు రెండు విడతల్లో ఒక్కో రైతుకు రూ.14 వేలు ఇచ్చాం. దీపం-2.0, స్త్రీశక్తి, మెగా డీఎస్సీ, కానిస్టేబుల్ ఉద్యోగాలు కూడా భర్తీ చేశాం. డ్వాక్రా, మెప్మాను ఇంటిగ్రేట్ చేస్తున్నాం. పెద్దఎత్తున గృహ నిర్మాణాలు చేపడుతున్నాం... అందరికీ ఇళ్లు అందేలా చేస్తున్నాం. పీ4 ద్వారా పేదలకు చేయూత అందించటమే లక్ష్యం. ప్రివెంటివ్, క్యూరేటివ్, కాస్ట్ ఎఫెక్టివ్ మేనేజ్మెంట్ ద్వారా వైద్యారోగ్యాన్ని ప్రజలకు అందించాలి.' అని ముఖ్యమంత్రి అన్నారు.

**వేగంగా అనుమతులు మన లక్ష్యం**

విశాఖలో నిర్వహించిన భాగస్వామ్య సదస్సులో రూ.13.26 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, అలాగే ఇప్పటివరకు రూ. 8.29 లక్షల కోట్ల పెట్టుబడులను ఎస్ఐపీబీ ద్వారా ఆమోదించామని ముఖ్యమంత్రి వివరించారు. ఈ పెట్టుబడులతో 23 లక్షలకు పైగా ఉద్యోగాలు రాష్ట్రానికి వస్తాయని చెప్పారు. స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, గ్రీన్ హైడ్రోజన్ సిటీల ద్వారా పెట్టుబడులు ఆకర్షిస్తున్నామని అన్నారు. వచ్చిన పెట్టుబడులకు అనుమతులు, భూ కేటాయింపుల విషయంలో కలెక్టర్లు కూడా వేగంగా స్పందించాలని సీఎం సూచించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానానికి వచ్చామని... పెట్టుబడులు పెట్టేవారికి అండగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. అన్నిరంగాల్లోనూ లక్ష్యాలకు అనుగుణంగా కార్యాచరణ అమలైతే జీఎస్డీపీలో 15 శాతం వృద్ధి సాధ్యమేనని సీఎం స్పష్టం చేశారు. నీటి భద్రత, ఉద్యోగాల కల్పన, అగ్రిటెక్ వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా ఈ వృద్ధిని సులభంగా సాధించవచ్చన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ దేశానికి సుస్థిరమైన పాలన అందిస్తున్నారని, ఇప్పుడు ప్రపంచం అంతా భారత్ గురించి ఆలోచన చేయకుండా ముందుకు వెళ్లటం లేదని సీఎం తెలిపారు. నాలెడ్జ్ ఎకానమీకి వెన్నుముక ఐటీ రంగమని... ఇందుకు అవసరమైన ఐటీ నిపుణులకు రాష్ట్రంలో లోటు లేదన్నారు.

**పీపీపీలో నిర్మిస్తే ప్రైవేట్ పరం కాదు**

జిల్లాల కలెక్టర్ల సమావేశంలో పీపీపీ పద్ధతిలో మెడికల్ కాలేజీల నిర్మాణంపై సీఎం స్పష్టత ఇచ్చారు. పీపీపీ ద్వారా వైద్య సేవలు మరింత మెరగవుతాయని అన్నారు. వైద్య కళాశాలలు ప్రైవేటు పరం చేసేశారని కొందరు మాట్లాడుతున్నారని... అయితే పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీల నిర్మాణం చేపడుతున్నా... అవి ప్రభుత్వ కళాశాలల పేరుతోనే నడుస్తాయని చెప్పారు. మెడికల్ కాలేజీల నిబంధనలు కూడా రాష్ట్ర ప్రభుత్వమే నిర్దేశిస్తుందని స్పష్టం చేశారు. 70 శాతం మందికి ఎన్టీఆర్ వైద్య సేవలు ఆయా కళాశాలల్లోనే అందుతున్నాయని, సీట్లు కూడా పెరిగినట్టు వివరించారు. రూ.500 కోట్లతో రుషికొండ ప్యాలెస్ నిర్మించి డబ్బులు వృధా చేశారని, అవే డబ్బులతో రెండు మెడికల్ కాలేజీల నిర్మాణం పూర్తయి ఉండేదని చెప్పారు. రుషికొండ ప్యాలెస్ నిర్వహణ ఇప్పుడు ప్రభుత్వానికి భారంగా మారిందన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా పీపీపీ కింద ప్రాజెక్టులు చేపడుతోందని అన్నారు. రోడ్లను పీపీపీ ద్వారానే నిర్మిస్తున్నారని... అలాగని అది ప్రైవేటు వ్యక్తులది అయిపోతుందా అని సీఎం ప్రశ్నించారు. విమర్శలు చేస్తే భయపడేది లేదని, వాస్తవాలన్నీ ప్రజలకు తెలియ చేయాలన్నారు. గత ప్రభుత్వంలో చేసిన తప్పులు చాలా ఉన్నాయని, జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితిలో ఉండేవారని సీఎం అన్నారు. 13, 14 శాతం మేర అత్యధిక వడ్డీలతో అప్పులు తెచ్చి సమస్యలు సృష్టించారని, అనాలోచిత విధానాలతో అనవసరపు ఖర్చు పెరిగిందన్నారు. ఇప్పుడు స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికతో అప్పులు రీ-షెడ్యూలు చేస్తున్నామని సీఎం అన్నారు. చివరికి గత ప్రభుత్వం నుంచి వారసత్వంగా వచ్చిన 70 శాతం ధ్వంసమైన రోడ్లను కూటమి ప్రభుత్వంలో మరమ్మతులు చేసి, కొత్తగా రోడ్లు వేస్తున్నామని సీఎం వెల్లడించారు.

# ఒంటరి మహిళ ఆస్తి కాజేత

## ఏ.ఎస్.ఐ మల్లేశ్వరి, వీఆర్ఓ సురేంద్రరెడ్డిపై సస్పెన్షన్ డిమాండ్

### తప్పుడు వీలునామా, ఫోర్జరీ సంతకాలతో ఆస్తి కబ్జా బాధితురాలికి న్యాయం చేయాలని మహిళా ఐక్య వేదిక ఆగ్రహం




**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 16)** ఒంటరి మహిళ అయిన పొలిశెట్టి సరస్వతిని మోసం చేసి ఆమె భర్త ఆస్తిని అక్రమంగా కాజేసిన ఏ.ఎస్.ఐ మల్లేశ్వరిని, అలాగే రెవెన్యూ రికార్డులను అక్రమంగా మార్చిన మహానంది మండలం తిమ్మాపురం గ్రామ వీఆర్ఓ సురేంద్ర రెడ్డి ని తక్షణమే సస్పెండ్ చేయాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి డిమాండ్ చేశారు.ఆమె వివరాలను వెల్లడిస్తూ, మృతుడు పొలిశెట్టి నాగ పుల్లయ్య ఆస్తిని కాజేయాలనే దురుద్దేశంతో అతని తమ్ముడు పొలిశెట్టి శ్రీనివాసులు, అతని భార్య ఏ.ఎస్.ఐ మల్లేశ్వరి కలిసి కుట్ర పన్నారని ఆరోపించారు. నాగ పుల్లయ్య మరణించిన తర్వాత, తప్పుడు వీలునామా డాక్యుమెంట్ సృష్టించి, ఫోర్జరీ సంతకాలతో ఆస్తిని మల్లేశ్వరి కుటుంబ సభ్యుల పేర్లపై రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని తెలిపారు.అడంగల్, వన్-బీ, పాసు పుస్తకాలు సహా ఆన్‌లైన్ రెవెన్యూ రికార్డులను అక్రమంగా మార్చడంలో వీఆర్ఓ సురేంద్ర రెడ్డి కీలక పాత్ర పోషించాడని ఆరోపించారు. అంతేకాకుండా, నంద్యాల ఎన్.జి.ఓ కాలనీలో నాగ పుల్లయ్య, శ్రీనివాసులు కలిసి కొనుగోలు చేసిన ప్లాట్లలో ఒకే పెద్ద ఇల్లు నిర్మించి, సరస్వతిని ఇంట్లోకి రానివ్వకుండా బయటకు గెంటేశారని వాపోయారు.ఆస్తి గురించి ప్రశ్నిస్తే తప్పుడు కేసులు పెడతామని, చంపుతామని బెదిరింపులకు పాల్పడుతున్నారని బాధితురాలు మహిళా ఐక్య వేదికను ఆశ్రయించిందన్నారు. ఈ విషయాన్ని నంద్యాల జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ దృష్టికి ప్రజావినతుల పరిష్కార వేదిక ద్వారా తీసుకెళ్లగా వారు సానుకూలంగా స్పందించారని తెలిపారు.ఏ.ఎస్.ఐ మల్లేశ్వరి, ఆమె భర్త శ్రీనివాసులుపై వెంటనే కేసు నమోదు చేసి, చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొని బాధితురాలికి న్యాయం చేయాలని పట్నం రాజేశ్వరి డిమాండ్ చేశారు.

# రాజీవ్ రెడ్డి వ్యాఖ్యల ను ఖండించిన

## బిజెపి నాయకులు గురురాజ్ దేశాయ్

**ఎమ్మిగనూరు, డిసెంబర్, 17,(రిపబ్లిక్ న్యూస్):** మండలకేంద్రంమైన నందవరంలోని బిజెపి కార్యలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో బిజెపి నాయకులు గురురాజ్ దేశాయ్ మాట్లాడుచూ అదోని జిల్లా సాదన కమిటి చేస్తున్న రిలే నిరాహారదీక్షకు మద్దతు ఇవ్వడానికి వచ్చిన ఎమ్మిగనూరు అసెంబ్లి వైసిపి సమన్వయకర్త రాజీవ్ రెడ్డి బిజెపి పార్టీ మరియు కూటమి ప్రభుత్వం గురించి ఇష్టానుసారంగా మాట్లాడటం సమంజసం కాదన్నారు.

అదోని జిల్లా ఏర్పాటుకోసం గతంలో అసెంబ్లీలో గళం విప్పినది ప్రస్తుతం అదోని జిల్లా ఏర్పాటుకోసం పోరాడుచున్న జేఏసీ కి పూర్తి మద్దతు తెలిపింది స్థానిక బిజెపి ఆదోని ఎమ్మెల్యే

శ్రీ పార్థసారధి అలాగే మా నాయకుడైనటువంటి బిజెపి జిల్లా అద్యక్షులు రామకృష్ణ, ఎమ్మిగనూరులో రిలేనిరాహారదీక్షచేస్తున్న అదోని జిల్లా సాధనకమిటీకి కూడా పూర్తిగా మద్దతు ఇచ్చిన మొట్టమొదటి పార్టీ ఎమ్మిగనూరు అసెంబ్లీ బిజెపి పార్టి నాయకులు.

ఈ విషయం తెలియకుండా రాజారెడ్డి తొందరపడి బిజెపి పార్టి గురించి మాట్లాడటం అలాగే కూటమి ప్రభుత్వం అదోని జిల్లా ఏర్పాటుకోసం పోరాడుచున్న వారిని తప్పదోవ పట్టిస్తున్నారని మాట్లాడటం హస్యాస్పదం.



అయ్యా రాజీవ్ రెడ్డి మా బిజెపి పార్టి గురించి మీ అధినాయకులు అయినంటువంటి వైసిపి పార్టీ వ్యవస్తాపకులు జగన్మోహన్ రెడ్డి కూడా పల్లెత్తు మాట మాట్లాడరు. మీరు కొత్తగా రాజకీయంలో వచ్చారు కాబట్టి మీకు బిజెపి పార్టి గురించి సరైన అవగాహన లేదు కాబట్టే మీరు అనవసరమైన నిందలు వేస్తున్నారు, అలాగే ఎప్పటికయినా అదోని జిల్లాగా ఎర్పాటు చేసేది అందుకు కృషిచేసేది కూడా కూటమి ప్రభుత్వమే అని మీరు తెలుసుకొంటే మంచిది. ఇదే వైసిపి ప్రభుత్వం గతంలో అదికారంలో ఉన్నప్పుడు అదోని జిల్లాగా ఎర్పాటు చేయాలనే ఆలొచన అప్పుడు మీ జగన్మోహన్ రెడ్డిగారికి కలగలేదా?

అంధ్రప్రదేశ్ ప్రజల సహకారంతో డబుల్ ఇంజన్ సర్కార్ అయినటువంటి కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రువర్యులు శ్రీ నారా చంద్రబాబు పరిపాలనలో రాష్ట్రాన్ని అభివృద్ది పతంలో తీసుకెళ్లడం చూస్తూంటే ఓర్చుకోలేక ప్రజలను తప్పదోవ పట్టిస్తున్నది మీరు మీ వైసిపి పార్టి కాదా? అదోని జిల్లా సాధన కోసం మేముకూడా మద్దతు తెలుపుచున్నామని అదోని డివిజన్ ప్రాంతవాసులమీద సవతిప్రేమ చూపిస్తే ప్రజలు మీ వైసిపి పార్టిని ఎప్పటికి నమ్మరు రాజారెడ్డి

మీ నాయకుడు జగన్ మోహన్ రెడ్డి గతంలో ఒక్కసారి మా పార్టిని గెలిపించండి అని ప్రజలను మభ్యపెట్టి అధికారం చేతికి వచ్చిన తరువాత ఒక్క అభివృద్ది కూడా రాష్ట్రంలో చేసిన దాఖలాలు లేవండి రాజారెడ్డి

ఒక్కటిమాత్రం తెలుసుకొండి అదోని జిల్లాగా ఏర్పాటు చెయ్యడానికి బిజెపి, టిడిపి మరియు జనసేన పార్టీలు కలసి ఏర్పాటు చేసిన కూటమి ప్రభుత్వంతోనే సాధ్యంవుతుంది అన్నారు.

# పన్ను ఎగవేతదారులకు మున్సిపల్ హెచ్చరిక!

## రెడ్ నోటీసులు జారీ- చెల్లించకపోతే సేవల కట్



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 17)** కర్నూలు నగరంలో పన్ను ఎగవేతకు పాల్పడుతున్న వారు, దీర్ఘకాలంగా బకాయిలు పెండింగ్‌లో ఉంచిన పన్నుదారులపై నగరపాలక సంస్థ కఠిన చర్యలకు సిద్ధమైంది. వసూళ్లను వేగవంతం చేయాలనే లక్ష్యంతో రెడ్ నోటీసులు జారీ చేయాలని మున్సిపల్ కమిషనర్ పి. విశ్వనాథ్ రెవెన్యూ విభాగ అధికారులను ఆదేశించారు.బుధవారం ఆర్వోలు, ఆర్ఐలు, నోడల్ అధికారులు, అడ్మిన్ సిబ్బందితో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో టాప్%-%20 మొండి బకాయిదారులపై ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ నెలాఖరులోగా మొండి బకాయిలను సమన్వయంతో వసూలు చేయాలని, నగరాభివృద్ధికి పన్నుల ప్రాధాన్యతను ప్రజలకు స్పష్టంగా వివరించాలని సూచించారు.ముందుగా రెడ్ నోటీసులు ఇచ్చి స్పందన లేకపోతే తాగునీటి సరఫరా సహా మున్సిపల్ సేవలను నిలిపివేయాల్సి వస్తుందని కమిషనర్ స్పష్టం చేశారు. ఆస్తి పన్నుతో పాటు తాగునీటి చార్జీలు, ట్రేడ్ లైసెన్స్ బకాయిలపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.ప్రతి వార్డులో రోజువారీ వసూళ్ల పురోగతిని క్షుణ్ణంగా మానిటర్ చేయాలని, లక్ష్యాల సాధనలో నిర్లక్ష్యానికి ఎలాంటి అవకాశం లేదని అధికారులను హెచ్చరించారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు 'స్టాప్-వాష్ అండ్ గో' కార్యక్రమం

## ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలతో అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము వరకు జాతీయ రహదారులపై పోలీసుల విస్తృత తనిఖీలు



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 17)** రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా కర్నూలు జిల్లా పోలీసు శాఖ వినూత్నంగా 'స్టాప్-వాష్ అండ్ గో' కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు రాత్రి, తెల్లవారుజామున ప్రయాణించే వాహనాలపై కఠిన తనిఖీలు చేపట్టారు.

జిల్లాలోని ఆదోని, పత్తికొండ, ఎమ్మిగనూరు, కర్నూలు సబ్ డివిజన్‌ల పరిధిలో హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-చెన్నై జాతీయ రహదారులు (ఎన్‌హెచ్-40, ఎన్‌హెచ్-44) పై లారీలు, ప్రైవేట్ ట్రావెల్ బస్సులు, ఆర్టీసీ బస్సులు, కార్లు, మినీ వ్యాన్లు తదితర వాహనాలను పోలీసులు నిలిపి తనిఖీలు నిర్వహిస్తున్నారు.

నిద్రమత్తుతో వాహనాలు నడపకుండా ఉండేందుకు డ్రైవర్లకు నీళ్లతో ముఖం కడిగించి అప్రమత్తత కల్పిస్తూ ప్రయాణానికి అనుమతి ఇస్తున్నారు. అదేవిధంగా వాహన



పత్రాలు, డ్రైవింగ్ లైసెన్సులు పరిశీలిస్తున్నారు.

అతి వేగం, రాంగ్ రూట్‌లో ప్రయాణం, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం వంటి నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసు

# ఘనంగా జాతీయ పెన్షనర్స్ దినోత్సవం



**గుత్తి డిసెంబర్ 17 (రిపబ్లిక్ న్యూస్)** అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని పెన్షనర్స్ భవనము లో జాతీయ పెన్షన ర్స్ దినోత్సవం ప్రెసిడెంట్ అబుబకర్ అధ్యక్షత ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథి గా ఉప ఖజానా అధికారి సురేష్ బాబుహాజరయ్యారు. విశిష్ట అతిథులుగా రిటైర్డ్ డాక్టర్ కృష్ణ గోపాల్ రెడ్డి,డాక్టర్ రంగన్న హాజరయ్యారు.కీ. శే,డి.ఎస్. నకారా గారి చిత్ర పటానికి కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు పూల మాల వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో 70సంవత్సరాలు పూర్తి అయిన వారికి ఉప ఖజానా అధికారి చేత సన్మానించారు. సన్మానించి న వారిలో యం.రామ్ మోహన్,అస్సన్ అహమ్మద్, విజయ భాస్కర్ రెడ్డి, శ్యాం నథానియల్, రాజేంద్ర ప్రసాద్, ఆదినారాయణ, పెన్షన్ భవనంలో పని చేసే అటెండర్ లక్ష్మి కు సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ అబూబాకర్,సెక్రెటరీ రామ్ మోహన్,అసోషియేట్ ప్రెసిడెంట్ స్వర్ణాంబ, వైస్ ప్రెసిడెంట్ స్వర్ణాంబ, కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు, విజయ లక్ష్మి ,నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 9 నెలలుగా జీతాలు చెల్లించని అమ్మ అజిత్ హాస్పిటల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 16) కర్నూలు నగరంలోని కొత్త బస్టాండ్ సమీపంలో ఉన్న అమ్మ అజిత్ హాస్పిటల్‌లో పనిచేసిన సెక్యూరిటీ గార్డులు, శానిటేషన్ వర్కర్లు, సూపర్వైజర్లకు తొమ్మిది నెలలుగా జీతాలు చెల్లించకుండా యాజమాన్యం నిర్లక్ష్యం వహించిందని, వెంటనే సంబంధిత హాస్పిటల్ యాజమాన్యం మరియు కె.వి. గ్రూప్ ఆఫ్ ఎంటర్ప్రైజెస్ ఏజెన్సీపై చర్యలు తీసుకుని కార్మికులకు పెండింగ్ జీతాలు ఇప్పించాలని ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏవో ప్రసన్న లక్ష్మి కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాసులు, నగర కార్యదర్శి బిసన్న మాట్లాడుతూ, కె.వి. గ్రూప్ ఏజెన్సీ ఆధ్వర్యంలో అమ్మ అజిత్ హాస్పిటల్ యాజమాన్యం సుమారు 16 మంది యువకులను సెక్యూరిటీ గార్డులు, సూపర్వైజర్లు, శానిటేషన్ వర్కర్లుగా నియమించుకుని దాదాపు తొమ్మిది నెలల పాటు పనిచేయించుకుని ఒక్క రూపాయి జీతం కూడా చెల్లించలేదన్నారు. జీతాల విషయం అడిగితే హాస్పిటల్ యాజమాన్యంపై ఏజెన్సీ వారు నెట్టివేస్తూ బాధ్యత తప్పించుకుంటున్నారని ఆరోపించారు.



ఈ సమస్యపై బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ, లేబర్ కమిషనర్‌ను ఆశ్రయించినప్పటికీ ఇప్పటివరకు న్యాయం జరగలేదని తెలిపారు. అందుకే ఈ అంశాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చామని, ఇప్పటికైనా కార్మికుల శ్రమను దోచుకున్న అమ్మ అజిత్ హాస్పిటల్ యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేసి, బాధితులకు వెంటనే జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో మరింతమంది యువకులు ఇలాంటి దోపిడీకి గురి కాకుండా చూడటానికి ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో హాస్పిటల్ ఎదుట ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బాధితులు శిరీష, రంగన్న, కళ్యాణ్, సురేష్, గోవిందమ్మ, ఇస్రాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# చంద్ర రాజకుమారి ఆశయ సాధనకే నిజమైన నివాళి

## ఏపీ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏడవ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 17)** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలిగా మహిళా ఉద్యమానికి విశేష సేవలందించిన చంద్ర రాజకుమారి ఏడవ వర్ధంతిని పురస్కరించుకుని ఏపీ మహిళా సమాఖ్య నగర సమితి ఆధ్వర్యంలో సిఆర్ భవన్‌లో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు. కార్యక్రమానికి ఏపీ మహిళా సమాఖ్య నగర కార్యదర్శి వి. భారతి అధ్యక్షత వహించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. మునెప్ప, ఎన్. లెనిన్ బాబు, నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ చంద్ర రాజకుమారి విప్లవ నాయకుడు చంద్ర రాజేశ్వరరావు చెల్లెలిగా కృష్ణాజిల్లా చల్లపల్లి సమీపంలోని మంగళాపురంలో జన్మించి, అన్నగారి అడుగుజాడల్లో నడుచుతూ మహిళలకు అండగా నిలిచిన గొప్ప ఉద్యమ నాయకురాలన్నారు. చల్లపల్లి జమీందారి భూములను పేదలకు పంచడంలో అన్నకు తోడుగా నిలిచి భూ పోరాటాల్లో కీలక పాత్ర పోషించారని కొనియాడారు.

మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించడంతో పాటు, 1997లో జరిగిన మిస్ ఆంధ్ర పోటీలను మహిళలను ఆటవస్తువులుగా మార్చే చర్యగా భావించి తీవ్రంగా వ్యతిరేకించారని తెలిపారు. ఈ అంశంలో 'రాజకుమారి వర్సెస్ పోలీస్ కమిషనర్ ఆఫ్ హైదరాబాద్' కేసు రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయిందన్నారు. దివిసీమ వరదల సమయంలో వరద బాధితులకు సహాయ సహకారాలు అందించేందుకు మహిళలను సంఘటితం చేసి ప్రత్యక్షంగా సేవల్లో పాల్గొన్నారని గుర్తు చేశారు.రాష్ట్ర అధ్యక్షురాలిగా కేంద్రంలో ఉన్నప్పటికీ, మహిళలకు అన్యాయం జరిగితే మారుమూల గ్రామాలకు వెళ్లి పోరాటాలకు నాయకత్వం వహించారని తెలిపారు. రాజకుమారి ఆశయ సాధన కోసం మహిళల రక్షణ, హక్కుల కోసం ఉద్యమాలు కొనసాగించడమే ఆమెకు నిజమైన నివాళి అవుతుందని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీ మహిళా సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షురాలు రేణుక, నగర నాయకురాళ్లు కోటమ్మ, ధనలక్ష్మి, సులోచనమ్మ, వెంకటేశ్వరమ్మ, ఆదిలక్ష్మి, వరలక్ష్మి, సిపిఐ నగర సహాయ కార్యదర్శి సి. మహేష్, ఏఐటీయూసీ నగర అధ్యక్షులు బి. వెంకటేశు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాసులు, నగర అధ్యక్ష కార్యదర్శులు నాగరాజు, బిసన్న, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి శరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూరులో వసతి గృహ నిర్మాణమునకు 3 లక్షలు విరాళం

## ఆలయ ఈవో యం. రామకృష్ణ



**పాణ్యం ప్రతినిధి డిసెంబర్ 17, ప్రజా రిపబ్లిక్ న్యూస్.** ప్రముఖ శైవక్షేత్రం పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం నందు భక్తుల సౌకర్యార్థం నిర్మిస్తున్న వసతి గృహ నిర్మాణమునకు మూడు లక్షలు భక్తులు విరాళంగా ఇచ్చినట్లు ఆలయ ఈవో యం. రామకృష్ణ బుధవారం తెలిపారు. పాణ్యం మండలం గోనవరం గ్రామానికి చెందిన కీ"శే" బండారు వెంకటసుబ్బయ్య ధర్మపత్ని బండారు వెంగళమ్మ ల జ్ఞాపకార్థం వారిముని మనవడు బండారు నాగ మనోజ్ అనే భక్తుడు మూడు లక్షల రూపాయలు నగదు విరాళంగా ఇచ్చారని, వారికి ఆలయ మర్యాదలతో శ్రీ స్వామివారికి అభిషేకములు, అర్చనలు, విశేష పూజలు నిర్వహించి పూలమాలలు, శేష వస్త్రంతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల సురేష్ శర్మ, గ్రామ పెద్దలు మిలిటరీ సుబ్బారెడ్డి, గోనవరం మాజీ సర్పంచ్ భాస్కర్ సిబ్బంది దాత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో జాప్యం తగదు

**నిర్దేశిత గడువులోపు పనులు పూర్తి కావాలి -పనుల నాణ్యత, వేగంపై ప్రత్యేక దృష్టి**

**రూ.25 కోట్ల అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష**

**నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 17)**
కర్నూలు నగరంలోని 52 వార్డుల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ ఇంజనీరింగ్ విభాగ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన రూ.25 కోట్ల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిని వార్డుల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, రూ.23 కోట్లు సాధారణ నిధులతో, రూ.1.50 కోట్లు 15వ ఆర్థిక సంఘం నిధులతో, రూ.60 లక్షలు ఎన్‌క్యాప్ నిధులతో చేపడుతున్న పనుల పురోగతిని అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. పనుల నాణ్యత, వేగం, పర్యవేక్షణలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. అవసరమైన చోట గుత్తేదారులపై ఒత్తిడి పెంచి, జాప్యానికి అవకాశం లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ప్రణాళికతో పనులు చేపట్టాలని కమిషనర్ సూచించారు.

## మహిళా శిశు సంక్షేమానికి పెద్ద పీట: వైకుంఠం జ్యోతి





**చిప్పగిరి, డిసెంబర్, 17,( రిపబ్లిక్ న్యూస్)** ప్రభుత్వం మహిళా శిశు సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని ఆలూరు నియోజకవర్గం ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి అన్నారు, నియోజకవర్గ వ్యాప్తంగా 321 అంగన్వాడి టీచర్స్ కు అత్యాధునిక సాంసంగ్ స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది, అంగన్వాడి సేవలకు టెక్నాలజీ తోడు ఆలూరు లో స్మార్ట్ ఫోన్ల పంపిణీ అంగన్వాడి సేవలకు మరింత బలోపేతం చేసే దిశగా పోషన్ అభియాన్ లో భాగంగా ముఖ్య అతిథిగా ఆలూరు ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతి పాల్గొని అంగన్వాడీల టీచర్లకు ఫోన్లను అందజేశారు, వైకుంఠం జ్యోతి మాట్లాడుతూ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు మరియు చిన్నారుల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించడానికి ఈ ఫోన్లు దోహదపడతాయని, రిజిస్టర్ల నిర్వహణ భారం తగ్గి సేవలందించడం వేగం అవుతుందని, 5జి ఫోన్ల ద్వారా డేటా డిజిటలైజేషన్ మరియు రియల్ టైం పర్యవేక్షణ సులభం అవుతుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో చిప్పగిరి ఐసిడిఎస్ సూపర్వైజర్ ఈరమ్మ, తాలూకా అధ్యక్షులు రంగమ్మ, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మాపురం లో 5 లక్షల సిసి రోడ్డు, 5 లక్షల పైప్లైన్ మంజూరు





**చిప్పగిరి, డిసెంబర్, 17,( రిపబ్లిక్ న్యూస్)**
చిప్పగిరి మండలం తిమ్మాపురం గ్రామంలో ఆలూరు నియోజకవర్గం ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి ఆధ్వర్యంలో 5 లక్షల సిసి రోడ్డు,5 లక్షల పైప్ లైన్ మంజూరు అయ్యింది అని సాగునీటి అధ్యక్షుడు నగరడోన కిష్టప్ప తెలిపారు, గ్రామ పంచాయతీ సెక్రెటరీ సిసింద్రీ ,శస్త్ర కాలేజ్ కరెస్పాండెంట్ శేఖర్, లక్ష్మన్న, గోపాల్, బూత్ ఇన్చార్జ్ హరి మరియు గ్రామ ప్రజలతో కలిసి గ్రామ సీసీ రోడ్డు, పైపులైన్ ఏ విధంగా వేయాలి అని పరిశీలించారు, గ్రామ ప్రజలు మా గ్రామానికి సిసి రోడ్డు పైపులైన్ మంజూరు చేసిన ఇన్చార్జి వైకుంఠ జ్యోతి కి కృతజ్ఞతలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర డోన వీరన్న, వంద్రప్ప సంజప్ప, పంపాపతి ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుళ్ల నియమకాలు యజ్ఞంలా పూర్తి

**ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**



**కానిస్టేబుళ్లకు స్టైఫండ్ పెంపుపై ఎమ్మెల్యే దగ్గుపాటి హర్షం**

**పోలీసులను వైసిపి తమ స్వప్రయోజనాలకు వాడుకుంది**

**పోలీసులకు పూర్తిగా స్వేచ్ఛనిచ్చే ప్రభుత్వమన్న దగ్గుపాటి**

**అనంతపురం రామ్ నగర్,**
**డిసెంబర్ 17, (రిపబ్లిక్ న్యూస్):**
గత ఐదేళ్ల వైసీపీ పాలనలో పోలీసులను తమ స్వార్థ ప్రయోజనాలకు వాడుకోవడం తప్ప ఏం చేసిందని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నిలదీశారు. తాజాగా కూటమి ప్రభుత్వం కానిస్టేబుళ్ల నియామక ప్రక్రియను ఒక యజ్ఞంలా పూర్తి చేయడం, అలాగే స్టైఫండ్ మూడింతలు పెంచడం జరిగిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆయన ఒక ప్రకటన ద్వారా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. గత వైసీపీ హయాంలో అన్ని పెండింగ్ పెట్టడం, ఉన్నవి కూల్చడం తప్ప ఏమీ చేయలేదన్నారు. ఇందులో భాగంగానే గతంలో కానిస్టేబుళ్ల నియామక ప్రక్రియను పెండింగ్ లో పెట్టిపోయారన్నారు. ఇప్పటికే లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు కానిస్టేబుళ్ల నియామక ప్రక్రియను కూడా వేగవంతంగా పూర్తి చేశారన్నారు. తాజాగా 5,757 మందికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, హోం మంత్రి అనితలు నియామక పత్రాలు అందించారన్నారు. అంతే కాకుండా కానిస్టేబుళ్లకు ప్రస్తుతం ఉన్న రూ.4,500 స్టైఫండ్ ను రూ.12,500కు పెంచడం హర్షించదగ్గ విషయమన్నారు. దీనిపై పోలీస్ శాఖ మొత్తం సంతోషం వ్యక్తం చేస్తోందన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకే తమ కూటమి ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని, ఈ విషయంలో ఎలాంటి రాజీ పడే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. గతంలో పోలీసుల చేత తప్పులు చేయించి.. చివరకు వారినే జైలు పాలు చేసిన విషయాన్ని ఎవరూ మర్చిపోలేదన్నారు. పోలీసుల గౌరవాన్ని పెంచే తమ ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

# డిసెంబర్ 21న జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరి -జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్**




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 17)**
డిసెంబర్ 21వ తేదీన నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా సమన్వయంతో, సమర్థవంతంగా అమలు చేసి వంద శాతం లక్ష్యాన్ని సాధించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.
బుధవారం స్థానిక జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో పల్స్ పోలియో కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను సంబంధిత అధికారులతో కలిసి జాయింట్ కలెక్టర్ ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డిసెంబర్ 21న జిల్లాలో మొత్తం 3 లక్షల 52 వేల మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం లక్ష్యంగా నిర్దేశించామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయడానికి జిల్లావ్యాప్తంగా మొత్తం 1,600 పోలియో బూతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందులో గ్రామీణ ప్రాంతాల్లో 1,180 బూతులు, పట్టణ ప్రాంతాల్లో 420 బూతులు, అలాగే 52 ట్రాన్సిట్ పాయింట్లు, 63 మొబైల్ యూనిట్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు.
అదేవిధంగా డిసెంబర్ 22, 23 తేదీలలో ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేయడానికి 5 లక్షల 14 వేల ఇళ్లను లక్ష్యంగా నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు.
ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయడం ద్వారా పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా సహకరించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతానికి వైద్య ఆరోగ్య శాఖతో పాటు ఐసిడిఎస్, మున్సిపల్, పంచాయతీ రాజ్, రెవెన్యూ, విద్యా శాఖల మధ్య సమన్వయం అత్యంత అవసరమని స్పష్టం చేశారు. గ్రామ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు ఒక్క చిన్నారి కూడా మిస్ కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, జనసాంద్రత ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి సారించి పోలియో చుక్కల పంపిణీ చేయాలని ఆదేశించారు.
అలాగే పల్స్ పోలియో కార్యక్రమంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు ఫ్లెక్సీలు, పోస్టర్లు, మైక్ ప్రచారం, మీడియా ద్వారా ప్రచార కార్యక్రమాలను మరింత ఉధృతం చేయాలని జాయింట్ కలెక్టర్ సూచించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, డీఎంహెచ్‌వో డాక్టర్ ఎం. భాస్కర్, డీఐఓ డాక్టర్ ఉమ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ షర్మిలా రెడ్డి జన్మదిన వేడుకలు







**అనంతపురం ప్రతినిధి, డిసెంబర్ 17, (రిపబ్లిక్ న్యూస్):**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి గారి జన్మదినం శుభ సందర్భంగా అనంతపురం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు వై.మధు సూదన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పార్టీ శ్రేణుల సమక్షంలో ఆమెకు పెద్ద ఎత్తున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

**యం.యం.డి.ఇమామ్ ఆధ్వర్యంలో మహిళా నిరాశ్రయులకు బ్రెడ్లు, ఫల హారములు అందజేత**
అనంతపురం కాంగ్రెస్ పార్టీ డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి యం.యం.డి.ఇమామ్ గారి ఆధ్వర్యంలో నగరంలోని మదర్ థెరిస్సా మహిళా నిరాశ్రయుల ఆశ్రమం నందు జన్మదినం పురస్కరించుకుని బ్రెడ్లు, ఫలహారములు అందజేశారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో మహిళా నిరాశ్రయులు వై.ఎస్.షర్మిలమ్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మీడియాతో డిసిసి అధ్యక్షుడు వై మధుసూదన్ రెడ్డి, డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి యం.యం.డి.ఇమామ్ మాట్లాడుతూ మహానేత రాజన్న ముద్దుల తనయ, పోరాట యోధురాలు రాజన్న రాజసం వై.ఎస్.షర్మిలా రెడ్డి ఏపీసీసీ అధ్యక్షురాలుగా బాధ్యతలు చేపట్టి ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే దిశగా అహర్నిశలు కృషి చేస్తున్నారు.

**డైనమిక్ లీడర్ వై.యస్.షర్మిలమ్మ. -.యం.యం.డి.ఇమామ్**
రాష్ట్ర ప్రభుత్వ తీరుపై ఎప్పటికప్పుడు ప్రజా సమస్యల పై ప్రశ్నిస్తూ తనదైన శైలిలో దూసుకెళ్తున్న వన్ అండ్ ఓన్లీ యంగ్ అండ్ డైనమిక్ లీడర్ వై.యస్.షర్మిలమ్మ అన్నారు. ఆమె ఆశయ సాధనలో అనంతపురం జిల్లా కాంగ్రెస్ పార్టీ ద్వారా సైనికులుగా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం కోసం విశేష కృషి చేస్తామన్నారు. ఆ జీసస్ ఆశీస్సులతో ఆమె నిండు నూరేళ్ళు మంచి ఆరోగ్యంతో కుటుంబంతో సంతోషంగా జీవిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రిగా బాధ్యతలు చేపట్టి సేవలు అందించాలని ఆకాంక్షించారు. జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు వేడుకలు నిర్వహించి సోషల్ మీడియా ద్వారా పెద్ద ఎత్తున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాకే శంకర్, డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు అసంఘటిత కార్మికులు, ఉద్యోగుల కాంగ్రెస్ విభాగం (కేకేసి) రాష్ట్ర అధికార ప్రతినిధి యం.యం.డి.ఇమామ్, కిసాన్ సెల్ అధ్యక్షుడు కృష్ణ, నాయకులు వడ్డే శీనా, హాజీ బషీర్ అహ్మద్, సుధాకర్, మౌలాదీన్, నరసింహా రెడ్డి, దాదు, యాసిన్, నాని, వంశీ, మొహిద్దిన్, వెంగం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మాసినేని ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగా ఫిట్ ఇండియా2కె 25 ప్రోగ్రాం.




**గుత్తి డిసెంబర్ 17 : (రిపబ్లిక్ న్యూస్ )**
అనంతపురం జిల్లా గుత్తి పట్టణ శివారులోని పెద్దవడుగూరు మండలానికి చెందిన శ్రీ మాసినేని ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బుధవారం ఫిట్ ఇండియా ప్రోగ్రాం -2కె 25 కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖాధికారులు రాముడు,గురుప్రసాద్ మరియు గుత్తి కేంద్రీయ విద్యాలయ (కేవి) కో-ఆర్డినేటర్ శ్రీనివాసులు హాజరయ్యారు. ముందుగా ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి, ఒలింపిక్ జ్యోతి వెలిగించడం ద్వారా ఫిట్ ఇండియా ప్రోగ్రాం -2కె 25 కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులు శారీరక దృఢత్వం, క్రమశిక్షణతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారు. కబడ్డీ, కో-కో, వాలీబాల్, అలాగే 100 మీ., 200 మీ., 400 మీ., 800 మీ. పరుగులు తదితర క్రీడా పోటీలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్లు మాసినేని అమరేంద్ర , మాసినేని స్వాతి , ప్రధానోపాధ్యాయులు కల్యాణం శంకర్ , స్కూల్ ఇన్‌ఛార్జ్‌లు జొన్న పవన్ , కె. చంద్రశేఖర్ రెడ్డి చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించారు. అలాగే పాఠశాల పి ఈ టి నరసింహులు, కౌసల్య మరియు ఇతర సిబ్బంది సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పోటీలలో పాల్గొన్న విద్యార్థులందరికీ పాఠశాల యాజమాన్యం అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించి, క్రీడా స్ఫూర్తిని ప్రోత్సహించిందని నిర్వాహకులు తెలిపారు.

# ఉపాధి హామీకి కోతలు - పేద ప్రజల హక్కులపై దాడి

**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఓ. నల్లప్ప**




**అనంతపురం ప్రతినిధి, డిసెంబర్ 17, (రిపబ్లిక్ న్యూస్):**
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం బలహీనపరిచే సవరణ బిల్లుకు వ్యతిరేకంగా స్థానిక డిడబ్ల్యూఎంఏ కార్యాలయం వద్ద బుధవారం సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.

**గాంధీ పేరును పూర్తిగా తొలగించడం అవమానకరం**
ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ నల్లప్ప మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2005లో తెచ్చిన మహాత్మా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు వికసిత్భారత్ గ్యారంటీ రోజ్గార్ అభిజిత్ మిషన్ గ్రామ్జి పేరుతో పథకంగా మార్చేతీసుకు వస్తోందన్నారు. మహాత్మా గాంధీ పేరును పూర్తిగా తొలగించి పూజ్య బాపూగా మార్చడం గాంధీజీని అవమానకరమని సూచించారు. ఈ సవరణ బిల్లు గ్రామీణ పేదల జీవనాధారమైన ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే విధంగా ఉందని తెలియజేశారు. 100 రోజుల ఉపాధి హామీకి భరోసా లేకుండా చేయడం కాకుండా కేంద్రం నుండి ఇవ్వాల్సిన నిధులలో కోతలు పెట్టుతూ రాష్ట్రాలకు భారంగా మారుతుందన్నారు. పనుల మంజూరులో ఆలస్యాలు, కూలీలకు వేతనాలు చెల్లింపులో నిర్లక్ష్యం, వంటి అంశాలు ఇప్పటికే ఉపాధి కార్మికులను తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.. ఈ పరిస్థితుల్లో మరిన్ని సవరణల పేరుతో చట్టాన్ని నిర్వీర్యం చేయడం ప్రజలపై దాడి చేయడమేనన్నారు. ఉపాధి హామీ చట్టం దానం కాదు అది పేదల హక్కు గ్రామీణ నిరుద్యోగాన్ని తగ్గించడంలో వలసలను అడ్డుకోవడంలో ఈ చట్టం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. అలాగే నగర ప్రధాన కార్యదర్శి రామి రెడ్డి మాట్లాడుతూ ఈ చట్ట సవరణలు అనేవి రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసే పని అని దీనివల్ల ప్రజలకు అన్యాయమే కానీ హితం చేసే పని కాదు అని దీనిని ఖండించాలని తెలిపారు.

**ఉపాధి పనులకు తగిన నిధులు కేటాయించాలి**
ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచే సవరణ బిల్లును వెంటనే ఉపసంహరించాలి. ప్రతి కుటుంబానికి కనీసం 200 రోజులు పని హామీ కల్పించాలి. కూలీలకు తక్షణమే పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.. ఉపాధి పనులకు తగిన నిధులు కేటాయించాలి. పనుల మంజూరు వేతన చెల్లింపులో ఉన్న ఆలస్యాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల రంగయ్య ఆర్ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు ముత్తుజ, ప్రకాష్ రెడ్డి , వలి , ఇర్ఫాన్, గోపాల్, లక్ష్మీ నరసమ్మ, ఐద్వా నగర కార్యదర్శి అశ్విని తదితరులు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్ ప్రతి అక్షరం ప్రజల కోసం RNI No.:2023/87888

గురువారం18 డిసెంబర్ 2025



# అంగన్వాడీలకు 5జి స్మార్ట్ ఫోన్లు పంపిణీ



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ డిసెంబర్ 17 (రిపబ్లిక్ న్యూస్):** నందిగామ పట్టణం కాకాని నగర్‌లో బుధవారం ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్మెంట్ సర్వీసెస్ (ఐసిడిఎస్) శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లకు 5జి స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మున్సిపల్ చైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి, కూటమి నేతలు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ అంగన్వాడీ సేవలను మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా అమలు చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ స్మార్ట్ ఫోన్లను అందిస్తున్నదని తెలిపారు. పోషణ ట్రాకర్, బాల సంజీవిని యాప్‌ల ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యం, పోషణ వివరాలు, అందుతున్న సేవల సమాచారాన్ని అంగన్వాడీ టీచర్లు నేరుగా నమోదు చేయవచ్చని వివరించారు. అంగన్వాడీ కేంద్రాలలో జరిగే ప్రతి కార్యక్రమం డిజిటల్‌గా నమోదు కావడం వల్ల పనితీరు లో నాణ్యత పెరుగుతుందని, ప్రభుత్వానికి తక్షణ సమాచారం అందడంతో సేవల అమలులో జవాబుదారీతనం మరింత మెరుగుపడుతుందని ఆమె పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి బాలల ఆరోగ్యం, పోషణపై ప్రత్యేక దృష్టితో ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సీడీపీఓ లక్ష్మీ భార్గవి, ఐసిడిఎస్ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అంగన్వాడీ టీచర్లుపాల్గొన్నారు.

# హిందూ సమ్మేళనానికి ప్రముఖులకు ఆహ్వానం









**ఎన్టీఆర్ జిల్లా నందిగామ డిసెంబర్ 17 (రిపబ్లిక్ న్యూస్)** నందిగామలో నిర్వహించనున్న హిందూ సమ్మేళనం సందర్భంగా స్థానిక ప్రముఖులను నిర్వాహకులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి బీఎస్పీ రాష్ట్ర నాయకులు బచ్చలకూర పుష్పరాజు, నందిగామ మున్సిపల్ కమిషనర్ లోవరాజు, నందిగామ ఎస్ఐ-1 సూర్యవంశీ, నందిగామమహిళా ఎస్ఐ-2, నందిగామ ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ తదితరులను వారి కుటుంబ సభ్యులతో సహా పాల్గొనాలని సాదరంగా ఆహ్వానించారు. హిందూ సంప్రదాయాలు, సాంస్కృతిక విలువలను ప్రతిబింబించే విధంగా ఈ సమ్మేళనం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి హిందూ సమాజానికి చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనివిజయవంతం చేయాలని వారు కోరారు.

# చెస్‌లో కాకతీయ విద్యార్థుల మెరుపులు



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ డిసెంబర్ 17 (రిపబ్లిక్ న్యూస్)** విజయవాడలో ఈ నెల 14న SPARK Chess Academy ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్-16 జిల్లా స్థాయి చెస్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో కాకతీయ విద్యాసంస్థల విద్యార్థులు ప్రతిభతో ఆకట్టుకుని పలు విభాగాల్లో విజేతలుగా నిలిచారు. ఈ పోటీల్లో అండర్-7 విభాగంలో అపోలో స్కూల్‌కు చెందిన తాటి దేవన్ని ప్రథమ స్థానం సాధించారు. అండర్-9 విభాగంలో అపోలో స్కూల్ విద్యార్థి తాటి తుషార తృతీయ స్థానం పొందగా, కాకతీయ సి బి ఎస్ ఈ విద్యార్థి ముహిబ్ అర్హామ్ ద్వితీయ స్థానం సాధించారు. అలాగే అండర్-13 విభాగంలో కాకతీయ CBSE విద్యార్థి బత్తుల హర్షిత్ తృతీయ స్థానం దక్కించుకున్నారు. మొత్తం ఆరు రౌండ్లుగా జరిగిన ఈ పోటీల్లో కాకతీయ విద్యాసంస్థల విద్యార్థులు సమర్థవంతంగా పోటీ పడి విజయాలు సాధించడం విశేషం. ఈ సందర్భంగా విజేతలను కాకతీయ విద్యాసంస్థల చైర్మన్ కాపా రవీంద్రనాథ్, భారతి, డైరెక్టర్లు కార్తికేయ కాపా, సుష్మా కాపా, ప్రిన్సిపాల్ సత్యమూర్తి, ప్రధానోపాధ్యాయులు రాఘవులు, ఉపాధ్యాయులు మరియు చెస్ కోచ్ టి.త్రివేణి అభినందించారు. భవిష్యత్తు లోనూ ఇలాంటి విజయాలు కొనసాగించాలని వారు ఆకాంక్షించారు.

# మార్కెట్ యార్డు కమిటీలోకి తుడుము శైలజ



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట డిసెంబర్ 17 (రిపబ్లిక్ న్యూస్)**జగ్గయ్యపేట పట్టణంలోని మార్కెట్ యార్డు కమిటీలో వత్సవాయి మండలానికి చెందిన జనసేన పార్టీ వీరమహిళ తుడుము శైలజ ను నియమిస్తూ అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను ను ఆయన స్వగృహంలో శైలజ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ భేటీలో ఉదయభాను శైలజ ను సన్మానించి, నూతన బాధ్యత లను సమర్థవంతంగా నిర్వహించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

# జగ్గయ్యపేటలో జాతీయ పెన్షనర్స్ డే కార్యక్రమం







**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట డిసెంబర్17 (రిపబ్లిక్ న్యూస్)** ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ ఎదురుగా ఉన్న ఎన్ జి ఓ పెన్షనర్ల భవనం మరియు ఉక్కుకళ వేదికలో జాతీయ పెన్షన్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ పెన్షనర్ల సంఘం జగ్గయ్యపేట శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ "పెన్షనర్స్ డే" కార్యక్రమానికి ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగుల పెన్షన్ హక్కులకు భద్రత కల్పించిన 1982 డిసెంబర్ 17నాటి సుప్రీంకోర్టు చారిత్రక తీర్పు ఎంతో కీలకమని పేర్కొన్నారు. అప్పటి ప్రధాన న్యాయమూర్తి దివంగత జస్టిస్ వై.వి.చంద్రచూడ్ ఇచ్చిన ఈ తీర్పు ద్వారా పెన్షనర్లకు న్యాయం జరిగిందన్నారు. అలాగే, ఆ తీర్పు సాధనలో కీలక పాత్ర పోషించిన దివంగత డి.ఎస్.నకారా స్మృతిలోనే ప్రతి సంవత్సరం జాతీయ పెన్షనర్స్ దినోత్సవాన్ని జరుపుకుంటున్నా మని తెలిపారు.

# జగ్గయ్యపేటలో ఘనంగా జాతీయ పెన్షనర్స్ దినోత్సవం

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట డిసెంబర్17 (రిపబ్లిక్ న్యూస్)** ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ ఎదురుగా ఉన్న భవనంలో రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం, ఉక్కుకళ వేదికలో జాతీయ పెన్షనర్స్ దినోత్సవాన్ని ఆంధ్రప్రదేశ్ పెన్షనర్ల సంఘం జగ్గయ్యపేట శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగుల పెన్షన్ హక్కులకు భద్రత కల్పిస్తూ 1982 డిసెంబర్ 17న అప్పటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి దివంగత జస్టిస్ వై.వి. చంద్రచూడ్ ఇచ్చిన చారిత్రక తీర్పు దేశవ్యాప్తంగా పెన్షనర్లకు ఆర్థిక భద్రతను కల్పించిందని పేర్కొన్నారు. ఆ తీర్పు సాధన కోసం విశేషంగా కృషి చేసిన దివంగత డి.ఎస్. నకారా సేవలను స్మరించుకుంటూ, ఆయన జ్ఞాపకార్థంగానే ప్రతి





సంవత్సరం జాతీయ పెన్షనర్స్ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. పదవీ విరమణ అనంతరం కూడా సమాజానికి పెన్షనర్లు అందిస్తున్న సేవలు అమూల్యమైనవని, వారి అనుభవం యువతకు మార్గదర్శకమని అన్నారు. పెన్షనర్ల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం మరింత బాధ్యతాయుతంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్ల సంఘ నాయకులు, సభ్యులు, విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గుత్తి వ్యవసాయ సబ్ డివిజన్లోని రైతు సేవ కేంద్రం సిబ్బందికి శిక్షణ కార్యక్రమం

## పంటలోని శాస్త్రీయ పద్ధతులు చీడ పీడల నియంత్రణ

**గుత్తి డిసెంబర్ 17 (రిపబ్లిక్ న్యూస్)** అనంతపురం జిల్లా గుత్తి మండలం లోని వెలుగు కార్యాలయం లోకృషి విజ్ఞాన కేంద్రం (కేవీక్), రెడ్డిపల్లి ఆధ్వర్యంలో గుత్తి వ్యవసాయ సబ్ డివిజన్లోని రైతు సేవ కేంద్రం సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. లి యాడికి , పామిడి, గుత్తి, పెద్ద వడుగురు, శింగనమల మండలాల రైతు సేవ కేంద్రం సిబ్బందికి కె.వికె రెడ్డిపల్లి మరియు జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గుత్తి వెలుగు సంస్థ కార్యాలయంలో.. శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం ద్వారా క్షేత్ర స్థాయిలో పనిచేసే వ్యవసాయ సహాయక సిబ్బందికి పంటలలో శాస్త్రీయ పద్ధతులు, చీడ పీడల నియంత్రణ, నేల ఆరోగ్యం, మరియు రైతు అవగాహన కార్యక్రమాల నిర్వహణపై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి డి ఏ ఓ ఉమామహేశ్వరమ్మ ప్రధాన అతిథిగా హాజరై, రైతు సేవ కేంద్రం సిబ్బంది రైతులకు సాంకేతికతను అందించే ప్రధాన పాత్ర పోషిస్తున్నారు అని పేర్కొన్నారు. నేల పరీక్ష, పంటల పోషక నిర్వహణ మరియు సమయానుకూల చిడపిడల నియంత్రణ చర్యలు తీసుకోవడం ద్వారా రైతులకు మంచి ఫలితాలు అందించవచ్చని వివరించారు. కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. ఎస్.ఎన్. మల్లేశ్వరి మాట్లాడుతూ రైతు సేవ కేంద్రల సిబ్బంది తమ పరిధిలోని రైతులకు కొత్త సాంకేతికతలను, పంట రక్షణ చర్యలను, మరియు నేల ఆరోగ్యం పరిరక్షణ పద్ధతులను సమర్థంగా వివరించాల్సిన బాధ్యత ఉందని చెప్పారు. పంటలలో శాస్త్రీయ పద్ధతులు



అనుసరించడమే వ్యవసాయ స్థిరత్వానికి మార్గమని తెలిపారు. డా. జి. శశికళ వేరుశెనగ రకాలైన టీ సి జి ఎస్%-%1864, కె %-%6, కదిరి చిత్రావతి మొదలైన రకాల ప్రాముఖ్యత, మరియు వాటి దిగుబడి సామర్థ్యాన్ని ఐ సి హెచ్ వివరించారు. ఆముదం ( ఐ సి హెచ్5, 66) కంది ( పిఆర్ జి 176, ఎల్ ఆర్ జి105), సెనగ ( ఎన్ బి ఈ జి 452, 776) స్థానిక పరిస్థితులకు అనుగుణంగా రకాల ఎంపికపై మరియు భూసార పరీక్ష ప్రాముఖ్యత, సబాయిలింగ్ చిజిల్ నాగలి, నీటి సంరక్షక తడులు పై సిబ్బందికి మార్గదర్శకత్వం ఇచ్చారు. డా. బి. కె. కిషోర్ రెడ్డి, కెవికె శాస్త్రవేత్త వేరుశెనగ, కంది, ఆముదం, వరి, చీనీ, అరటి, దానిమ్మ పంటలలో ప్రధాన తెగుళ్ళు, చీడ పీడల, నియంత్రణపై సాంకేతిక సూచనలు అందించారు. సమగ్ర చిడపిడల నియంత్రణ పద్ధతులను ఉపయోగించడం ద్వారా పంట నష్టాలను తగ్గించవచ్చని వివరించారు. వెంకట రాముడు సహాయ వ్యవసాయ సంచాలకులు, గుత్తి మాట్లాడుతూ, వ్యవసాయ శాఖ మరియు కృషి విజ్ఞాన కేంద్రం కలిసి సిబ్బం దికి శిక్షణల ద్వారా ప్రాథమిక సాంకేతిక నైపుణ్యాలను అందిస్తున్నామని తెలిపారు. పంటల ఉత్పాదకతను పెంపొందించడంలో వీరి పాత్ర కీలకమని అన్నారు. రైతు సేవ కేంద్రం సిబ్బందికి ప్రీ అండ్ పోస్ట్ ఎవాల్యూషన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి, ఉమామహేశ్వరమ్మ, ఏ డి ఏ వెంకట రాముడు,వ్యవసాయ అధికారులు ముస్తాక్, మహబూబ్ భాష, అన్వేష్, కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. ఎస్.ఎన్. మల్లేశ్వరి, డా జి. శశికళ, డా. బి. కె. కిషోర్ రెడ్డి , ఆయా మండలాల రైతు సేవ కేంద్రాల సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# దివ్యాంగులకు వైద్యుల సేవా కార్యక్రమం

## చక్రాల కుర్చీలు, చంక కర్రలు, వినికిడి యంత్రాలు పంపిణీ చేసిన వైద్యులు

## సేవా కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులు రాకేష్ రెడ్డి, అనిల్ కుమార్, భార్గవ వర్ధన్ రెడ్డి.





**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 17,(రిపబ్లిక్ న్యూస్):**నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దివ్యాంగుల సేవా మాసోత్సవం లో భాగంగా సంఘం కార్యాలయంలో నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ ,అధ్యక్షులు రమణయ్య నిర్వహణలో జరిగిన సేవా కార్యక్రమంలో వైద్యులు రాకేష్ రెడ్డి ,అనిల్ కుమార్ ,భార్గవ వర్ధన్ రెడ్డి,పెసల అశోక్ పాల్గొని దివ్యాంగులకు చక్రాల కుర్చీలు రెండు, ఒక వినికిడి యంత్రం, ముగ్గురికి చంక కర్రలు, బాలికకు మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గత 24 సంవత్సరాలుగా డాక్టర్ రవి కృష్ణ నిర్వహణలో దివ్యాంగులకు చేస్తున్న సేవా కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందజేస్తూ వస్తున్నామని భవిష్యత్తులో కూడా దివ్యాంగులకు సహకారం కొనసాగిస్తామని అన్నారు.

డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ నంద్యాల ఐఎంఏ ద్వారా ఇప్పటివరకు గత 15 సంవత్సరాల కాలంలో 3000 మంది పైగా దివ్యాంగులకు హెల్త్ కార్డులు అందజేయడం జరిగిందని, వాటి ద్వారా దివ్యాంగులు నంద్యాల ఐఎంఏ వైద్యుల ప్రైవేట్ ఆసుపత్రులలో ఉచిత ఓపిడి సేవలు అందుకుంటున్నారని తెలియజేశారు. భారతదేశంలో నంద్యాల ఐ ఎం ఎ శాఖ మాత్రమే ఈ విధమైన నిరంతర సేవా కార్యక్రమం కొనసాగిస్తున్నదని తెలిపారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు సహకరించిన వైద్యులను సంఘం తరపున శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రామలింగం, కార్యాలయ కార్యదర్శి మధు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



# న్యాయ వ్యాజ్య విధానం-2025 పరిశీలనకు మంత్రి వర్గ ఉపసంఘం

## సత్వర న్యాయానికి చర్యలు- రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి

**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 17,(రిపబ్లిక్ న్యూస్):**అనవసర వ్యాజ్యాలను తగ్గించడం, ప్రత్యామ్నాయ వివాద పరిష్కారాన్ని వృద్ధి చేయడం, లోక్ అదాలత్‌లను సంస్థాగతీకరించడం, సకాలంలో ప్రభావవంతమైన వివాద పరిష్కారాన్ని చూపడం, పారదర్శకత, వివిధ ప్రభుత్వ విభాగాల మధ్య సమన్వయం, జవాబుదారీతనం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడించారు. ఇందులో భాగంగా "ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాజ్య విధానం-2025" ను సమీక్షించి తగిన సూచనలు, సలహాలు అందించడానికి మంత్రుల బృందంతో ఒక కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. మంత్రుల కమిటీ లో తనతో పాటు రెవెన్యూ మంత్రి అనగాని సత్య




ప్రసాద్,హోమ్ మంత్రి వంగలపూడి అనిత,పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ గారు సభ్యులు గా ఉన్నామని తెలిపారు. న్యాయశాఖను మరింత పటిష్టం చేసేందుకు ప్రణాళిక బద్ధంగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టడం జరుగుతుందని న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ స్పష్టం చేశారు.

# కమీషన్ల కోసమే వైద్య కళాశాలల ప్రైవేటీకరణ

## వెంటనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి: సజ్జల



అమరావతి, డిసెంబరు 17: కమీషన్ల కోసమే చంద్రబాబు ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరిస్తున్నారని వైసీపీ రాజకీయ సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ 175 నియోజకవర్గాల నుంచి కోటి సంతకాలను సేకరణ కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ సంతకాలతో కూడిన పత్రాలను బుధవారం తాడేపల్లి వైసీపీ కేంద్ర కార్యాలయం వద్దకు తీసుకువచ్చారు. వాటిని పరిశీలించిన అనంతరం సజ్జల మీడియాతో మాట్లాడారు. 'ప్రభుత్వ నిర్ణయాన్ని కోటి మంది ప్రజలు వ్యతిరేకించారు. మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేయడం ద్వారా పేదవాడి ఉసురును చంద్రబాబు తీశారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేసే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి' అని సజ్జల డిమాండ్ చేశారు.

# స్వచ్ఛ రథం సత్ఫలితాలనిస్తోంది

## లక్ష్యాల సాధనకు కలెక్టర్లు నిబద్ధతతో పనిచేయాలి

**డిసెంబర్ 17 రిపబ్లిక్ న్యూస్.**
కూటమి ప్రభుత్వ లక్ష్యాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరవేసేందుకు జిల్లా కలెక్టర్లు నిబద్ధతతో పనిచేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. గ్రామీణ, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, ఈ దిశగా అధికారులు మరింత ఉత్సాహంగా పనిచేయాలని సూచించారు. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన 5వ కలెక్టర్ల సదస్సులో పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ పర్యావరణ శాఖల మంత్రిగా ఆయన పలు కీలక అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.
ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, "గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా చేపట్టిన 'పల్లె పండుగ 1.0' పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయడంపై కలెక్టర్లకు అభినందనలు. ఈ కార్యక్రమం కింద గ్రామాల్లో



4,000 కిలోమీటర్ల సిమెంట్ రోడ్లు, రైతులకు అండగా 22,500 మినీ గోకులాలు, 15,000 నీటి తొట్టెలు, 1.2 లక్షల ఫామ్ పాండ్స్‌ను విజయవంతంగా నిర్మించాం" అని తెలిపారు.
ఉపాధి హామీ పథకం (నరేగా) ద్వారా 2025-26 ఆర్థిక సంవత్సరంలో 41.12 లక్షల కుటుంబాలకు ఉపాధి కల్పించి, రూ.4,330 కోట్ల వేతనాలు చెల్లించామని, ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఎంతో చేయూతనిచ్చిందని వివరించారు.మారుమూల గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించేందుకు చేపట్టిన 'అడవి తల్లి బాట' కార్యక్రమానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన అటవీ అనుమతుల విషయంలో పార్వతీపురం మన్యం, అల్లూరి జిల్లాల కలెక్టర్లు అద్భుతమైన పనితీరు కనబరిచారని అభినందించారు. ముఖ్యంగా, పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ 100 శాతం అనుమతులు సాధించడంపై ప్రశంసలు కురిపించారు.
పంచాయతీరాజ్ సిబ్బందికి శిక్షణ ఇచ్చే 'రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్' (%=+ూూ%)లో దేశంలోనే ఏపీ ప్రథమ స్థానంలో నిలవడం గర్వకారణమన్నారు. గ్రామ పంచాయతీల ఆదాయ వనరులను పెంచేందుకు పన్నుల వసూళ్లను డిజిటలైజ్ చేయడంపై దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. జూన్‌లో ఒక యూనిట్‌తో ప్రారంభమైన 'స్వచ్ఛ రథం' కార్యక్రమం నేడు 25 యూనిట్లకు చేరి సత్ఫలితాలనిస్తోందని తెలిపారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో పనిచేస్తూ, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్లకు సూచించారు.

# పార్లమెంటులో మూడు కీలక బిల్లుల ఆమోదం

(మొదటి పేజి తరువాయి)

ఈ బిల్లుల ఆమోద సమయంలో కేంద్రంపై నిరసన తెలుపుతూ ప్రతిపక్షాలు వాకౌట్ చేశాయి. 'ఉపాధి' సవరణ బిల్లుపై కేంద్రం మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ చర్చకు ప్రవేశపెట్టగా, ప్రతిపక్ష ఎంపీలు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ బిల్లుతో గ్రామీణ ఉపాధి రంగం కుదేలవుతుందని, వలసలు పెరిగి గ్రామీణాభివృద్ధిపై తీవ్ర ప్రభావం పడుతుందని విమర్శించారు. వీటితో పాటు రాష్ట్రాలపై అదనపు భారం కూడా పడుతుందని నొక్కి చెప్పారు.ఈ బిల్లును విస్తృత పరిశీలన కోసం జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ), సెలక్ట్ కమిటీలకు పంపాలని వారు డిమాండ్ చేశారు. పౌర అణుశక్తి బిల్లుపై ఆ శాఖ మంత్రి జితేంద్ర సింగ్ చర్చకు ప్రవేశపెట్టగా ప్రతిపక్షాల నుంచి తీవ్ర నిరసనలు వెల్లువెత్తాయి. ఈ రంగం ప్రయివేటు గుత్తాధిపత్యానికి వెళ్తుందని, అదానీ, అంబానీ, టాటా, జిందాల్ వంటి కార్పొరేట్లకు లాభం, జాతీయ భద్రకు ముప్పు వాటిల్లుతుందని ధ్వజమెత్తాయి. ఈ బిల్లును కూడా జేపీసీకి పంపాలని డిమాండ్ చేశాయి. ఈ డిమాండ్‌ను తిరస్కరించిన కేంద్రం, తనకున్న సంఖ్యా బలంతో ఏకపక్షంగా ఆమోదించుకుంది.మరో వైపు రాజ్యసభలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇన్సూరెన్స్ రంగంలో వందశాతం ఎఫ్‌డీఐలను అనుమతిస్తూ బిల్లును చర్చకు ప్రవేశపెట్టారు. ఈ బిల్లు దేశ బీమా రంగాన్ని చిన్నాభిన్నం చేస్తుందని, ఈ రంగంపై విదేశీ శక్తుల ఆధిపత్యం పెరుగుతుందని ప్రతిపక్ష సభ్యులు వ్యతిరేకించారు. దేశ ప్రయోజనాలకు విఘాతం కలగడంతో పాటు ఎల్ఐసీ వంటి కోట్లాది మంది పాలసీదారులున్న సంస్థలపై ప్రత్యక్ష ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే వాడుకలో లేని 71 చట్టాల రద్దు లేదా సవరణకు సంబంధించిన బిల్లును కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ ప్రవేశపెట్టగానే మిగిలిన బిల్లుల తరహాలోనే ఆమోదించుకున్నారు. ఉభయ సభల్లో ప్రతిపక్ష నేతలు చేసిన డిమాండ్లను తిరస్కరిస్తూనే కేంద్రం ఏకపక్షంగా తన సంఖ్యా బలంతో బిల్లులను ఆమోదించుకుంది.

# 22న సర్పంచ్‌ల ప్రమాణ స్వీకారం

## 20నుంచి 22కు వాయిదా వేసిన ప్రభుత్వం

హైదరాబాద్,**డిసెంబర్ 17 రిపబ్లిక్ న్యూస్.:**తెలంగాణ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన సర్పంచులు, వార్డు సభ్యుల బాధ్యతల స్వీకరణ వాయిదా పడింది. కొత్తగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులు ఈ నెల 20వ తేదీన బాధ్యతలు స్వీకరించాల్సి ఉండింది. అయితే, ముహూర్తాల కారణంగా బాధ్యతల స్వీకరణ రెండు రోజులు ముందుకు జరిగింది. డిసెంబర్ 20వ తేదీన సరైన ముహూర్తాలు లేవని.. 22కు వాయిదా వేయాలని ప్రజా ప్రతినిధుల నుంచి విజ్ఞప్తులు వచ్చాయి. వారి విజ్ఞప్తులపై పంచాయతీరాజ్ శాఖ సానుకూలంగా స్పందించింది. సర్పంచులు, వార్డు సభ్యుల బాధ్యతల స్వీకరణ తేదీని 20 నుంచి 22వ తేదీకి మార్పు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఇదే రోజున నూతన సర్పంచులు, వార్డు సభ్యులు పదవి బాధ్యతలు స్వీకరించనున్నారు.డిసెంబర్ 22వ తేదీన జరిగే మొదటి సమావేశంలో కొత్త పాలకవర్గాలు ప్రమాణస్వీకారం చేయనున్నాయి. 'గ్రామ పంచాయతీ సర్పంచినైన/సభ్యుడినైన నేను శాసనం ద్వారా నిర్మితమైన భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం, విధేయత కలిగి ఉంటానని, నేను స్వీకరించబోతున్న విధిని నమ్మకంగా నిర్వహిస్తానని భగవంతుని పేర/సత్యనిష్ఠతో ప్రమాణం చేస్తున్నాను'
అని ప్రతిజ్ఞ చేయనున్నారు.

# హిడ్మా ఎన్‌కౌంటర్‌పై హైకోర్టులో పిల్

## పిల్ దాఖలు చేసిన జయ వింధ్యాల

అమరావతి,**డిసెంబర్ 17 రిపబ్లిక్ న్యూస్.:**మావోయిస్టు అగ్ర నేత హిడ్మా ఎన్‌కౌంటర్ సంచలనంగా మారింది. హిడ్మాతోపాటు ఇతరుల ఎన్‌కౌంటర్ పై పీపుల్స్ యూనిటి ఫర్ సివిల్ లిబర్టీస్ హ్యూమన్ రైట్స్ ఫోరం అధ్యక్షురాలు జయ వింధ్యాల హై కోర్టులో పిల్ దాఖలు చేశారు. ఈ ఘటనపై సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం సిట్టింగ్ జడ్జితో లేదా ఒక ప్రత్యేక దర్యాప్తు బృందం ద్వారా నిష్పక్షపాత విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. జయ వింధ్యాల దాఖలు చేసిన పిటీషన్ విచారణ సందర్భంగా ఏపీ అడ్వకేట్ జనరల్ దమ్మాళపాటి శ్రీనివాస్ వాదనలు వినిపించారు. సుప్రీంకోర్టు తీర్పును ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం ముందు ఉంచారు. మెజిస్ట్రీరియల్ విచారణపై పిటిషనర్ల కు అభ్యంతరం ఉంటే సెషన్స్ జడ్జ్ లేదా మెజిస్ట్రేట్‌ని ఆశ్రయించాలని పేర్కొన్నారు. నేరుగా హై కోర్టులో ప్రజాప్రయోజన వాజ్యం దాఖలు చేయడం కంటే, కింది కోర్టులో ఫిర్యాదు చేసి విచారణ కోరడం సరైన పక్రియ అని అయన అభిప్రాయపడ్డారు. ఎన్‌కౌంటర్ జరిగిన తర్వాత చట్టబద్దంగా జరగాల్సిన మెజిస్ట్రీరియల్ విచారణ ఇప్పటికే మొదలైందని, దర్యాప్తు సంస్థలు నిబంధనల ప్రకారమే వ్యవహరిస్తున్నాయని ఏజీ కోర్టుకు తెలిపారు. ఇదిలా ఉంటే.. అడ్వకేట్ జనరల్ దమ్మాళపాటి శ్రీనివాస్ వాదనలను పరిగణలోకి తీసుకున్న హై కోర్టు ధర్మాసనం, ఈ విషయంలో మరింత లోతుగా అధ్యాయనం చేయాలని పిటీషనర్ తరుపు న్యాయవాదిని ఆదేశించడం గమనార్హం.

# దేశీయ క్యాబ్ భారత్ ట్యాక్సీ

## జనవరి 1నుంచి ఢిల్లీలో ప్రారంభం

న్యూఢిల్లీ,**డిసెంబర్ 17 రిపబ్లిక్ న్యూస్.** ఉబర్, ఓలా, ర్యాపిడో వంటి ప్రైవేటు సంస్థలకు దీటుగా కేంద్ర సహకార శాఖ ఆధ్వర్యంలో దేశంలో తొలిసారిగా సహకార క్యాబ్ సేవలు ప్రారంభం కాబోతున్నాయి. 'భారత్ ట్యాక్సీ' పేరుతో వస్తున్న ఈ సేవలు వచ్చే నెల నుంచి ప్రారంభం కాబోతున్నాయి. తొలుత దేశ రాజధాని ఢిల్లీలో జనవరి 1వ తేదీ నుంచి ఈ సేవలను అందుబాటులోకి తెస్తున్నట్టు కేంద్రం తాజాగా




ప్రకటించింది. ఆ తర్వాత ఈ యాప్ సేవలను దేశ వ్యాప్తంగా అందుబాటులోకి తేనున్నారు. ఇందులో ఆటో, క్యాబ్, బైక్ సర్వీసులు అందుబాటులో ఉండనున్నాయి. ఈ సేవలకు సంబంధించి అన్ని ఏర్పాట్లూ పూర్తయినట్లు వెల్లడించింది. ఈ భారత్ ట్యాక్సీ యాప్ ఆండ్రాయిడ్, ఐవోఎస్ రెండింటిలోనూ అందుబాటులో ఉంటుంది. యూజర్లు తమ మొబైల్ నంబర్‌తో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ఇదివరకు ఉన్న క్యాబ్ ఛార్జీల నుంచి ప్రయాణికులకు ఉపశమనం కలిగించేలా.. ఎలాంటి సర్వీస్ ఛార్జీలు లేకుండానే ఈ సేవలను పొందే అవకాశముంది. సుమారు 56 వేల మంది డ్రైవర్లు భారత్ ట్యాక్సీ యాప్‌లో రిజిస్టర్ చేసుకున్నట్లు కేంద్రం తెలిపింది. ఈ సేవల్లో రైడ్ ద్వారా వచ్చే ఆదాయం మొత్తాన్ని డ్రైవర్లకే చెల్లిస్తారు. అతి తక్కువ నామినల్ రుసుముతో డ్రైవర్లు ఈ ప్లాట్‌ఫాంలో పనిచేయవచ్చని తెలిపింది.

# గ్రామవార్డు సచివాలయ ఉద్యోగుల అటెండెన్స్‌పై సీరియస్

## వారికి 74 శాతం మాత్రమే అటెండెన్స్ ఉండడం దారుణం

## దీనిపై కలెక్టర్లు దృష్టి పెట్టాలన్న సిఎం చంద్రబాబు

**అమరావతిడిసెంబర్ 17 రిపబ్లిక్ న్యూస్.** జిల్లా కలెక్టర్ల సమావేశంలో గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల అటెండెన్స్‌పై సీఎం చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు. వారికి 74 శాతం మాత్రమే అటెండెన్స్ ఉండడంపై మండిపడ్డారు. దీనిని ఎవ్వరూ అలసుగా తీసుకోవడానికి వీలు లేదన్నారు. గత ఏడాదికి సంబంధించి ప్రతి ఒక్కరి అటెండెన్స్ తన వద్ద ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఒక గంట రాలేదు, ఒక రోజు రాలేదు.. అత్యవసరం అయితే ఓకే అని తెలిపారు. ఫీల్డ్ విజిట్‌కి వెళ్లితే ఆ విషయాన్ని ముందుగా కార్యాలయ సిబ్బందికి తెలియజేయాల్సి ఉందన్నారు. అలవాటుగా విధులకు రాకుండా ఎవరు ఉంటున్నారో వారిని గైడ్ చేయాల్సి ఉందని చెప్పారు. అప్పటికి వారు సెట్ కాకుంటే వారిపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాంటి వారిపై క్రమశిక్షణా చర్యలు ఉంటాయని చెప్పారు. అలవాటుగా మారితే చూస్తే



ఊరుకోమని వార్నింగ్ ఇచ్చారు. వారి అటెండెన్స్‌ను పర్యవేక్షించాలంటూ జిల్లా కలెక్టర్లకు సీఎం చంద్రబాబు ఆదేశించారు. మనం ఏ పనిచేస్తున్నా వివరాలు సమగ్రంగా ఉండాలని సీఎం చంద్రబాబు అన్నారు. అనుకున్న సమయానికి లక్ష్యాలు నెరవేరేలా అధికారులు కృషి చేయాలని చెప్పారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన జిల్లా కలెక్టర్ల సదస్సులో సీఎం మాట్లాడారు. పలు అంశాలపై కలెక్టర్లకు చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. నిరంతరం నేర్చుకునే పనిలోనే ఉండాలి. మంచి ఆలోచన ఎవరు ఇచ్చినా స్వీకరిద్దాం. చేసే పనిలో బాధ్యత, జవాబుదారీతనం ఉండాలి. మెరుగైన ఫలితాలు వచ్చే వాటికి ప్రాధాన్యత ఇస్తున్నా. నిర్దేశరచిన లక్ష్యాలకు అనుగుణంగా ఎలా పనిచేస్తున్నాం అనేది ముఖ్యం. మనం చేసే పని వల్ల ప్రజలు మనతో కలిసి వస్తున్నారా? లేదా? అనేది గమనించాలి. ఎన్ని ఫిర్యాదులు వచ్చినా కోర్టు కేసులను దాటుకుని కానిస్టేబుల్ ఉద్యోగాలు ఇచ్చాం. అంతకుముందు డీఎస్సీ
పెట్టాం.. దానికి కూడా ఇలాగే గందరగోళం సృష్టించారు. బాధ్యత కలిగిన ప్రభుత్వమంటే అధికారాలు దుర్వినియోగం కాదు.. సద్వినియోగం కావాలి. అన్ని సేవలు ఆన్‌లైన్‌లోనే అందించే ప్రయత్నం చేస్తున్నాం అని చంద్రబాబు అన్నారు. ఇకపోతే పశుగ్రాసం పెంచే అంశంపై డ్వాక్రా మహిళలను భాగస్వామ్యం చేయాలని దిశానిర్దేశర చేశారు. గత ప్రభుత్వం అవలంబించిన తప్పుడు విధానాల వల్ల ఏపీ.. దక్షిణ భారతదేశంలో చివరి స్థానానికి చేరిందన్న సీఎం.. దీనిని తిరిగి గేరప్ చేసి అగ్ర స్థానానికి చేర్చాలని అన్నారు. రూ.70 వేల కోట్ల ప్రైవేటు పెట్టుబడులు ఉద్యాన పంటల రంగంలో రావాల్సిన అవసరం ఉందని తెలిపారు. వివిధ శాఖల పనితీరుపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహిస్తున్నారు. ఆయా శాఖలకు చెందిన ప్రగతిపై ఉన్నతాధికారులు ప్రజంటేషన్లు ఇచ్చారు
-----

# ఢిల్లీలోనే సిఎం రేవంత్ మకాం

## అక్కడే ఉండడంతో రాజకీయంగా చర్చలు

హైదరాబాద్,**డిసెంబర్ 17 రిపబ్లిక్ న్యూస్.):**తెలంగాణ సీఎం రేవంత్ హస్తినలో మూడు రోజుల నుంచి మకాం వేశారు. ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్ళడం కొత్తకాదు, పార్టీ పెద్దలు, కేంద్ర మంత్రుల్ని కలవడమూ కొత్త కాదు.. మరి ఇప్పుడే ఎందుకు ప్రత్యేకంగా అక్కడే ఉ ండిపోవడంపై సర్వత్రా చర్చ సాగుతోంది. ఫుట్‌బాల్ స్టార్ మెస్సీ హైదరాబాద్ టూర్ ముగిసిన వెంటనే సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటనకు వెళ్ళిపోయారు. మ్యాచ్ చూడ్డానికి వచ్చిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీతో కలిసి ఉప్పల్ స్టేడియం నుంచే నేరుగా ఢిల్లీ వెళ్ళిపోయారు. ఓట్‌చోరీ అంటూ 14న అక్కడ రామ్ లీలా మైదానంలో పార్టీ నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. పార్టీ ముఖ్యులతో కూడా భేటీ అయ్యారు. ఇక మంగళవారంనాడు సోనియాగాంధీ, ఇద్దరు కేంద్ర మంత్రులతో కూడా సమావేశమయ్యారు. అంతవరకు బాగానే ఉన్నా? సీఎం ఇన్ని రోజులు ఢిల్లీలో ఉండటం మీదనే రకరకాల అనుమానాలు, చర్చలు వస్తున్నాయి. వాస్తవానికి సోమవారం ఉదయమే ఆయన హైదరాబాద్ తిరిగి వస్తారని అంతా భావించారు. అలా కాకుండా మూడు రోజులు ఢిల్లీలో మకాం వేశారంటే?ఏదో జరిగిపోతోందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే రాహుల్ కూడా అక్కడ లేడు. ఆయన జర్మనీ పర్యటనకు వెళ్లారు. సీఎం ఢిల్లీ టూర్‌కు ముందే మాట్లాడిన పీసీసీ అధ్యక్షుడు మహేష్‌గౌడ్ క్యాబినెట్ పునర్ వ్యవస్థీకరణకు కసరత్తు జరుగుతోందని ప్రకటించారు. దీంతో ఆ విషయమై సీరియస్‌గా వర్కౌట్ చేయడం కోసమే



ముఖ్యమంత్రి ఇన్నాళ్ళు ఢిల్లీలో ఉన్నారా అన్నది కూడా అనుమానమే. ఇదే అయితే రాహుల్ ఉంటేనే ఇది ముందుకు సాగుతుంది. అదే సమయంలో మరిన్ని అనుమానాలు కూడా ఉన్నాయి . హైదరాబాద్ రవీంద్రభారతిలో సోమవారం నాడు దివంగత గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహావిష్కరణ జరిగింది. ఆ కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి వస్తున్నట్టు చెప్పారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం మూడు గంటల దాకా ఇదే మాట వినిపించింది. ఎస్పీ బాలు విగ్రహాన్ని సీఎం ఆవిష్కరిస్తారని అనుకున్నా కానీ జరగలేదు. రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్‌రావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ క్రమంలో సీఎం రాకపోవడానికి.. ఢిల్లీ మీటింగ్స్‌కు మించిన ప్రత్యేక కారణాలు వేరే ఉన్నాయా అన్న అనుమానాలు వస్తున్నాయి. ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహాన్ని రవీంద్రభారతిలో పెట్టడాన్ని వ్యతిరేకించారు కొందరు తెలంగాణ కవులు. రాష్ట్ర గీతంగా ఉన్న జయ జయ జయహే తెలంగాణ పాటను అప్పట్లో పాడటానికి ఎస్పీబీ నిరాకరించారని, అలాంటి గాయకుడి విగ్రహం ఇక్కడ ఎందుకంటూ.. పృధ్వీ లాంటి తెలంగాణా ఉద్యమకారులు అభ్యంతరం చెప్పారు. ఇది మెల్లిగా పెరిగి వివాదాస్పద స్థాయికి చేరుకుంది. అందుకే ఢిల్లీలో ఉన్న సీఎం రేవంత్ విగ్రహావిష్కరణకు డుమ్మా కొట్టారన్నది కొందరి విశ్లేషణ. రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి శ్రీధర్ బాబును పంపించి తాను మాత్రం కావాలనే ఢిల్లీలో పార్టీ పెద్దలు, కేంద్ర మంత్రులతో షెడ్యూల్ పెట్టుకున్నారని అనుమానించే వాళ్ళు సైతం ఉన్నారు. మంగళవారంనాడు ఢిల్లీలో బిజీ షెడ్యూల్‌లోనే ఉన్నారు సీఎం. పార్టీ పెద్ద సోనియాగాంధీతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ని కలిసి రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు సహకరించమని విజ్ఞప్తి చేశారు. మొత్తం 105 స్కూల్స్ పెట్టాలనుకుంటున్నందున వీటి కోసం తీసుకునే రుణాలను ఎఫ్ఆర్బీఎం నుంచి మినహాయించాలని నిర్మలను కోరారు సీఎం. తర్వాత కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కలిసి రాష్ట్రంలో ఐఐఎం ఏర్పాటుకు కావాల్సిన 200 ఎకరాల భూమిని గుర్తించామని చెప్పారు. అనుమతులు మంజూరు చేస్తే అవసరమైన వసతులు కల్పిస్తామని కూడా వివరించారు. ఇకపోతే బుధవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్‌కు వచ్చారు. ఆమెకు డిప్యూటీ సిఎం భట్టి స్వాగతం పలికారు. షెడ్యూల్ ప్రకారం సిఎం రేవంత్ రెడ్డి స్వాగతించాలి. కానీ ఢిల్లీలోనే ఉండిపోవడంతో రాలేకపోయారు. ఎవరి అనుమానాలు ఎలా ఉన్నా.. ఈ మూడ్రోజులు అక్కడే ఎందుకు మకాం వేశారన్న దానిపై అనుమానాలు కలుగుతూనే ఉన్నాయి.

## బాంబ్ డిస్పోజల్ టీంకు సంబంధించి రెండు రోజుల రిఫ్రెష్‌మెంట్ కోర్స్‌ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ





**నంద్యాల క్రైం, డిసెంబర్ 17, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా పోలీస్ కార్యాలయం నందు బుధవారం బీడీ టీం (బాంబ్ డిస్పోజల్ టీం) సంబంధించి 2 రోజుల రిఫ్రెష్‌మెంట్ కోర్స్‌ను ప్రారంభించారు. ఈ కోర్స్ పోలీస్ టీమ్ సభ్యుల ఆచరణాత్మక నైపుణ్యాలను మెరుగుపరచడానికి ఉద్దేశించబడింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ మాట్లాడుతూ ఇందులో బీడీ టీం సభ్యులకు ఆధునిక సాంకేతికతలు, బాంబు డిటెక్షన్, డిస్పోజల్ పద్ధతులపై శిక్షణలో వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. పోలీసు బాంబ్ డిటెక్షన్ టీమ్ ముఖ్యమైన బందోబస్తులలో భద్రతా తనిఖీలకు కీలక పాత్ర పోషిస్తుంది. వీవీఐపి/విఐపి సందర్శనలు, పెద్ద సమావేశాలు, మతపరమైన కార్యక్రమాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా యాంటీ–సబోటేజ్ చెక్‌లు చేస్తాయి. అనుమానాస్పద వస్తువులు, బ్యాగులు లేదా ఐఈడిలను తనిఖీ చేసి, ప్రజలను రక్షిస్తాయి. స్నిఫర్ డాగ్స్, మెటల్ డిటెక్టర్లు, ఎక్స్–రే స్కానర్లతో రోప్ పార్టీలు ఏర్పాటు చేసి, మార్గాలు, వేదికలను తనిఖీలు చేస్తాయి. ఈ బృందాలు ఉగ్రవాద బెదిరింపులను నివారించడం, ప్రజా జీవన, ఆస్తులను కాపాడటం వంటి లక్ష్యాలతో ఏర్పడ్డాయని తెలియజేస్తూ ఇలాంటి రిఫ్రెషర్ కోర్సులు పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో క్రమం తప్పకుండా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్లు బాబు, మంజునాథ్, సురేష్ బాబు, బాంబు డిటెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

## హత్యాయత్నం కేసులో నలుగురు ముద్దాయిల అరెస్టు



**నంద్యాల క్రైం, డిసెంబర్ 17, (రిపబ్లిక్ న్యూస్):** 1వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని నడిగడ్డ వీధిలో 16.12.2025 తేదీన రాత్రి సుమారు 8.00 గంటలకు పబ్లిక్ టాయిలెట్ల సమీపంలో జరిగిన హత్యాయత్నం కేసులో నలుగురు ముద్దాయిలను నంద్యాల 1 టౌన్ సీఐ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం అరెస్టు చేయడం జరిగింది. ఈ కేసులో కటికె ఆసిఫ్ ఫిర్యాదు చేశారు. ఈ ఘటనకు సంబంధించి అదే వీధికి చెందిన షేక్ సమీర్, షేక్ వసీం, షేక్ సొహైల్, షేక్ అఫ్సర్ అనే నలుగురు ముద్దాయిలను నడిగడ్డ వీధి వెనుక వైపు ఉన్న వెంచర్ సమీపంలో అరెస్టు చేయడం జరిగింది. విచారణలో తెలిసిన వివరాల ప్రకారం, 15.12.2025 తేదీన సాయంత్రం సుమారు 5.00 గంటల సమయంలో కిజర్ మసీదు సమీపంలో షేక్ సొహైల్, షేక్ వసీం, షేక్ అఫ్సర్ లు కలిసి షేక్ రేహాన్ అనే వ్యక్తితో గొడవ పడుతుండగా, ఫిర్యాదుదారు కటికె ఆసిఫ్ వారిని విడిపించడానికి జోక్యం చేసుకున్నాడు. ఆ విషయాన్ని మనసులో పెట్టుకున్న నిందితులు నలుగురు, 16.12.2025 తేదీన రాత్రి నడిగడ్డలోని పబ్లిక్ లెట్రిన్‌ల సమీపంలో ఆసిఫ్‌ను చంపాలనే ఉద్దేశ్యంతో అతనిపై దాడి చేసి, చేతులు కాళ్లతో కొట్టి, షేక్ వసీం దుమ్ముగాడు పగిలిన బీర్ సీసా ముక్కతో ఆసిఫ్‌ను పొడిచి రక్త గాయాలు కలుగజేశారు. ఈ కేసులో ముద్దాయిలను అరెస్టు చేసి, వారి వద్ద నుండి రెండు మోటార్ సైకిళ్లు, పగిలిన బీర్ సీసా ముక్కను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ముద్దాయిలను రిమాండ్ నిమిత్తం గౌరవ న్యాయస్థానంలో హాజరుపరచడం జరిగిందని ఒకటవ పట్టణ సీఐ జి.సుధాకర్ రెడ్డి తెలిపారు.

## బొందిమడుగుల పలు అభివృద్ధి కార్యక్రమాలకు హాజరైన పత్తికొండ ఎమ్మెల్యే

### సిపిఐ పార్టీ నాయకులు ఎమ్మెల్యేకు సమస్యలపై వినతిపత్రం



**పత్తికొండ ప్రతినిధి, డిసెంబర్ 17, ( రిపబ్లిక్ న్యూస్)**తుగ్గలి మండలం బొందిమాడుగుల గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన పత్తికొండ ఎమ్మెల్యే శ్యాంబాబు కి బొందిమడుగుల గ్రామస్తులు స్వాగతం పలికారు గ్రామంలో బుధవారం రోజు అభివృద్ధి కార్యక్రమాలకు హాజరైనటువంటి పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాం బాబు కి బొందిమడుగుల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఉల్లి రైతులకు ప్రభుత్వం ప్రకటించిన నష్టపరిహారం రైతుల ఖాతాలో వెయ్యాలి వెంటనే జమ చేయాలని అదేవిధంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం లో భాగంగా పత్తికొండ నుండి డోన్ వరకు బస్సు నడపాలని గ్రామస్తులు తెలిపారు స్కూలుకు కాలేజీకి వెళ్లే విద్యార్థులకు చాలా ఇబ్బందిగా ఉందని ఎమ్మెల్యేకి తెలిపారు, తదితర సమస్యలపై ఎమ్మెల్యే కి వినత పత్రం ఇవ్వడం జరిగినది, ఈ కార్యక్రమంలో టిడిపికి సంబంధించిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు, మరియు సిపిఐ పార్టీకి సంబంధించిన నాయకులు నాగరాజు, గొల్ల మల్లికార్జున, మహబూబ్ బాషా, మాబు వలి, రాముడు, రామచంద్రుడు, ఈశ్వరయ్, హనుమంతు,అంకాలప్ప, లక్ష్మీదేవి, తదితరులు పాల్గొన్నారు





# ఏపీ మోడల్ స్కూల్ కి సీసీ రోడ్డు ప్రారంభం

## విద్యార్థి సంఘాల పోరాట ఫలితంగా మోడల్ స్కూల్ కి సిసి రోడ్డు

**ఓర్వకల్ ప్రతినిధి, డిసెంబర్ 17, ( రిపబ్లిక్ న్యూస్)**

ఓర్వకల్లు స్థానిక మండల కేంద్రంలో ఉన్న ఏపీ మోడల్ స్కూల్ కు బుధవారం రోజు సిసి రోడ్డు ప్రారంభంలో విద్యార్థి సంఘాల నాయకులు వేళ్ళి పరిశీలించడం జరిగింది.అనంతరం రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ (అర్విఎఫ్) రాష్ట్ర ప్రధానకార్యదర్శి రాయలసీమ రవీంద్రనాథ్ మాట్లాడుతు ఎపి మెడల్ స్కూల్ కి సరైన దారి లేక విద్యార్థులు, అటోడ్రైవర్లు, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు అలాగే వర్షం పడితే నడవడానికి కూడా చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు విద్యార్థులు ఈ విషయం పై విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఎన్నో ఉద్యమాలు, పోరాటాలు చేసి అలాగే ప్రభుత్వ అధికారులకు వినతిపత్రాలు ఎన్నో అందజేసినప్పటికీ ఎట్టకేలకు ఈరోజు ఎపి మోడల్ కి సిసి రోడ్డు ప్రారంభం చేయండం చాలా సంతోషంగా ఉందని



తెలిపారు, అంతేకాకుండా ఈ సిసి రోడ్డు ప్రారంభానికి కృషిచేసిన పాణ్యం నియోజకవర్గ పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి కి విద్యార్థుల తరఫున అలాగే విద్యార్థి సంఘాల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. అదెవిధంగా సిసి రోడ్డు పనుల గురించి ఓర్వకల్లు ఇంచార్జ్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ రంగస్వామి ని



కలిసి చర్చించి త్వరగా పూర్తిచేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమం లో నాయకులు ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్ ఫెడరేషన్(ఎపి ఎస్ ఎఫ్ ) రాష్ట్ర నాయకులు నాగసురేంద్ర యాదవ్, ఎల్లయ్య సుబ్బయ్య, నాగరాజులు, తదితరులు పాల్గొన్నారు.

## నన్నూరు బైరెడ్డి కాలనీ ఎస్సీ ఏరియాలో తగ్గులో ఉన్న కరెంటు స్తంభాన్ని తొలగించి నూతన కరెంటు స్తంభాన్ని ఏర్పాటు చేయాలి



**ఓర్వకల్లు ప్రతినిధి, డిసెంబర్ 17, ( రిపబ్లిక్ న్యూస్)** బుధవారం నన్నూరు బైరెడ్డి కాలనీ ఎస్సీ ఏరియా లో ఉన్న కరెంటు స్తంభాన్ని మార్చాలని ఓర్వకల్ కరెంటు ఏఈ ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బి నాగన్న మండల నాయకులు ఎస్ మధుసూదన్ ఆర్ మహేష్ పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కాలనీవాసులు ప్రజలు అనేక సంవత్సరాలుగా కరెంటు స్తంభం తగ్గులో ఉండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు అనేకసార్లు కరెంటు అధికారులకు విన్నవించినా స్పందించలేదని ఇప్పటికైనా తమరు స్పందించి తగ్గులో ఉన్న కరెంటు స్తంభాన్ని తొలగించి నూతన స్తంభాన్ని ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు కరెంటు ఏఈ స్పందించి తక్షణమే గ్రామ లైన్ మెన్ కి ఫోన్ చేసి మాట్లాడి కరెంటు స్తంభాన్ని మాడుస్తామని హామీ ఇచ్చారు

## ఓర్వకల్లులో నైపుణ్యాభివృద్ధి సంస్థ స్థాపన హామీ

### బ్రాహ్మణపల్లిలో పొదుపు మహిళలతో విజయభారతమ్మ సమావేశం





**ఓర్వకల్లు ప్రతినిధి, డిసెంబర్ 17, ( రిపబ్లిక్ న్యూస్)**

ఓర్వకల్లు మండల టిడిపిఅధ్యక్షులు దుగ్గపూటి నాగిరెడ్డి ఆహ్వానంతో విజయభారతమ్మ బ్రాహ్మణపల్లి గ్రామానికి విచ్చేశారు. నాగిరెడ్డి నివాసంలో నిర్వహించిన సమావేశంలో గ్రామ పొదుపు మహిళలతో ఆమె మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఇండస్ట్రియల్ మినిస్టర్ టిజి భరత్ మరియు పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ఆధ్వర్యంలో ఓర్వకల్లు మండలంలో పెద్ద ఎత్తున పరిశ్రమలు రానున్న నేపథ్యంలో, పొదుపు మహిళలు మరియు వారి పిల్లలకు అవసరమైన నైపుణ్యాలు పెంపొందించేలా త్వరలో నైపుణ్యాభివృద్ధి సంస్థను నెలకొల్పుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ రాజశేఖర్, కిరణ్, మన్మధరావు తదితరులు మరియు పొదుపు మహిళలు పాల్గొన్నారు.

## హజ్ యాత్రికులకు కూటమి ప్రభుత్వం గుడ్ న్యూస్

### విజయవాడ నుంచి వెళ్ళేవారందరికీ రూ. లక్ష ఆర్థిక సాయం

### సద్వినియోగం చేసుకోవాలని మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పిలుపు

**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 17,(రిపబ్లిక్ న్యూస్):**విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం నుండి పవిత్రమైన మక్కా హజ్ యాత్ర కు వెళ్లే ప్రయాణికులకు సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అందచేస్తున్న ఆర్థిక చేయూతను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ కోరారు. గన్నవరం ఎయిర్పోర్ట్ నుండి హజ్ కు వెళ్లే వారందరికీ రూ. లక్ష ఆర్థిక సాయం అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని అమరావతి లో బుధవారం విడుదల చేసిన ప్రకటనలో మంత్రి వెల్లడించారు. ఆదాయం తో నిమిత్తం లేకుండా విజయవాడ ఎంబార్కేషన్ నుంచి వెళ్లే యాత్రికులందరికీ మైనారిటీ సంక్షేమ శాఖ రూ.లక్ష సాయం అందిస్తుందన్నారు. ఇతర రాష్ట్రాల ఎంబార్కేషన్ కేంద్రాల నుండి వెళ్లే యాత్రికుల విమాన చార్జీల కంటే ఎక్కువ మొత్తం విజయవాడ నుంచి వెళ్లే వారిపై పడుతున్న భారం తగ్గించేందుకు రూ. లక్ష ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. గన్నవరం విమానాశ్రయం పరిసర జిల్లాల యాత్రికుల సౌకర్యార్థం, ఏపీ రాజధానిగా అమరావతి ప్రాముఖ్యతను మరింత పెంచేందుకు, విజయవాడ నుండి హజ్ కి వెళ్లే యాత్రికులందరికీ ప్రభుత్వం రూ.లక్ష ఆర్థిక సాయం అందిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రం నుండి హజ్ కి వెళ్లే వారంతా విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రాన్ని ఎంచుకుని కూటమి ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయంను సద్వినియోగం చేసుకోవాలని మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పిలుపునిచ్చారు.

## నల్లమలలో పత్తిలారి బోల్తా

**మహానంది, డిసెంబర్17, (రిపబ్లిక్ న్యూస్).** నల్లమల అటవీప్రాంతంలో పత్తి లారీ బోల్తాపడింది. బుధవారం పత్తి లోడుతో గిద్దలూరు నుండి నంద్యాల వైపు వెళ్తున్నలారి అదుపు తప్పి దిగువమెట్ట సుమీపంలో బోల్తా పడినట్లు స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదంలో ఎవరికి ఏమి ప్రాణనష్టం జరగలేదు. పూర్తి సమాచారం తెలియాలసి వుంది.



## కల్లూరు హంద్రీనది పరివాహక ప్రాంత ప్రజలకు ఎమ్మెల్యే భరోసా



**కల్లూరు ప్రతినిధి, డిసెంబర్ 17, ( రిపబ్లిక్ న్యూస్)**

బుధవారం రోజు,కల్లూరు అర్బన్ పరిధిలోని 33వ వార్డు హంద్రీనది పరివాహక ప్రాంతంలో గృహాలకు ఇరిగేషన్ మరియు తహసీల్దార్ ఆఫీసు నుండి వచ్చిన నోటీసులపై స్థానికులు ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డిని కలిసి సమస్య పరిష్కరించాలని కోరారు. ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ఆ ప్రాంత ప్రజలకు భరోసా ఇచ్చి, ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. స్థానికులు ఎమ్మెల్యే నిర్ణయాన్ని ప్రశంసించి, సమస్యత్వరగాపరిష్కారమవుతుందని తెలిపారు.

## లోక్ సభ పిటిషన్ల కమిటీ సమావేశంలో పాల్గొన్న కర్నూలుఎంపీ



**కర్నూలు ప్రతినిధి, డిసెంబర్ 17, ( రిపబ్లిక్ న్యూస్)**

బుధవారం రోజున,లోక్ సభ పిటిషన్ల కమిటీ సమావేశంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు పాల్గొన్నారు.. కమిటీ చైర్మన్ చంద్ర ప్రకాష్ జోషి అధ్యకతన పార్లమెంటులో నిర్వహించిన ఈ సమావేశంలో కమిటీ సభ్యుడైన కర్నూల్ ఎంపీ పాల్గొన్నారు. సమావేశంలో భాగంగా సభకు సమర్పించిన ఫిర్యాదులను పరిశీలించి వాటి పరిష్కారాల కు తీసుకోవాల్సిన చర్యల పై చర్చించారు..

## మహా "నందీ" శ్వరుడికి ప్రదోషకాల అభిషేకం



**మహానంది, డిసెంబర్ 17,(రిపబ్లిక్ న్యూస్):**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానందిలోని మహానందీశ్వర స్వామి గర్భాలయం ఎదురుగా ఉన్న శ్రీ నందీశ్వర స్వామికి మార్గశిర బహుళ త్రయోదశి, మహాప్రదోషం సందర్భంగా బుధవారం ప్రదోష కాలంలో అభిషేక పూజలు వైభవంగా నిర్వహించారు. ఈఓ నల్లకాలువ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు ,ఆలయ ముఖ్య అర్చకులు ముందుగా పీఠార్చన, ద్రవ్య పూజలు చేశారు. నందీశ్వర స్వామికి సుగంధ ద్రవ్యాలతో, పంచామృతం, గంగాజలం, సుగంధ పరిమళ ద్రవ్యాలతో పాటు జలాభిషేకం, పాలాభిషేకం పూజలు జరిపారు. పలు ప్రాంతాలకు చెందిన భక్తులు ఆర్జిత సేవా టికెట్ల ద్వారా నందీశ్వర అభిషేకం పూజల్లో పాల్గొన్నారు. ఆలయానికి వచ్చిన భక్తులు నందీశ్వర అభిషేకం తిలకించి భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు.



# జన సైనికులకు 'గురు' బలం



## జనసేన ఆవిర్భావం నుండి అంటిపెట్టుకున్న అభిమానం

## జన సేనాని ఆశయాలతో జనసేనలోకి గురు బాబు రాజకీయ అరంగేట్రం

- జన సైనికులకు అనునిత్యం అండ దండ
- సింప్లిసిటీతో జనసేన లోని యువతకు ఆదర్శం
- యువతకు పట్టం కట్టనున్న పవన్ కళ్యాణ్
- జిల్లాలో గురు బాబుకు కీలక బాధ్యతలు అప్పగించనున్న అధినేత?





కూటమి ప్రభుత్వంలో భాగంగా ఉన్న జనసేన పార్టీ రాష్ట్రవ్యాప్తంగా పూర్తిస్థాయిలో బలపడడానికి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పూర్తిస్థాయి కసరత్తులు ప్రారంభించారు. 2024 సార్వత్రిక ఎన్నికలలో వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించి కూటమి ప్రభుత్వం ఘన విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. కూటమి ప్రభుత్వంలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆయనకు అప్పగించిన శాఖలను పూర్తిస్థాయిలో అవగాహన చేసుకుని అభివృద్ధి బాటన పట్టించడానికి సుమారుగా 18 నెలల సమయం పట్టింది. ఇకపై పార్టీని కూడా సంస్థాగతంగా బలపరచడానికి రాష్ట్రస్థాయిలో క్రింది స్థాయి నాయకులను పిలిచి మాట్లాడుతూ అభిప్రాయాలు సేకరిస్తున్నారు. రాయలసీమలో జనసేన పార్టీకి అభిమానులు ఎక్కువగా ఉన్న ఈ అభిమానాన్ని రాజకీయంగా మలుచుకోవడంలో జనసేన పార్టీకి రాజకీయ నాయకులు అవసరం ఎంతైనా ఉన్నట్లు అధినేత గుర్తించినట్లు సమాచారం. ప్రజారాజ్యం పార్టీ చేదు అనుభవాలను దృష్టిలో పెట్టుకుని పాత తరం రాజకీయ నాయకులను దూరంగా పెట్టి యువతను ప్రోత్సహించే వ్యూహంతో ముందుకు వెళుతున్నారు. ఈ రాజకీయ వ్యూహంలో భాగంగా నంద్యాల జిల్లాలో పార్టీ ఆవిర్భావం నుండి పవన్ కళ్యాణ్ పై అభిమానంతో మారాసు గురు బాబు సాధారణ జన సైనికుడిగా అహర్నిశలు కష్టపడడంతో కీలక బాధ్యతలు అప్పగించనున్నట్లు తెలుస్తోంది .ఆవిర్భావం నుండి గురు బాబు నంద్యాల పట్టణంలో జనసేన పార్టీలో యువతను ప్రోత్సహిస్తూ వారితో చురుకుగా పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తూ వచ్చాడు. 2024 సార్వత్రిక ఎన్నికలలో నంద్యాలలో కూటమి అభ్యర్థి ఎం ఎం డి ఫరూక్ విజయంలో జనసైనికులను అందరినీ ఒకే తాటిపైకి తీసుకొని వచ్చి గెలుపు కోసం ఎంతో కృషి చేశాడు అనునిత్యం జన సైనికులకు అండదండగా ఉంటూ నంద్యాల పట్టణంలో పార్టీ బలోపేతానికి ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు సాగుతుండడంతో కూటమి నాయకుల ప్రశంసలు అందుకున్నాడు పార్టీ కార్యక్రమాలతో పాటు సేవ కార్యక్రమాలతో ప్రజల మన్ననలను అందుకుంటు తన సింప్లిసిటీతో పట్టణంలో యువతకు ఆదర్శంగా వ్యవహరిస్తుండడం జనసేన పార్టీ దృష్టికి వెళ్ళింది. రాష్ట్ర రాజకీయాల్లో రానున్న కాలంలో యువత పూర్తిస్థాయిలో రాణిస్తే రాష్ట్ర భవిష్యత్తు స్వర్ణమయం అవుతుందని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ భావిస్తున్నారు. జనసేనలో యువతకు పట్టం కట్టాలని వ్యూహంలో భాగంగా జిల్లాలో జనసేన పార్టీలో గురు బాబుకు కీలక బాధ్యతలు అప్పగిస్తున్నట్లు పార్టీ వర్గాలు చర్చించుకుంటున్నాయి. జనసేన పార్టీలో ప్రస్తుతం చురుకుగా ఉన్న వారితో పాటు చాలామందిని గురు బాబు పార్టీలోకి తీసుకొని వచ్చి పట్టణంలో జనసేన బలోపేతానికి ఎంతో కృషి చేశాడు. అందువల్ల పట్టణంలో జన సైనికులు అందరూ జిల్లాలో గురు బాబుకు జనసేన పార్టీలో కీలక పదవి ఇచ్చి పట్టం కడితే మరింత ఉత్సాహంతో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని హర్షం వ్యక్తం చేస్తున్నారు













## ప్రతి బిడ్డకు టీకాలు తప్పనిసరి



**మహానంది, డిసెంబర్17, (రిపబ్లిక్ న్యూస్)** పుట్టిన ప్రతి బిడ్డకు టీకాలు తప్పనిసరి అని ఎంపీ హెచ్ ఈఓ హుస్సేన్ రెడ్డి తెలిపారు. బుధవారం మహానంది మండల పరిధిలోని పుట్టుపల్లి గ్రామంలో చిన్నారులకు టీకాలు వేశారు. టీకాలు వేయించుకోవడం ద్వారా చిన్నారులకు వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎన్ ఎం హేమలత, ఆశావర్కర్ ఆశీర్వాదమ్మ పాల్గొన్నారు.

## మూడేళ్ల చిన్నారిపై పిచ్చి కుక్క దాడి...

### వీధి కుక్కలపై విడతపై మున్సిపాలిటీ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజలు.



**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 17, (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల పట్టణం స్థానిక మూలానపేటలో బుధవారం మూడేళ్ల పిల్లర్ పై పిచ్చికుక్క దాడి చేసి గాయపరిచిన సంఘటన పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. పిల్లాడిని పిచ్చికుక్క మొఖంపై కలవడంతో తీవ్రంగా గాయపడ్డ బాలుడిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నంద్యాల పట్టణంలో కుక్కలు బెడద విపరీతంగా ఉన్న స్థానిక మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ అధికారులు కుక్కలపై దృష్టి సారించకపోవడంతో ప్రజలు కుక్కల పేరు వింటేనే బిమ్మెలెత్తిపోతున్నారు. మున్సిపల్ అధికారులు ఇప్పటికైనా స్పందించి నంద్యాల ప్రజలను కుక్కల వారి నుండి కాపాడాలని పలువురు ప్రజలు కోరుతున్నారు..

## మైనర్ బాలికపై లైంగికదాడి

### ముద్దాయికి ఏడు సంవత్సరాలు జైలు శిక్ష.. 50,000 జరిమాన



**నంద్యాల క్రైం, డిసెంబర్ 17, (రిపబ్లిక్ న్యూస్):** మైనర్ బాలికపై లైగికదాడి చేసిన వ్యక్తికి బుధవారం కోర్టు ఏడు సంవత్సరాలు జైలు శిక్ష, 50,000 జరిమాన విధించడం జరిగింది. వివరాల్లోకి వెళ్తే 25.04.2025వ తేదీన సాయంత్రం నంద్యాల మండలం పరిధిలోని రైతునగరం సమీపంలోని సైజిత్ కాలనీ అవుట్‌ఫీల్డ్స్‌లో సుమారు ఏడు సంవత్సరాల వయస్సు గల మైనర్ బాలికపై లైంగిక దాడి జరిగిన సంఘటన చోటు చేసుకుంది. ఈ ఘటనపై హేమేంద్ర అను వ్యక్తి వ్రాతపూర్వకంగా ఫిర్యాదు చేయగా, అదే రోజు అనగా తేదీ 25.04.2025న నంద్యాల తాలూకా పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ధనమ్మ కేసు నమోదు చేయడమైనది. సదరు కేసును నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ ఎం. జావళి అల్ఫోన్స్ దర్యాప్తు చేపట్టి పోక్సో కోర్టు కర్నూలు నందు చార్జ్ షీట్ దాఖలు చేయడమైనది. సదరు కేసుపై నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ ఎం.జావళి అల్ఫోన్స్ పర్యవేక్షణలో నంద్యాల తాలూకా ఇన్స్పెక్టర్ ఈశ్వరయ్య ఆధ్వర్యంలో హెడ్ కానిస్టేబుల్ సంజీవరాయుడు సాక్షాదారాలను కోర్టుకు సమర్పించగా స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఫోక్సో కోర్టు శ్రీనివాసులు వాదనలు వినిపించగా గౌరవ జిల్లా, సెషన్స్ జడ్జి ఫోక్సో కోర్ట్ రాజేంద్రబాబు విచారణ అనంతరం నేరం రుజువు కావడంతో ముద్దాయికి ఏడు సంవత్సరాల జైలు శిక్ష, 50,000/- రూపాయల జరిమాన, ఒక లక్ష రూపాయలు పరిహారం బాధిత మైనర్ బాలికకు ఇవ్వాలని తీర్పు ఇవ్వడమైనది.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# అధైర్య పడొద్దు.. భవిష్యత్ మనదే..

**గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపు చివరి అంచు వరకు పోరాడిన గులాబీ సైనికులు అధైర్య పడవద్దు అని సూచించిన డి.బి.నాగభూషణం( మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ - జోగిపేట )**

**ఆందోల్ ప్రతినిధి డిసెంబర్ 17( రిపబ్లిక్ న్యూస్ )**
భవిష్యత్తు అంతా మనదే... తెలంగాణ ప్రజల గుండెల్లో గులాబీ జెండాకీ ప్రత్యేక స్థానం, అభిమానం ఉందనడానికి గెలిచిన మన పార్టీ సర్పంచులు, వార్డుసభ్యులే నిదర్శనం అని చెప్పొచ్చు..

తెలంగాణ పరిధిలోని గ్రామపంచాయతీలలో బీఆర్ఎస్ పార్టీకి బలమైన బలగం ఉంది. ప్రజల ఆదరణ పెద్ద ఎత్తున కలిగి ఉంది, అందుకు నిదర్శనమే ఫలితాలు సాధించగలిగాం.

బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు నిరాశ నిస్పృహలకు లోను కావద్దు.

ఎన్నికలంటే గెలుపోటములు సహజం.కానీ ఫలితాల నుంచి విశ్లేషణలతో పాఠం నేర్చుకొని.. మళ్లీ కొత్త పోరాటానికి సిద్ధం కావడం యోధుల లక్షణం. అందుకే గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసి గెలిచిన.. ఓటమి చెందిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు.. పార్టీ కోసం కష్టపడిన నాయకులు, కార్యకర్తలు, సహకరించిన ప్రజలు ఎవరూ కూడా ఆవేదన చెందవద్దు. ఎందుకంటే ఎన్నికలంటే ఎన్నో అంచనాలు ఉంటాయి. అన్నింటిని




అధిగమించి ప్రజల మనసు గెలుచుకోవడం ముఖ్యం. అందుకే బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు అందరూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి వారి అభిమానాలు మరింతగా పొందాల్సిన బాధ్యత మనకు ఉంది.

ముఖ్యంగా పార్టీ పరంగా గెలిచిన సర్పంచులు,వార్డు సభ్యులు ప్రజలు మన పార్టీపై మనపై ఉంచిన విశ్వాసాన్ని వమ్ము చేయకుండా.. గ్రామాల ప్రజలకు శక్తి వంచన లేకుండా సేవ చేయాలి. వారికీ కష్టాల్లో తోడుగా ఉండి.. సమస్యలను పరిష్కరించి.. సంతోషంలో భుజం తట్టి ప్రోత్సహించాల్సిన కర్తవ్యం మనపై ఉంది. అలాగే ఓడిపోయిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆవేదన చెందవద్దు.ప్రజల అభిమానం మరింతగా చూరగొనేందుకు ప్రయత్నం చేయాలి.మనల్ని అభిమానించి గెలుపు అంచు వరకు తీసుకొచ్చిన ప్రజలకు అండగా నిలబడాలి.వారి రుణం తీర్చుకునేందుకు.. పార్టీ పరంగా వారికోసం కొట్లాడాలి. ప్రస్తుతం గ్రామపంచాయతీ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలను పరిశీలిస్తే.. భవిష్యత్తు గులాబీ జెండాదే అన్న వాస్తవం.. అందరికీ అవగతమవుతుంది. ముఖ్యంగా గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచులు,వార్డు సభ్యులకు మద్దతుగా నిలిచి ఓటేసి ఆదరించిన తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

# సాయిబాన్ పేట గ్రామ సర్పంచ్ గా వాసరి మల్లేశం

**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 17 ( రిపబ్లిక్ న్యూస్ )**



ఇటీవల ఆందోల్ మండలంలోని సాయిబాన్ పేట గ్రామంలో ఆదివారం జరిగిన రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా కొనసాగింది. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒకటి గంటల వరకు పోలీస్ ప్రక్రియ సాఫీగా కొనసాగింది. రెండు గంటల నుండి ఓట్ల లెక్కింపు ప్రక్రియ మొదలైంది. ఈ గ్రామంలో ఎన్నికల నామినేషన్ దాటి నుండి ప్రచారం ముగించే వరకు ప్రచార పురం హోరాహోరీగా కొనసాగింది. చివరి ఘట్టం ఎన్నికల కౌంటింగ్ లో ఎవరు గెలుస్తారో అనే భయం పట్టుకుందని చెప్పవచ్చు.. కానీ ఎట్టకేలకు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి శేరి నాగిరెడ్డిపై కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి వాసరి మల్లేశం 92 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా ఓటు వేసి నన్ను గ్రామ సర్పంచ్ గా గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామ ప్రజలు అందించిన ఈ విజయాన్ని గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఆయన అన్నారు.

# భారీ మెజార్టీతో బి ఆర్ ఎస్ అభ్యర్థి పడమటి రమేష్ ఘనవిజయం


**ఆందోల్ ప్రతినిధి డిసెంబర్ 17( రిపబ్లిక్ న్యూస్)**



గ్రామపంచాయతీ ఎన్నికల సమరపోరులో హస్తం పార్టీ హవా కొనసాగిన 14వ తేదీ ఆదివారం జరిగిన రెండో విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ కౌంటింగ్ ప్రక్రియలో ఆందోల్ నియోజకవర్గం పుల్కల్ మండలం ముధుమాణిక్యం గ్రామంలో సర్పంచ్ పదవి కోసం ఆయా పార్టీల నుండి హేమాహేమీలు పోటీపడ్డారు. కానీ అభివృద్ధి చేసిన వాడికి ఫలితం తప్పదు అనే మాట ఇక్కడ నిజమైందని చెప్పుకోవచ్చు..! ఈ పంచాయతీ ఎన్నికల నామినేషన్ నాటి నుండి ప్రచారం ముగిసే వరకు పోటాపోటీగా నువ్వా నేనా అన్నట్టుగా ప్రచారం జోరుగా కొనసాగింది. చివరి గడ్డం ఎన్నికల ప్రక్రియ కౌంటింగ్ లో మాత్రం ప్రత్యర్థి అభ్యర్థులపై 484 ఓట్ల మెజార్టీతో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పడమటి రమేష్ ఘనవిజయం సాధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేను చేసిన సేవ కార్యక్రమాలు మంచితనంతోనే నా గ్రామ ప్రజలు నన్ను గెలిపించుకున్నారన్నారు. నన్ను ఇంతటి మెజార్టీతో గెలిపించిన గ్రామ ప్రజలకు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు నుండి రావాల్సిన నిధులను మంత్రితో పాటు సంబంధిత అధికారులతో మాట్లాడి ఒప్పించి గ్రామ అభివృద్ధికి పాటుపడతానని.. బుధుమాణిక్యం గ్రామాన్ని ఒక ఆదర్శవంత గ్రామంగా తీర్చిదిద్దుతానని ప్రజలు నాపై నమ్మకం ఉంచి గెలిపించిన ఆ రుణాన్ని తీర్చుకుంటానన్నారు.

# నేరేడు గుంట గ్రామంలో కాంగ్రెస్కు దిమ్మతిరిగే షాక్.

**-శ్రీమంతుడిలా వచ్చి అధికారంలో ఉన్న కాంగ్రెస్కు ఎదురుదెబ్బ. -50 ఏళ్ల కాంగ్రెస్ కంచుకోటను బద్దలు కొట్టిన ధీరుడు.**
**-బిఆర్ఎస్ అభ్యర్థి బొగ్గు సాయి కిరణ్ యాదవ్ విజయం**




**ఆందోల్ డిసెంబర్ 17( రిపబ్లిక్ న్యూస్ )**
అందోల్ నియోజకవర్గం అందోల్ మండలంలో ఉన్న నేరెడి గుంట గ్రామంలో 50 ఏళ్ల కాంగ్రెస్ కంచుకోటను బద్దలు కొట్టి బిఆర్ఎస్ జెండాను నేరేడు గుంట గ్రామంలో ఎగరవేశాడు. అంటే మంత్రి దత్తత గ్రామంగా ఉన్న నేరేడు గుంట బిఆర్ఎస్ అభ్యర్థి ఒగ్గు సాయికిరణ్ యాదవ్ కాంగ్రెస్ పైన 586 మెజార్టీతో గెలుపొందారు. అంటే ఎక్కడ చూసినా కాంగ్రెస్ పార్టీకి ఎదురుచూక్కే ఎందురు దెబ్బ,కాంగ్రెస్ ప్రవేశపెట్టిన పథకాలు ప్రజల్లోకి అమలు కాకపోవడంతో కాంగ్రెస్కు ఎదురు దెబ్బ తగిలిందని అక్కడ ప్రజలు అంటున్నారు. రాబోయే రోజులలో ఎంపీటీసీ జెడ్పిటిసి కూడా బిఆర్ఎస్ పార్టీ దక్కించుకుంటుందని కెసిఆర్ పథకాలే ముందుకు తీసుకెళ్తామని ఒగ్గు సాయికుమార్ యాదవ్ అన్నారు.
నన్ను నమ్మి గ్రామ సర్పంచిగా గెలిపించిన గ్రామ ప్రజలకు నన్ను ఆశీర్వదించి గెలిపించిన మక్తగూడెం నేరేడుగుంట గ్రామ ప్రజలందరికీ రుణపడి ఉంటానని బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి ఒగ్గు సాయికుమార్ యాదవ్ అన్నారు.



# చందంపేట సర్పంచ్ గా.. బి ఆర్ ఎస్ అభ్యర్థి మధునాల చంద్రకళ



**ఆందోల్ ప్రతినిధి డిసెంబర్ 17( రిపబ్లిక్ న్యూస్)** రెండో విడత పంచాయతీ ఎన్నికల కౌంటింగ్ లో కొనసాగుతోంది. ఆదివారం (డిసెంబర్ 14) మధ్యాహ్నం ఒంటి గంటకు పోలింగ్ ముగియగా.. 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు మొదలైంది. మొదట బ్యాలెట్ ఓట్లు లెక్కించిన అధికారులు.. ఆ తర్వాత వార్డు మెంబర్ల ఓట్లు, సర్పంచి ఓట్లను లెక్కించి.. వెంటనే ఫలితాలను ప్రకటించారు. సెకండ్ ఫేజ్ లో కూడా అధికార పార్టీ హస్తం హవా కొనసాగింది మెజారిటీ గ్రామాల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు విజయం విజయ దుందుభి మోగించారు. ఆందోల్ మండలం చందంపేట గ్రామపంచాయతీ పరిధిలో జరిగిన రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోరులో కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థిపై పై.. బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన మధునాల చంద్రకళ విజయం సాధించి జంగంపేట గ్రామపంచాయతీపై కాంగ్రెస్ జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మధునాల చంద్రకళ మాట్లాడుతూ.. నన్ను నా మంచితనాన్ని నమ్మి నా గ్రామ ప్రజలు ఓటు వేసి నన్ను గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తూ వారికి రుణపడి ఉంటానని అన్నారు. ఈ ఐదేళ్ల పాలనలో మన గ్రామ పంచాయతీ అభివృద్ధికి నా వంతు సహాయంగా ఎల్లవేళలా ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యం అన్నారు.

# తెలంగాణ లో మొక్కజొన్న కొనుగోలులో రైతులకు మొండి చేయి చూపిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి

**-సర్కార్ మక్కల కొనుగోలు పూర్తయి రెండు నెలలు గడుస్తున్న రైతుల ఖాతాలలో జమ చేయని మొక్కజొన్న డబ్బులు**
**-రాయికల్ పట్టణ బిజెపి శాఖ అధ్యక్షులు కురుమ మల్లారెడ్డి ఆరోపణ**

**రాయికల్ పట్టణం డిసెంబర్17,( రిపబ్లిక్ న్యూస్)**
మొక్కజొన్నలు కొనుగోలు పూర్తి చేసి ఇంతవరకు రైతుల ఖాతాలో డబ్బులు ఎందుకు జమ చేయలేరని రాయికల్ పట్టణం బిజెపి అధ్యక్షులు కురుమ మల్లారెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాయికల్ పట్టణ శాఖ అధ్యక్షులు కురుమ మల్లారెడ్డి మాట్లాడుతూ రైతులకు చేదోడుగా ఉంటున్నానని చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి సర్కార్ మక్కల కొనుగోలు కేంద్రాన్ని దళారులకు అప్పజెప్పి కమీషన్లు పొందుతున్న కాంగ్రెస్ నాయకులు మంత్రులు ఇప్పటివరకు క్వింటాలు



వెంబడి ఎంఎస్పిదరకంటే అధికంగా దళారులకు కట్టబెడుతూ హమాలి ఖర్చులు 35 నుంచి 40 ఉండగా క్వింటాల్ వెంబడి 60 రూపాయలు వసూలు చేస్తున్న రాయికల్ ఏఎంసి కాంట్రాక్టర్ దళారీ మల్లికార్జున్ పై వెంటనే చర్యలు తీసుకోవాలి వెంటనే రైతుల ఖాతాలోపల డబ్బులు జమా చేయాలనీ మల్లికార్జునకు అప్పచెప్పిన మంత్రులు వారి కమిషన్లకు కక్కుర్తి పడి చేసిన వ్యవస్థ లోపల రైతులకు న్యాయం చేసి ఎక్కువగా వసూలు చేసిన పైసలు రైతుల ఖాతాలోపల జమచేసి వెంటనే మొక్కజొన్న పండించిన రైతులకు న్యాయం చేసి ప్రభుత్వం కాంగ్రెస్ అధికార ప్రతినిధులు నాయకులు వెంటనే ధాన్యం పండించిన రైతులకు న్యాయం చేసి రైతుల ఖాతాలోపల మక్కజొన్న రూపాయలు రైతులకు వెంటనే వారి ఖాతాలో జమ చేయాలని భారతీయ జనతా పార్టీ రాయికల్ పట్టణ అధ్యక్షులు కుర్మ మల్లారెడ్డి డిమాండ్ చేసారు ఇందులో భాగంగా ఒకవేళ రైతులకు డబ్బులు జమా చేయని యెడల తీవ్ర ఉద్యమం రైతులతో చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం

# జోగిపేట నుండి శబరి యాత్ర బయలుదేరిన స్వాములు, భక్తులు

**అందోల్ ప్రతినిధి డిసెంబర్17( రిపబ్లిక్ న్యూస్)**
కార్తీక మాస పర్వదినాన్ని పురస్కరించుకొని అయ్యప్ప భక్తులు ఈ పవిత్రమైన రోజుల్లో అయ్యప్ప స్వామి దీక్షకి పూనుకుంటారు. ఒంటిపై నల్ల బట్టలు ధరించి కటోరమైన దీక్ష చేపడతారు.నాటినుండి 41 రోజులపాటు నియమనిష్టలతో ఒక్కపూట బిక్షతో వారి దీక్షను కొనసాగిస్తారు. ఉదయం సాయంత్రం సన్నిధానంలో ఏర్పాటుచేసిన అయ్యప్ప స్వామికి నిత్యం వివిధ రకాల పూల అలంకరణలతో పూజిస్తారు. 41 రోజులు దీక్ష పూర్తయిన అనంతరం కేరళ రాష్ట్రంలోని శబరిమలైలో కొలువు దీరిన అయ్యప్ప స్వామి వద్దకు ఇరుముడి కట్టుకొని శబరిమల యాత్ర కు బయలుదేరుతారు. జోగిపేట పట్టణంలో



అయ్యప్ప దీక్ష చేస్తున్న స్వాములలో బుధవారం ఇక్కడ కొలువుదీరిన అయ్యప్ప స్వామి భక్తులలో ఎనిమిది మంది అయ్యప్ప స్వాములు జోగుపేట అయ్యప్ప దేవాలయంలో ఇరుముడి కట్టుకొని శబరి యాత్ర ప్రయాణమయ్యారు. పట్టణం నుండి 8 మంది అయ్యప్ప భక్తులు, స్వాములతో పాటు ఐదు మంది సివిల్ స్వాములు సైతం అయ్యప్ప స్వామిని దర్శించుకునేందుకు బయలుదేరారు. వెళ్తున్న క్రమంలో గణేష్ గడ్డ వద్ద గణనాధునికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి వారి యాత్ర సురక్షితంగా కొనసాగించాలని స్వామివారి ఆశీస్సులు తీసుకొని బయలుదేరారు.



# జగన్నాథ్పూర్ ఉపసర్పంచ్ 8వార్డ్ మెంబర్లు జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను కలిసి పూలగుచ్చమిచ్చారు




**రాయికల్ పట్టణం డిసెంబర్ 17, ( రిపబ్లిక్ న్యూస్ )** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం జగన్నాథ్పూర్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో 8మంది వార్డు మెంబర్లు ఏకగ్రీవంగా ఎన్నికై కుర్ర మల్లయ్యను ఉప సర్పంచ్ గా ఎన్ను కున్నారు ఈ సందర్భంగా జగిత్యాల మ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ను జగిత్యాల్ క్యాంప్ కార్యాలయంలో కలసిన జగనాథ్ పూర్ ఉప సర్పంచ్ కుర్ర మల్లయ్య మరియు 8మంది వార్డు సభ్యులు వీరు అందరు ఏకగ్రీవంగా ఏనుకోబడ్డారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తానని మీరందరు గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన కోరారు

రిపబ్లిక్



# అల్మాయిపేటలో.. ఘనంగా రవిశంకర్ కుమార్తె జన్మదిన వేడుక సంబరం







**ఆందోల్ ప్రతినిధి డిసెంబర్ 17( రిపబ్లిక్ న్యూస్)**
సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలం ఆల్మయి పేట్ గ్రామంలో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచార హోరుతో పాటు ఫలితాలు కౌంటింగ్ ల కోసం ఎంతో కృషి చేశారు. కానీ గ్రామ ప్రజలు మాత్రం కాంగ్రెస్ వైపు మొగ్గు చూపారు.. ఓటమి విద్యానికే గెలుపు అని భావించిన టిబిఆర్ఎస్ అభ్యర్థి రవిశంకర్ అవేవీ పెట్టుకోకుండా సాధారణంగా అందరితో కలుపుకోవాలి గా ఉంటూ ఏ సమస్య ఉన్న తీర్చడానికి నేనున్న అని భరోసా కల్పిస్తున్నారు. బుధవారం తన కుమార్తె "దెబోరా" పుట్టినరోజు సందర్భంగా గ్రామంలో స్వగృహం వద్ద కేక్ కట్ చేసి తన ముద్దుల కూతురు కి కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యకర్తలు, అభిమానులు టపాసులు మోత మోగించారు. ఆ భగవంతుడి తో పాటు గ్రామ ప్రజల అందరి ఆశీస్సులతో నా కుమార్తె నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో జీవించాలని గ్రామస్తులుగారు ఆయన కోరారు.

# పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు

**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య**



**సంగారెడ్డి, డిసెంబర్ 17 :( రిపబ్లిక్ న్యూస్)**జిల్లాలో నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా పూర్తవ్వడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఎన్నికల నిర్వహణలో భాగంగా అంకితభావంతో పనిచేసిన రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, పోలింగ్ అధికారులు, ఇతర ఎన్నికల సిబ్బంది, పోలీస్ శాఖ, రవాణా శాఖ, విద్యుత్ శాఖ, వైద్య ఆరోగ్య శాఖతో పాటు ఇతర సంబంధిత శాఖల అధికారుల సహకారం అభినందనీయమని తెలిపారు.అలాగే ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా సహకరించిన అభ్యర్థులు, మీడియా ప్రతినిధులకు శాంతియుతంగా ఓటు హక్కు వినియోగించుకున్న ఓటర్లకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.ప్రజాస్వామ్య పండుగగా నిలిచిన గ్రామ పంచాయతీ ఎన్నికలను విజయవంతంగా పూర్తిచేయడంలో అందరి సహకారం కీలకమైందని కలెక్టర్ పేర్కొన్నారు.

# జగిత్యాల్ కొత్త పేట్ నైట్ హాల్ట్ బస్సును కొత్త సర్పంచులకు కానుకగా జనవరి 1 నుండి ప్రారంభం

**-మాజీ మంత్రి జీవన్ రెడ్డి**



**రాయికల్ పట్టణం డిసెంబర్ 17, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మూట పెల్లి గ్రామ సర్పంచ్ సంగం కీర్తన రమేష్ కొత్త కార్యవర్గం మర్యాదపూర్వకంగా జగిత్యాల ఇందిరా భవన్లో కలిసిన మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి నీ వారి నివాసంలో కలిసిన మూటపల్లి గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గన్ని అభినంధించి అన్ని విధాల మీ గ్రామాభివృద్ధికి సహకరిస్తానని గ్రామంలో సమస్యలన్నీ వివరించండి వాటి కొరకు ప్రయత్నిస్తానని ఈ సందర్భంగా ఆయన అన్నారు ఈ సందర్భంగా మూట పెల్లి గ్రామ ప్రజలకు కావాల్సింది మొట్ట మొదలు గతంలో నడిసిన జగిత్యాల్ రాయికల్ కొత్తపేట బస్సును నైట్‌హాల్ట్ బస్ పునరుద్ధరణ గురించి జీవన్ రెడ్డి కి తెలపగా వెంటనే జగిత్యాల ఆర్టిసీ డిఎంకు ఫోన్ చేసి జగిత్యాల్ రాయికల్ కొత్తపేట్ బస్సు పునరుద్ధరించాలని కోరగా ఆర్టీసీ డిఎం జనవరి 1 నుండి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ నైట్ హాల్ట్ బస్సును కొత్త సర్పంచులకు కానుకగా నడిపిస్తానని డిఎం హామీ ఇచ్చిందని జీవన్ రెడ్డి తెలిపారు

## ధర్మాజీపేట గ్రామ సర్పంచ్ గా వాకిటి గంగారెడ్డి ఎన్నిక

# సత్కారించిన మెండే నిఖిల్

**-ఒడ్డేలింగాపుర్ మండల కేంద్రం ఏర్పాటు చేయాలి వాకిటి గ%శీ%గారెడ్డి డిమాండ్**



**రాయికల్ పట్టణం డిసెంబర్ 17,( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ధర్మాజీపేట గ్రామ సర్పంచ్ గా గంగారెడ్డి గెలుపొందారు ధర్మపేట గ్రామంలో ఒకవై 70 ఓటర్లు ఉండగా 811 ఓట్లు పోలియ్యాయి అందులో వాకిటి గంగారెడ్డికి 240 ఓటు ఓటు రాగా తన సమీప అభ్యర్థి బొడ్డుపల్లి శేఖర్ కు 228 ఓట్లు వచ్చాయి శేఖర్ పై 13 ఓట్ల మెజార్టీతో వాకిటి గంగారెడ్డి గెలుపొందారు ఉపసర్పంచ్ గా కాయతి సంజీవ్ ఎన్నుకున్నారు వార్డ్ మెంబర్లుగా నేరెళ్ల అరవింద మేకల నారాయణ మేకల నరేష్ ఎదుల ప్రసాద్ అలివేని నరేందర్ కాయితీ సంజీవులుఎన్నికయ్యారు ఈ సందర్భంగా గంగారెడ్డి మాట్లాడుతూ ధర్మాజీపేట గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని నాకు సహకరించిన ధర్మాజి పేట్ గ్రామస్తులకు కృతజ్ఞతలుతెలుపుతున్నాను అలాగే మండల కేంద్రమైన రాయికల్ దూరంగా ఉ%శీ%ది కాబట్టి ఒడ్డేలింగాపూర్ ను మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు వాకిటి గంగారెడ్డి గెలుపు పట్ల మెండే నిఖిల్ మె%శీ%డే గీతక్క సోనీ నిఖిత గట్టు లక్ష్మినర్సయ్య గట్టు నరోత్తమ్ సురకంటిరాజ రెడ్డి మూడపల్లి బక్కన్న బలుసు రంజిత్ చిరంజీవి పరశు రాం లక్కం వినయ్ తిరుపతి పలికా బ్రహ్మయ్య నూకల మల్లేశం పలిక రమేష్ కుర్ర గంగారెడ్డి మేకల నరేష్ నేరెళ్ల అరవింద్ అంజి భూక్యా మున్న నిమ్మల తిరుపతి తదితరులు అభినందనలు తెలిపారు

# కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పై విరుచుకుపడ్డ జగిత్యాల కాంగ్రెస్

**-కోరుట్ల ఎమ్మెల్యే ఒక రాస్కెల్ అని టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఒక రాస్కెలని**

**-జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వర్గం నేతలు ఆరోపణ**



**రాయికల్ పట్టణం డిసెంబర్17,( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరులా సమావేశంలో రాయికల్ మండల అధ్యక్షులు రవీందర్ రావు మాట్లాడుతూ జగిత్యాల ఎమ్మెల్యే
నియోజకవర్గ పనులు కావాలంటే ఉన్నతాధికారులు మంత్రులతో మాట్లాడి తరచూ ప్రతిపాదనలు తీసుకెళ్లి కలిస్తే పనులు అవుతాయని అసెంబ్లీలో మాట్లాడితే కాదు ఈ విషయాన్ని గ్రహించాలి
మొదటి సారి ఎమ్మెల్యేఅయ్యావు కదా కాస్త అవగాహన పెంచుకో సంజయ్
కోరుట్ల ఎమ్మెల్యే మెడికల్ కళాశాల సందర్శించి అబద్ధాలు మాట్లాడి 80 శాతం పనులు టిఆర్ఎస్ ప్రభుత్వంలో పూర్తి అయ్యాయని 20 శాతం పనులు చేయలేక పోతున్నారని
అన్నందుకే జగిత్యాల శాసనసభ్యులు అన్ని ఆధారాలతో గత ప్రభుత్వంలో 60 కోట్ల పనులకు 14 కోట్లు మంజూరు అయితే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 40 కోట్ల నిధులు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కృషితో మంజూరయ్యాయని,63 కోట్ల తో పనులు శరవేగంగా జరుగుతున్నాయని,204 కోట్ల ఆసుపత్రి మంజూరు చేయటం జరిగింది అని మీడియా ద్వారా తెలిపారని కోరుట్ల ఎమ్మెల్యే తండ్రి జిల్లా అధ్యక్షులు కూడా ఒక కాంట్రాక్టర్ అని వారికి అన్నీ తెలిసు అని వారిని అడిగి తెలుసుకోవాలని జగిత్యాల ఎమ్మెల్యే సోదర భావన తో మర్యాదపూర్వకంగా సూచించారని కానీ కోరుట్ల ఎమ్మెల్యే తప్పుగా అర్థం చేసుకొని ఇష్టారీతిన మాట్లాడడం తగదు వారి మాటలు ఖండిస్తున్నాం అన్నారు
తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున నడుస్తున్న సందర్భంలో వైఎస్ఆర్ పక్షానచేరి క్రాస్ ఓట్ వేసిన విద్యాసాగర్ రావు కెసిఆర్ సస్పెండ్ చేసిన విషయం అందరికీ తెలిసిందేనని ఇప్పుడు కేసీఆర్ అది ఇచ్చారు కేసీఆర్ ఇది ఇచ్చారు. కేసీఆర్ దేవుడు అని మాట్లాడడం విడ్డూరంగా ఉంది అని వారి చరిత్ర అందరికీ తెలుసు అని మరిచిపోతున్నారు
నడుమంత్రపు సిరి వచ్చాక అహంకారంతో కోరుట్ల ఎమ్మెల్యే మాట్లాడుతున్నారు. వచ్చే ఎన్నికల్లో కోరుట్లలో గెలిచి చూపించు మీ నియోజకవర్గం లో మీ గ్రామాల పేర్లే మీకు తెలియదు.
జగిత్యాల నియోజకవర్గం లో అత్యధిక సర్పంచ్ స్థానాలు జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ బలపరిచిన దాదాపు 70 మంది అభ్యర్థులు గెలుపొందారు
జగిత్యాల ,కోరుట్ల నియోజకవర్గం లో జిల్లా పార్టీ అధ్యక్షులుగా ఉండి మండలానికి కనీసం ఒక్క సర్పంచ్ అభ్యర్థి నైనా గెలిపించుకునే ముఖం లేదు గాని జగిత్యాలలో ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలుస్తానని విర్రవీగడం వారి అహంకారానికి నిదర్శనం
జగిత్యాల ఎమ్మెల్యే వియ్యంకులు గత 40 ఏళ్లుగా కాంట్రాక్టర్ అని వారి పరిచయాలతో జగిత్యాలలో 4,500 నిర్మించి నిరుపేదల సొంతింటి కల సహకారం చేశారని గతంలో కాంట్రాక్టర్ గా ఉండి ఎమ్మెల్యేగా గెలిచి కోరుట్లలో కనీసం కెసిఆర్ మంజూరు చేసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఎందుకు పూర్తి చేయలేదు పేదల సొంతింటి కల సాకారం చేయడంపై ఇంత నిర్లక్ష్యం ఎందుకు సమాధానం చెప్పాలి
చదువు సంస్కారం లేదా నీకు...
అరవింద్ ఇమేజ్ మీద గెలిచిన నువ్వా మాట్లాడేది
అరవింద్ లేకుంటే జువ్వాడి ఎమ్మెల్యే అయ్యేవారు
జగిత్యాల లో మండలానికి ఒక సర్పంచ్ కూడా గెలవలేదు
జగిత్యాల లో కౌన్సిలర్ గా కూడా గెలిచే దమ్ము లేదు ఇక్కడ ఎమ్మెల్యేగా గెలుస్తావా
అభివృద్ధి కీ నిరంతరం కృషి చేస్తున్న మా ఎమ్మెల్యే పై అనుచిత వాక్యాలు చేయటం చాలా బాధాకరం దురదృష్టకరం సరైంది కాదు
రాజకీయ పరిపక్వత లేకుండా మాట్లాడుతున్నావు
వైస్సార్ హయాం లో తిరుమల ఇంజనీరింగ్ కాలేజ్ హైదరాబాద్ కి తరలించి కోరుట్ల ప్రజలను మోసం చేశావు
పూడూరు ఖాదీ స్థలాలు అమ్మిన నిన్ను మీ నాన్నను రాస్కెల్ అనాలి
ఎమ్మెల్సీ ఎన్నికలో క్రాస్ ఓటింగ్ కి పాల్పడ్డ మీ నాన్నను రాస్కెల్ అనాలి
మీ నియోజకవర్గానికి ఏమి అభివృద్ధి చేయని మీరు యూస్ లెస్ ఫెలో
జగిత్యాల కు 15 పల్లె దవాఖాన లు తీసుకువచ్చిన ఘనత మా ఎమ్మెల్యేది..కోరుట్ల కు ఎన్ని పల్లె దవాఖానాలు తెచ్చారు చెప్పాలి.
జగిత్యాల ఎమ్మెల్యే విమర్శించడం మీ పతనానికి నాంది
విద్య వైద్యం లో పోటీ పడు అంతేకాని సోషల్ మీడియా క్రేజ్ కోసం
తండ్రి వారసత్వంగా రాజకీయాల్లోకి వచ్చిన నువ్వు అహంకారం తో మాట్లాడుతున్నావు
ఇంకోసారి మాట్లాడితే జగిత్యాలలో తిరగనియ్యకుండా చేస్తాం ఖబడ్దార్ బిడ్డ
ఈ కార్యక్రమంలో జగిత్యాల నియోజకవర్గ సీనియర్ నాయకులు రవీందర్ రావు కోల శ్రీనివాస్ బాల ముకుందం నక్కల రవీందర్ రెడ్డి అడువల లక్ష్మణ్ సొల్లు సురేందర్ దుమాల రాజ్ కుమార్ గోడిసెల గంగాధర్ మర్రిపెల్లి శ్రీనివాస్ గౌడ్ ఆరుముల్ల పవన్
ప్రవీణ్ రావు ఆత్రం బీర్ సాబ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల్ పెన్షనర్ భవన్ అదనపు గదిని ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**రాయికల్ పట్టణం డిసెంబర్ 17, ( రిపబ్లిక్ న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జగిత్యాల జిల్లా పెన్షనర్స్ భవన్ లో అదనపు గది మరియు నూతనంగా ఏర్పాటు చేసిన లిఫ్ట్ ను ప్రారంభోత్సవం చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అనంతరం పెన్షనర్స్ డే వేడుకల సందర్భంగా జగిత్యాల పట్టణ స్ వి ల్ ర్ గార్డెన్స్ లో పెన్షనర్స్ ను సత్కరించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్
ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కరబుజ రవీందర్,జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ కుమార్,కోశాధికారి గుండెటి గంగాధర్,నాయకులు బద్దం జగన్ మోహన్ రెడ్డి దుమాల రాజ్ కుమార్ శ్రీనివాస్ ప్రభాత్ సింగ్ ఠాగూర్ ప్రవీణ్ రావు జిల్లా అర్బన్ యూనిట్ సభ్యులు,కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దొంగ మల్లన్న మల్లికార్జున స్వామిని దర్శించుకున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**రాయికల్ పట్టణం డిసెంబర్17,( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా, గొల్లపెల్లి మండలం, మల్లన్నపేట గ్రామం శ్రీ మల్లిఖార్జున స్వామి దేవాలయము దొంగ మల్లన్న షష్టి ఏడు వారాల జాతర ఉత్సవాల లో సందర్భంగా సుమారుగా 20 వేల మంది భక్తులు బోనాలు తీసి మొక్కులు చెల్లించుకున్నారు మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు వివిధ సేవా టికెట్ల ద్వారా రూ లు: 54,620-00 ఆదాయం వచ్చినది ఫౌండర్ ట్రస్టీ కొండూరి శాంతయ్య తెలిపారు
ఈ కార్యక్రమం లో ఈఓ ముద్దం విక్రమ్, పూజారి రాజేందర్, సీ ఐ లు: ఎ. రా%శీ% నర్సింహా రెడ్డి, స్ ఐ ఎం కృష్ణ సాగర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, పంచాయతీ రాజ్ శాఖ, వైద్య సిబ్బంది, అగ్ని మాపక సిబ్బంది, విద్యుత్ శాఖ, దేవాదాయ శాఖ సిబ్బంది: పెడివెల్లి నర్సయ్య, రాజేందర్, గంగాధర్, గంగాధర్, శివ కేశవ్, రవీందర్ మరియు గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

# పైతర బి ఆర్ ఎస్ అభ్యర్థి యాబన్నగారి రవి తేజ ఘనవిజయం

**మెదక్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 17( రిపబ్లిక్ న్యూస్)**
గ్రామపంచాయతీ ఎన్నికల సమరపోరులో హస్తం పార్టీ హవా కొనసాగిన 17వ తేదీబుధవారం జరిగిన మూడవ విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ కౌంటింగ్ ప్రక్రియలో మెదక్ జిల్లా కొల్చారం మండలం కొల్చారం మండలం పైతర గ్రామం సర్పంచ్ పదవి కోసం ఆయా పార్టీల నుండి హేమాహేమీలు పోటీపడ్డారు. కానీ అభివృద్ధి చేసిన వాడికి ఫలితం తప్పదు అనే మాట ఇక్కడ నిజమైందని చెప్పుకోవచ్చు..! ఈ పంచాయతీ ఎన్నికల నామినేషన్ నాటి నుండి ప్రచారం ముగిసే వరకు పోటాపోటీగా నువ్వా నేనా అన్నట్టుగా ప్రచారం జోరుగా కొనసాగింది. చివరి గడ్డం ఎన్నికల ప్రక్రియ కౌంటింగ్ లో మాత్రం ప్రత్యర్థి అభ్యర్థులపై బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి యాబన్నగారి రవితేజ ఘనవిజయం సాధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేను చేసిన సేవ కార్యక్రమాలు మంచితనంతోనే నా గ్రామ ప్రజలు నన్ను గెలిపించుకున్నారన్నారు. నన్ను గెలిపించిన గ్రామ ప్రజలకు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు నుండి రావాల్సిన నిధులను మంత్రితో పాటు సంబంధిత అధికారులతో మాట్లాడి ఒప్పించి గ్రామ అభివృద్ధికి పాటుపడతానని. పైతర గ్రామాన్ని ఒక ఆదర్శవంత గ్రామంగా తీర్చిదిద్దుతానని ప్రజలు నాపై నమ్మకం ఉంచి గెలిపించిన ఆ రుణాన్ని తీర్చుకుంటానన్నారు.



# జిల్లా సాధనకై విద్యార్థుల భారీ ర్యాలీ మానవహారం

## జాతీయ నాయకుల వేషధారణలో వినూత్న నిరసన.








**ఓబులవారిపల్లి డిసెంబర్ 17 రిపబ్లిక్ న్యూస్.**

రాజంపేటను అన్నమయ్య జిల్లా కేంద్రముగా ప్రకటించాలని ఓబులవారిపల్లి మండలంలోని పలుస్కూల విద్యార్థులు ఏకమై జిల్లా సాధన కొరకు బుధవారం భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది, రాష్ట్ర ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు జనసేన పార్టీ శాసనసభ్యులు అరవ శ్రీధర్ విద్యార్థులతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు అనంతరం విద్యార్థులు మానవహారంగా ఏర్పడి నిరసన తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆరవ శ్రీధర్ కూడా పాల్గొనడం జరిగింది . ఆయనతోపాటు జనసేన రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేందర్ బిజెపి మండల కన్వీనర్ ముక్క సాయి వికాస్ రెడ్డి ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు జిల్లా సాధనకై సంఘీభావం తెలియజేశారు రాజంపేట జిల్లా సాధన కమిటీ మరియు జేఏసీ మరియు మక్కా హై స్కూల్ రాజశేఖర్,విక్టరీ హైస్కూల్ నరసింహారెడ్డి,శ్రీవాణి హై స్కూల్ సత్యకుమార్ , రిషి హై స్కూల్ యువరాజు , శ్రీ వెంకటేశ్వర విద్యానికేతన్ టీ యువరాజు , కోట మహాదేవయ్య స్కూల్ల విద్యార్థులురాజంపేట ను జిల్లాగ ప్రకటించాలని డిమాండ్ బుధవారం ఓబులవారిపల్లిలో చేపట్టగా, ప్రజల్లో విశేష స్పందన లభించింది.నిరసనలో భాగంగా పిల్లలు మానవహారంగా నిలబడి రాజంపేట జిల్లా అవసరాన్ని చాటిచెప్పారు. కొందరు విద్యార్థులు డా. బి.ఆర్. అంబేద్కర్, ఝాన్సీ లక్ష్మీబాయి, భారతమాత, అన్నమాచార్యుల భగత్ సింగ్ వేషధారణలో పాల్గొని వినూత్నంగ నిరసన తెలియజేశారు అనంతరం ర్యాలీగా మండల తాసిల్దార్ కార్యాలయం వరకు వెళ్లి తాసిల్దారు యామిని రెడ్డికి రాజంపేటను జిల్లా కేంద్రంగ ప్రకటించాలని ఎమ్మెల్యే వినతి పత్రం ఆమెకు అందజేశారు ఈ ర్యాలీలో విద్యార్థులతో పాటు స్థానిక ప్రజలు కూటమి నాయకులు కార్యకర్తలు స్కూల్లో యాజమాన్యం పాల్గొని జిల్లా సాధన కమిటీ జే ఎ సి కి సంఘీభావంగా నిలిచారు

# పెన్షన్ స్ఫూర్తి దాత డి.ఎస్. నకారా గారికి జోహార్



**అనంతపురం క్లాక్ టవర్, డిసెంబర్ 17, (రిపబ్లిక్ న్యూస్):**
కోట్లాదిమంది ప్రభుత్వ ఉద్యోగులకు మెరుగైన పెన్షన్లు సౌకర్యం రావడానికి కారకులైన డిఎస్ నకారకు జాతీయ పెన్షనర్స్ దినోత్సవ సందర్భంగా స్థానిక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పెన్షనర్స్ సంఘం ఆధ్వర్యంలో జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు ఎం.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పెన్షన్ యజమాని దయాదాక్షిణ్యాల పైన ఇచ్చే బిక్ష కాదని అది ఒక స్థిరమైన హక్కు అని నిరూపించిన ఘనత ఆయనకే దక్కుతుందని సూచించారు. డి.ఎస్.నకార మార్గదర్శకత్వంలో సాగిన పోరాటాల ఫలితంగా నేడు కోట్లాదిమంది పెన్షన్ తీసుకుంటున్నామని పేర్కొన్నారు. అందులో భాగంగా అమలులో మరికొన్ని ఒడిదుడుకులు ఉన్నాయని వాటిని సకాలంలో సాధించుకోవాలంటే పెన్షనర్స్ అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని వారు కోరారు. ఈ సందర్భంగా పెన్షనర్స్ అందరికీ సాంప్రదాయ దుస్తులతో పాటు, శాలువతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పెన్షనర్స్ గోవింద్ రెడ్డి ,హరి నారాయణ, కే.జయరాం, గోవిందు ,ఎం నరసింహులు, ఎస్ స్వరూప్ ,డి.దేవేంద్ర ,జి. సూర్యనారాయణ ,ఎన్. రామ్ నాయక్ ,జి.వెంకటప్ప ,సి,ఎర్ర స్వామి , సి.చంద్రమౌళి ,జి. రామచంద్ర ,టీ.వి.రెడ్డి ,ఎస్. అబ్దుల్ రెహమాన్ ,మునే నాయక్ ,చంద్రశేఖర్, శాంతముని తదితరులు పాల్గొన్నారు.

# బహుజన సేవా సమితి నూతన కార్యవర్గం ఎన్నిక



**చౌడేపల్లి డిసెంబర్ 17 రిపబ్లిక్ న్యూస్ :**మండలంలోని బహుజన సేవా సమితి రిజిస్ట్రేషన్ నెంబర్ 174/2024 నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవస్థాపకులు గుండ్లూరు కృష్ణమూర్తి మాట్లాడుతూ బహుజన రాజ్యాధికారం సాధనలో భాగంగా ఎస్సి,ఎస్టీ,బిసి,మైనారిటీలందరిని కలుపుకోని, ఏకతాటిపై నడవడానికి ఈ సంస్థను ఏర్పాటుచేయడం జరిగిందని, ఈ సంస్థ పూర్తిగా ప్రపంచ మేధావి బాబాసాహేబ్ డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ సిద్దాంతాలకనుగుణంగా పనిచేస్తుందని ఆయన తెలిపారు. నూతన కార్యవర్గం లో భాగంగా ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులుగా గుండ్లూరు వేణుగోపాల్,ప్రధాన కార్యదర్శిగా శ్రీరాములు, చౌడేపల్లి మండలాధ్యక్షులుగా వసంతపల్లి చెంగల్రాయలు, కార్యదర్శిగా శేఖర్ బాబు, ఉపాధ్యక్షులుగా మునస్వామి, శెట్టిపేట శంకరప్ప, నరేష్, సంయుక్తకార్యదర్శిగా గడియారం శ్రీనివాస మూర్తి, ఖోశాధికారిగా శేఖర్, గంగాధర్, వెంకట్రమణ, గురుశేఖర్, సమీర్ భాషా, నరసింహులు, నారాయణ, గౌరవాధ్యక్షులుగా పొదలపల్లి రమణ ను ఏకగ్రీవంగా ఎనుకున్నారు.ఎన్నికకాబడిన వారు రెండు సంవత్సరాలు పదవికాలం లో ఉంటారని, అందరూ బాబాసాహేబ్ సిద్దాంతాలను అభివృద్ధి బాటలో నడిపించాలని ప్రమాణం చేయించారు. ఎన్నికైన వారు వ్యవస్థాపకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మండలవనరుల కేంద్రానికి భూమిపూజ

**చౌడేపల్లి డిసెంబర్ 17 రిపబ్లిక్ న్యూస్ :**



మండలంలోని మండల వనరుల కేంద్రం, పాతబడిపోవడంతో నూతన భవనం నిర్మాణం కొరకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారి కార్యాలయ ఆవరణంలో నూతన భవనానికి బుదవారం భూమిపూజ చేశారు. ఈ సందర్బంగా మండల విద్యాశాఖ అధికారి కేశవరెడ్డి మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఒకేచోట ఉండటం వలన పరిపాలనా సౌలభ్యం బాగుంటుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి లీలామాధురి, మడల విద్యాశాఖాధికారిణి తిరుమలమ్మ,నాయకులు ఆవుల రామచంద్ర,పవన్,చిన్నరెడ్డెప్ప, ఉపాధ్యాయబృదం పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ క్రికెట్ టోర్నమెంట్ విజేతగా పెద్దపంజాణి



**చౌడేపల్లి ప్రతినిధి డిసెంబర్ 17 రిపబ్లిక్ న్యూస్** చౌడేపల్లి మండలం, దుర్గ సముద్రం పంచాయతీ మైదానంలో గత నాలుగు రోజులుగా ఉపాధ్యాయులకు పలమనేరు డివిజనల్ స్థాయిలో క్రికెట్ టోర్నమెంట్ జరుగుతుంది. ఇందులో భాగంగా చివరి రోజున బుధవారం పుంగనూరు పెద్దపంజాణి మండలాలకు చెందిన ఉపాధ్యాయ టీములు తలపడ్డాయి.ఇందులో పెద్దపంజాణి ఉపాధ్యాయ టీము విజయం సాధించింది. పలమనేరు డివిజనల్ స్థాయిలో పది టీములు క్రికెట్ టోర్నమెంట్ ఆడగా చివరకు పెద్దపంజాణి మండల ఉపాధ్యాయ క్రికెట్ టీం విజయకేతం ఎగురవేసింది. ఎంఈఓ లు కేశవరెడ్డి, తిరుమలమ్మ, ఆయా మండలాలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# లంచం తీసుకుంటూ పట్టుబడ్డ సర్వేయర్

**పుంగనూరు ప్రతినిధి డిసెంబర్ 17 రిపబ్లిక్ న్యూస్:**



పుంగనూరు తాహశిల్దార్ కార్యాలయం లో ఏసీబీ దాడులు.20 వేలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ కి పట్టుబడ్డ గ్రామ సర్వేయర్ శ్రీరాములు మంగళం పంచాయతీ లో ఎనిమిది గుంటల భూమి సర్వే కొరకు 15 రోజుల క్రితం దరఖాస్తు చేసుకున్న రైతు ఉమాశంకర్ ను పలుమార్లు తిప్పించి, సర్వే సర్టిఫికెట్ ఇచ్చేందుకు రూ 50 వేలు ఒప్పందం కుదుర్చుకున్న సర్వేయర్ శ్రీరాములు,నేడు అడ్వాన్సుగా రూ 20 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ సర్వేయర్ శ్రీరాములు.

# అంగన్వాడి టీచర్లకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేసిన రాష్ట ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్.









**ఓబులవారిపల్లి డిసెంబర్ 17 రిపబ్లిక్ న్యూస్.**

అంగన్వాడి టీచర్లకు రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా 5జి టెక్నాలజీ ఫోన్ల పంపిణీకి శ్రీకారం చుట్టింది మండల కేంద్రం చిట్వేల్ లోని సమగ్ర శిశు సంక్షేమ అభివృద్ధి కార్యాలయంలో బుధవారం జరిగిన ఒక కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రోత్సాహంతో రాష్ట్ర ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు నియోజకవర్గం జనసేన పార్టీ శాసనసభ్యులు అరవ శ్రీధర్ చేతుల మీదుగా అంగన్వాడీ టీచర్లకు పంపిణీ చేయడం జరిగింది, ఆయనతోపాటు ఉమ్మడి జిల్లాల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్క రూపానంద రెడ్డి సతీమణి ముక్క వరలక్ష్మి కూడా పాల్గొని పలువురి టీచర్లు ఇన్చార్జిలకు
స్మార్ట్ మొబైల్ ఫోన్లు అందివ్వడం జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ శ్రీధర్ మాట్లాడుతూ

అంగన్వాడి కేంద్రాల్లోని పిల్లల తల్లిదండ్రులకు అంగన్వాడీ టీచర్లు సిబ్బంది భరోసాగా నిలవాలని పిల్లలకు పాలు గుడ్లు ఇస్తూ అన్ని విధాల కంటికి రెప్పలా చూసుకుని తల్లిదండ్రులకు నమ్మకం కలిగేలా ఉండాలి అన్నారు అంగన్వాడీ కేంద్రాలపై తల్లిదండ్రులకు ఎంతో నమ్మకం ఉంటుందని, ఆ విశ్వాసాన్ని నిలబెట్టుకునే బాధ్యత టీచర్లపై ఉందన్నారు. పిల్లలను ఎంతో జాగ్రత్తగా చూసుకోవడంతో పాటు, వారికి మంచి విద్య అందించే విధంగా ప్రోత్సహించాలన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా అంగన్వాడీ టీచర్లు టెక్నాలజీకి దగ్గరగా ఉండాలనే ఉద్దేశం మరియు గతంలో అందించిన ఫోన్లతో అంగన్వాడి టీచర్లు ఇన్చార్జిలు సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆ సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అత్యాధునిక టెక్నాలజీ కలిగిన 5జి స్మార్ట్‌ఫోన్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారని పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వం ద్వారా పిల్లలకు అందిస్తున్న ఆహార పదార్థాలు ప్రతి అర్హుడైన పిల్లవాడికి సక్రమంగా చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.స్మార్ట్‌ఫోన్లు అందుకున్న అంగన్వాడీ టీచర్లు స్పందిస్తూ, కొత్తగా ఇచ్చిన 5జి స్మార్ట్‌ఫోన్ల వల్ల తమ రోజువారీ పనులు మరింత సులభతరం అవుతాయని తెలిపారు. తమ శ్రమను గుర్తించి ప్రోత్సహిస్తున్నందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది, %చీణా% కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# పడకేసిన పారిశుధ్యం

## పట్టించుకోని పంచాయతీ అధికారులు.





**ఓబులవారిపల్లి డిసెంబర్ 17 రిపబ్లిక్ న్యూస్.**

మండల కేంద్రం ఓబులవారిపల్లెలో పలు ప్రాంతాలలో పారిశుధ్యం పడకేసింది, చెత్త కుప్పలు కుప్పలుగా పేరుకుపోయి దుర్గంధం, చెడు వాసన రావడంతో పలు వ్యాధులు మలేరియా డెంగ్యూ వంటి విష జ్వరాలతో సోకి అనేకమంది మంచం పట్టిన దాఖలాలు కోకోల్లలు వీటి పట్ల చర్యలు తీసుకోవలసిన పంచాయితీ ప్రభుత్వ శాఖల అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు ఇటీవల కురిసిన వర్షాలకు పల్లెల్లోనే పలు వీధులలోమురికి నీరు నిలిచి చెత్త కుప్పలు పేరుకుపోయి దుర్గంతో వాసన వెదజల్లుతున్నాయి మండల కేంద్రమైన ఓబులవారిపల్లి పంచాయతీలో రైల్వే స్టేషన్, పంచాయతీ కార్యాలయము కల్లాల మిట్టన జడ్పీ హైస్కూల్ ఉన్నత పాఠశాల ప్రధాన రహదారిన, గంగమ్మ గుడి సమీపాన, ప్రభుత్వ వసతిగృహన సమీపాన పలు గ్రామాలలో ఇదే తరహా దుస్థితి నెలకొని ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు, పంచాయతీ అధికారులు చెత్తను ఎత్తివేయడంలో విఫలమయ్యారని, పారిశుద్ధ్య విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, గ్రామాల పారిశుద్ధ్యని పట్టించుకోవడంలేదని తద్వారా చెత్త పేరుకుపోయి దుర్గంధం వెలబడుతుందని తిరగడానికి ఇబ్బందిగా ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు . ఓబులవారిపల్లి నడిబొడ్డున రైల్వే స్టేషన్ పక్కనే కుప్పలు కుప్పలుగా చెత్త పేరుకుపోయి పందులు తిరిగాడుతూన్నాయని, అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మెయిన్ గేట్ వద్ద పేరుకుపోయిన చెత్త ఆ చెత్త పక్కనే చిన్న పిల్లల అంగన్వాడి కేంద్రం ఉండడం వలన పేరుకుపోయిన చెత్త వల్ల దుర్గంధం వెలువడి చిన్న పిల్లలకు,స్కూల్ కి వెళ్లే విద్యార్థులకు రోగాలు సోకే ప్రమాదం ఉందని పిల్లల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం, నిత్యం జనాలు తిరిగాడే ప్రధాన వీధుల్లో కూడా చెత్తాచెదారం పేరుకుపోయి ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తుంది ఏటా పంచాయతీకి లక్షలాది రూపాయల నిధులు ప్రభుత్వం మంజూరు చేస్తున్నప్పటికీ వాటి పట్ల చర్యలు తీసుకోవలసిన పంచాయితీ సర్పంచ్ అధికారులు వాటిని స్వాహా చేసి పంచాయతీలోని ప్రజలకు అపరిశుభ్రతను పంచిపెడుతున్నారు



మండల కేంద్రమైన ఓబులవారిపల్లి పంచాయతీలో అన్ని శాఖల అధికారులు ప్రధానంగా మండల మేజిస్ట్రేట్ అయినా తాసిల్దార్ వీటి పట్ల నిధులు కేటాయించి ప్రజల అవసరాలని తీర్చి ఎప్పటికప్పుడు పల్లెల్లో పారిశుద్ధ్య పనులను పంచాయతీ అధికారులు సర్పంచ్లు వచ్చే చేయించవలసిన అభివృద్ధి అధికారి ఉన్న ప్రధాన పంచాయతీలోనే స్థానిక సర్పంచి నిధులు స్వాహా చేసి గ్రామాలలోని ప్రజల అవసరాలను తీర్చి పారిశుద్ధ్య పనులు చేయించడంలో విఫలమయ్యారు, ముందే పంచాయతీకి మంజూరైన నిధులను స్థానిక సర్పంచి మింగి పంచాయతీ అభివృద్ధి పట్ల పట్టించుకోకపోవడం చూస్తుంటే ఈ నిధుల నుంచి సంబంధిత అధికారులకు వాటాలు అందుతున్నట్లు తెలుస్తోంది గ్రామాలలోని వీధులన్నీ మురికూపాలుగా మారి దుర్గంధ వాసన వెదజల్లుతూ ప్రజలకు తీరని అసౌకర్యాన్ని కలిగిస్తుంటే పంచాయతీ సర్పంచి ఇంటికి ప్రజా ధనాన్ని ప్రభుత్వ నిధులను అక్రమంగా చట్టానికి వ్యతిరేకంగా కేటాయించి ఆయన ఇంటి చుట్టూ అపరిశుభ్రతకు చోటు లేకుండా పరిశుభ్రతకు పంచాయతీలోని సర్పంచ్ ఇల్లే ఆదర్శమన్నట్లు పంచాయతీ, ప్రభుత్వ అధికారులు నిధులు ఆయనకు దోచిపెట్టి పర్సంటేజీలు దండుకొని జేబులో నింపుకున్న వైనం చూస్తుంటే పంచాయతీలో పడకేసిన పారిశుధ్యం అపరిశుభ్రతకు ఆమడ దూరంలో పరిశుభ్రతకు నిదర్శనంగ ఉన్న ఇల్లే ఆదర్శం ఈ పారిశుద్ధ్య విషయమై పలుదపాలు స్థానిక సర్పంచ్ జైపాల్ రెడ్డిని వివరణ కోరేందుకు ఫోను ద్వారా ప్రయత్నిస్తే ఆయన నుంచి ఎలాంటి సమాధానం రాకపోవడం

# ఆందోళనకరంగా రూపాయి పతనం

**డిసెంబర్ 17 రిపబ్లిక్ న్యూస్.**
రోజురోజుకూ రూపాయి పతనం ఆందోళన కలిగిస్తోంది. అదేపనిగా దిగుమతులు పెంచుకోవడం, ఎగుమతులు తగ్గడం వంటి కారాణాలకు తోడు అంతర్జీతాయ పరిణామాల నేపథ్యంలో రూపాయి దిగజారుతోంది. ప్రపంచ మార్కెట్లో మన వస్తువుల ఉత్పత్తులు పెరిగితేనే మన విదేశీ మారక నిల్వలు పెరగడంతో పాటు, రూపాయి బలపడగలదు. అయితే గత దశాబ్దకాలంతో పోలిస్తే రూపాయి విలువ వందశాతం పడిపోయింది. ఇప్పుడు డాలర్‌తో పోలిస్తే 91 రూపాయలకు చేరింది. ఇది మనకు గుదిబండగా మారినా పెద్దగా స్పందన రావడం లేదు. ఆర్థికవేత్తలు, ప్రభుత్వం దీనిపై సీరియస్‌గా దృష్టి సారించడం లేదా అన్న అనుమానాలు వస్తున్నాయి. ఫారెక్స్ మార్కెట్లో రూపాయి యధేచ్ఛగా దిగజారుతూనే ఉంది. మంగళవారం డాలర్ మారకంలో రూపాయి విలువ మరో 15 పైసలు క్షీణించి ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయి 90.93 వద్ద స్థిరపడింది. అంతకు ముందు ఇంట్రాడేలో 36 పైసలు క్షీణించి జీవితకాల కనిష్ఠ స్థాయి 91.14 వరకు కూడా దిగజారింది. కేవలం 10 ట్రేడింగ్ సెషన్లలోనే డాలర్ మారకం లో రూపాయి 90 నుంచి 91 స్థాయికి పడిపోయింది. కేవలం ఐదు సెషన్లలోనే 1 శాతం మేరకు నష్టపోయింది. డాలర్ బలహీనత, క్రూడాయిల్ ధరల తగ్గుదల సైతం రూపాయి పతనాన్ని నిలువరించలేకపోయాయి. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 1.54 శాతం దిగజారి 59.63 డాలర్లకు దిగివచ్చింది. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ నెలలోనే రూపాయి 92 కన్నా దిగజారవచ్చని ఫారెక్స్ ట్రేడర్లు అంచనా వేస్తున్నారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందానికి భారత్ చేసిన కొత్త ప్రతిపాదనలను స్వీకరించేందుకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అంగీకరించలేదన్న వార్తలు రూపాయి మారకాన్ని ప్రభావితం చేశాయని ఫారెక్స్ ట్రేడర్లంటున్నారు. సరికొత్త ప్రతిపాదనలను భారత్ ఖరారు చేసే వరకు డీల్ నిలిచిపోయినట్టే అన్న భయాలు సెంటిమెంట్‌ను దెబ్బతీశా యి. మరోపక్క రూపాయి పతనాన్ని నిలువరించేందుకు ఆర్‌బీఐ జోక్యం చేసుకోకపోవడం వల్ల విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు నిధులు ఉపసంహరించడం మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టయింది. ఇదిలా ఉండగా 2027 జూన్ నాటికి రూపాయి 92–94 స్థాయికి దిగజారవచ్చని యాక్సిస్ బ్యాంక్ చీఫ్ ఎకనామిస్ట్ నీలకంఠ్ మిశ్రా అంచనా వేస్తున్నారు. అయితే రూపాయి ఎంత దిగజారినా మనం భయపడాల్సిందేమీ లేదన్నది ఆయన అభిప్రాయంగా ఉంది. మనం 68,500–69,000 కోట్ల డాలర్ల భారీ విదేశీ మారకపు నిల్వలతో అత్యంత శక్తివంతంగా ఉన్నామని ఆయన అన్నారు. ఈ ఏడాది డిసెంబరు 3వ తేదీ వరకు రూపాయి విలువ 5.1 క్షీణించిందని కేంద్రమంత్రి పంకజ్ వెల్లడించారు. రూపాయి విలువ ఇంతగా పడిపోవడానికి వాణిజ్య లోటే కారణమని ప్రభుత్వం చెబుతోంది. రూపాయి నిరంతర పతనం అంశాన్ని కొందరు సభ్యులు రాజ్యసభలో ప్రస్తావించగా ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి ఈ ప్రకటన చేశారు. ఈ ఏడాది రూపాయి విలువను వాణిజ్య లోటు, అమెరికాతో వాణిజ్య ఒప్పందం ప్రభావితం చేశాయని మంత్రి చెప్పారు. రూపాయి విలువ క్షీణత



వల్ల ఎగుమతి రంగం పోటీ సామర్థ్యం పెరుగుతుందని ఆయన అన్నారు. ఇదే సమయంలో దిగుమతుల విలువ పెరగవచ్చని కూడా ఆయన అంగీకరించారు. రూపాయి విలువను మార్కెట్ నిర్ణయిస్తుందని, దానికి ఎలాంటి లక్ష్యాన్ని నిర్దేశించలేదని మంత్రి స్పష్టం చేశారు. అయితే రూపాయి కదలికలను ఆర్‌బీఐ నిరంతరం ట్రాక్ చేస్తున్నదని, ఆటుపోట్లు తీవ్రంగా ఉంటే అవసరమైన మేరకు జోక్యం చేసుకుంటుందని ఆయన చెప్పారు. అయితే డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకపు విలువ మరింత క్షీణించే అవకాశం ఉందని, అయితే దీనిపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కొందరు వాదిస్తున్నారు. ఫార్వర్డ్ మార్కెట్‌లో ఆర్‌బీఐ జోక్యం వల్ల సమస్య వస్తోందని, ఇంతకు ముందు రూపాయిని ఒక స్థాయికి కట్టడి చేయడం ఒక తప్పిదమని పేర్కొన్నారు. గతంలో చేసిన తప్పిదాలు ఇప్పటికీ వెంటాడుతున్నాయని తెలిపారు. ఇకపోతే ఇటీవలి కాలంలో అమెరికా తనకు గిట్టని దేశాలపై డాలర్‌తో బాదుతోంది. రష్యా, ఇరాన్, వెనెజువెలా దేశాలపై ఆర్థిక ఆంక్షలు విధించింది. డాలర్లు చిక్కకుండా చేసి, వాటి వ్యాపారాన్ని దెబ్బతీసింది. ఆ దేశాలను ప్రపంచ వాణిజ్యం నుంచి బయటికి పంపడానికి ఇదంతా చేసింది. రేపు తమకూ ఇలాంటి పరిస్థితే తలెత్తితే ఎలాగని ఇతర దేశాల్లో ఆందోళనతో కూడిన అనుమానం మొదలైంది. ఫలితంగా, డాలర్ మీద ఆధారపడటం తగ్గించి కొత్త మార్గాల్లో వాణిజ్యం చేసే ప్రయత్నం ఊపందుకొంటోంది. రష్యా కూడా చైనా, భారత్, కొన్ని ఆఫ్రికన్ దేశాల కరెన్సీలు, రూబుళ్లలో వ్యాపారం చేస్తోంది. భారత్ 30 దేశాలతో రూపాయితో జమలు, చెల్లింపులకు ఖాతాలు తెరచింది. అయితే రష్యాకు భారత్ చేసే ఎగుమతులకన్నా దిగుమతులే ఎక్కువ కావడంతో మన రూపాయలు రష్యన్ బ్యాంకుల్లో పేరుకుపోతున్నాయి. రష్యా భారత్ నుంచి ఎక్కువ దిగుమతులు చేసుకుంటే అవి ఖర్చయ్యేవి. కాకపోతే, ఆ రూపాయలతో భారత్‌లో పెట్టుబడులు పెట్టే అవకాశం ఉండటంతో, ఆ దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. భారత్ ఇతర దేశాలతో రూపాయలు, స్థానిక కరెన్సీల్లో వ్యాపారం మొదలుపెట్టింది. సింగపూర్, యుఏఈ, నేపాల్, భూటాన్‌లలో యూపీఐ చెల్లింపులు ఊపందుకుంటున్నాయి. ఒక్కసారిగా డాలర్లకు దూరం జరిగితే చమురు, ఇతర దిగుమతుల ధరలు పెరిగిపోయి సామాన్యులు ద్రవ్యోల్బణం బారిన పడతారు. అందుకే డాలర్ ఆధిపత్యాన్ని క్రమక్రమంగా వదిలించుకోవాలని ప్రపంచ దేశాలు చూస్తున్నాయి. ఈ క్రమంలో భారత్ కూడా బలమైన వాణిజ్యం దిశగా అడుగులు వేయాల్సి ఉంది. అంతకుముందే రూపాయిని బలోపేతం చేసుకుంటే మంచిది. ప్రపంచంలో ఇప్పటికీ 47శాతం లావాదేవీలకు డాలర్లనే ఉపయోగిస్తున్నారు. అందుకని, మరికొంత కాలం డాలర్ ఆధిపత్యం కొనసాగవచ్చు. ఆ తరవాత కూడా డాలర్ స్థానాన్ని ఏ ఒక్క దేశ కరెన్సీ ఆక్రమించకపోవచ్చు. స్థానిక కరెన్సీలు, డిజిటల్ కరెన్సీలు, బంగారం వాడకం పెరగవచ్చు.

# ఆపరేషన్ సిందూర్ వ్యవహారం

## పృథ్వీరాజ్ చౌహాన్ వివాదాస్పద వ్యాఖ్యలు

### క్షమాపణలు చెప్పేది లేదని ప్రకటన



ముంబై, **డిసెంబర్ 17 రిపబ్లిక్ న్యూస్.**
ఆపరేషన్ సిందూర్‌పై మహారాష్ట్ర మాజీ సిఎం పృథ్వీరాజ్ చవాన్ వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. అయితే తాను క్షమాపణలు చెప్పేది లేదని ఆయన ప్రకటించారు. పహల్గాంలో ఉగ్ర దాడికి ప్రతీకారంగా భారత్ చేసిన ఆపరేషన్ సిందూర్ గురించి మహారాష్ట్ర మాజీ సీఎం, కాంగ్రెస్ సీనియర్ నేత పృథ్వీరాజ్ చవాన్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. చవాన్ వ్యాఖ్యలను భాజపా తీవ్రంగా ఖండించింది. ఈ క్రమంలో తన వ్యాఖ్యలను సమర్థించుకుంటూ క్షమాపణలు చెప్పేది లేదని స్పష్టం చేశారు. పుణెలో విలేకరులతో మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్ గురించి పలు వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఇవికాస్త రాజకీయంగా దుమారం రేపుతున్నాయి. దీనిపై భాజపా జాతీయ అధికార ప్రతినిధి సీఆర్ కేశవన్ మాట్లాడుతూ.. పృథ్వీరాజ్ చవాన్ పాకిస్థాన్ ప్రతినిధిలా మాట్లాడుతున్నారని విమర్శించారు. విజయ్ దివస్ నాడు మన సాయుధ దళాలను ఉద్దేశపూర్వకంగా దూషించి, వారిని రద్దు చేయాలంటూ వ్యాఖ్యానించడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. చవాన్ వ్యాఖ్యలను కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియా, రాహుల్ గాంధీలు ఎందుకు ఖండించలేదని, ఆయనపై చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. ఈ సందర్భంగా సైన్యంపై గతంలో రాహుల్ చేసిన వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు మందలించిన విషయాన్ని ప్రస్తావించారు. చవాన్‌పై చర్యలు తీసుకోవాలని, ఆయన క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. భాజపా రాజ్యసభ ఎంపీ బ్రిజ్‌లాల్ కూడా చవాన్ వ్యాఖ్యలను ఖండించారు. కాంగ్రెస్ ఎప్పుడూ పాక్‌కు అనుకూలంగా వ్యాఖ్యలు చేస్తూ.. భారత్‌ను అవమానిస్తుందని విరుచుకుపడ్డారు. ఇక, భాజపా నేతల ప్రతిస్పందనల క్రమంలో చవాన్ తన వ్యాఖ్యలను సమర్థించుకున్నారు. 'ఇప్పుడు దీని గురించి నేను ఇంకేమీ చెప్పాలనుకోవడం లేదు. కానీ నేను ఎలాంటి క్షమాపణ చెప్పను. దాని అవసరం లేదు. నేను ఎలాంటి తప్పుడు వ్యాఖ్యలు చేయలేదని విలేకరులతో అన్నారు.

# రాజధాని కాలుష్యంపై ఆందోళన

## 50శాతం వర్క్ ఫ్రమ్ హోమ్‌కు సర్కార్ ఆదేశం



**న్యూఢిల్లీడిసెంబర్ 17 రిపబ్లిక్ న్యూస్.** దేశ రాజధాని ఢిల్లీ కాలుష్య కోరల్లో చిక్కుకుని అల్లాడిపోతోంది. శీతాకాలం కావడంతో ఢిల్లీలో వాయు కాలుష్య సంక్షోభం తలెత్తింది. గత కొన్ని రోజులుగా వాయు కాలుష్యం ప్రమాదకరస్థాయిలో నమోదవుతోంది. ఏక్యూఐ లెవెల్స్ 400కిపైనే నమోదవుతున్నాయి. దీంతో ప్రజలు పలు ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో కాలుష్య కట్టడికి ప్రభుత్వం కఠిన నిబంధనలు అమలు చేస్తోంది. ఇప్పటికే పలు ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. నగరంలోని అన్ని సంస్థలకు 50శాతం వర్క్ ఫ్రమ్ హోమ్‌ను తప్పనిసరి చేసింది. ఢిల్లీ ప్రభుత్వం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. నగరంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు తప్పనిసరిగా 50 శాతం వర్క్ ఫ్రమ్ హోమ్ పద్ధతిలో పనిచేయాలని ఆదేశించింది. ఈ ఆదేశాలను ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధిస్తామని కూడా హెచ్చరించింది. అంతేకాదు, కాలుష్య నిరోధక ఆంక్షల కారణంగా పని కోల్పోయిన రిజిస్టర్డ్ నిర్మాణ కార్మికులకు రూ. 10,000 పరిహారం అందించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. రాజధాని ఢిల్లీలో కాలుష్యం కట్టడిపై అక్కడి ట్రిపుల్ ఇంజిన్ సర్కారు చేతులెత్తేసింది. రోజురోజుకూ దిగజారుతున్న కాలుష్య ప్రమాణాలపై బీజేపీ మంత్రి మంజీందర్ సింగ్ మంగళవారం ప్రజలకు క్షమాపణ చెప్పారు. కాలుష్య కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్న మాట వాస్తవమేనని అంగీకరించిన ఆయన, ఆ తప్పునకు మాత్రం మునుపటి ఆప్ ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. కేవలం 9,10 నెలల్లో కాలుష్య స్థాయిని తగ్గించడం సాధ్యం కాదన్నారు. ఢిల్లీలో కాలుష్యం నేపథ్యంలో ఇక నుంచి పొల్యూషన్ అండర్ కంట్రోల్ సర్టిఫికెట్ (ఖఙఅఅ)ని చూపిన వాహనదారులకే ఇంధనం నింపాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# వృద్ధి లక్ష్యాన్ని 17.11 శాతంగా పెట్టుకున్నాం

**17 వర్టికల్స్‌లో ఫలితాలు సాధిస్తేనే జీఎస్డీపీ పెరుగుదల**

**లైవ్ స్టాక్, మాన్యుఫాక్చరింగ్, ఫిషింగ్ తదితర రంగాల్లో ప్రగతి సాధించాలి**

**కలెక్టర్ల సదస్సులో సిఎం చంద్రబాబు నాయుడు సూచన**




అమరావతి **డిసెంబర్ 17 రిపబ్లిక్ న్యూస్.:** వ్యవసాయం, ఇండస్ట్రీ, సర్వీస్ సెక్టార్లలో సాధించిన త్రైమాసిక ఫలితాలపై పరీక్షలు రాసిన విద్యార్థిలా ఎదురు చూస్తానని.. దీనికి అనుగుణంగానే అధికారులు పని చేయాలని, లక్ష్యాలను చేరుకోవాలని సిఎం చంద్రబాబు కలెక్టర్లకు సూచనలు చేశారు. గడిచిన రెండు త్రైమాసికాల్లో మెరుగైన ఫలితాలను సాధించగలిగామన్నారు. ఈసారి వృద్ధి లక్ష్యాన్ని 17.11 శాతంగా పెట్టుకున్నామని.. మొత్తం 17 వర్టికల్స్‌లో ఫలితాలు సాధిస్తేనే జీఎస్డీపీ పెరుగుతుందని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 5వ కలెక్టర్ల సమావేశం కొనసాగుతోంది. వివిధ శాఖల పనితీరుపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఆయా శాఖలకు చెందిన ప్రగతిపై ఉన్నతాధికారులు ప్రజంటేషన్లు ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ..లైవ్ స్టాక్, మాన్యుఫాక్చరింగ్, ఫిషింగ్ సహా వేర్వేరు రంగాల్లో ఈ ప్రగతిని సాధించాలని కలెక్టర్లకు తెలియజేశారు. వ్యవసాయ రంగం ఎప్పుడూ డిమాండ్ డ్రివెన్‌గా ఉండాలన్నారు. జీఎస్డీపీ సాధనలో ప్రణాళిక అత్యంత కీలకమని... జిల్లా స్థాయిలో పక్కా ప్రణాళికలను రూపొందించుకోవాలని సూచించారు. అందుకే అభివృద్ధి వికేంద్రీకరణ ద్వారా కొన్ని ప్రాంతాలకు చేయూత ఇస్తున్నామని చెప్పారు. ప్రతీ యూనిట్, ప్రతీ శాఖలో సామర్థ్యాలను పెంచేందుకు ప్రయత్నిస్తున్నా మన్నారు. వచ్చే కలెక్టర్ల సదస్సుకు ప్రగతిలో, కలెక్టర్లు, ఉన్నతాధికారుల పనితీరులో క్వాంటం ఇంప్రూవ్మెంట్ కనిపించాలని తెలిపారు. పశుగ్రాసం పెంచే అంశంపై డ్వాక్రా మహిళలను భాగస్వామ్యం చేయలని అన్నారు. గతంలో తెలంగాణతో పోటా పోటీగా ఉండేవాళ్లమని.. గత ప్రభుత్వం అవలంభించిన తప్పుడు విధానాల వల్ల ఏపీ దక్షిణ భారతదేశంలో చివరి స్థానానికి చేరిందన్నారు. దీన్ని తిరిగి గేరప్ చేయాలని.. అగ్ర స్థానానికి చేరాలని చెప్పుకొచ్చారు. 2024 తర్వాత జీఎస్డీపీ కాస్తంత మెరుగైందన్నారు. వ్యవసాయ రంగంపై బాగా ఫోకస్ పెట్టాలని తెలిపారు. వ్యవసాయ రంగంలో ఎంత చేస్తున్నా... ఇంకా మిగిలే ఉంటుందని అన్నారు. మార్కెటింగ్ ఇంటెలిజెన్స్ బలోపేతం చేయాలని సీఎం తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లకు మన ఉత్పత్తులను పంపేలా చేయగలిగితే వ్యవసాయ రంగం సుస్థిరత సాధిస్తుందని చెప్పారు. అంతర్జాతీయ స్థాయిలో వ్యవసాయ, ఉద్యాన ఉత్పత్తులను ఎగుమతి చేసే స్థాయిలో పంటలు పండించాలని అన్నారు. ఉద్యాన రంగంలో కూడా భారీ ఎత్తున పెట్టుబడులు రావాల్సిన అవసరం ఉందని సీఎం వెల్లడించారు. బీ ఖరీఫ్ రబీ మూడు సీజన్లు స్వల్ప కాలిక, ఐదేళ్ల కాలానికి మధ్య, 10 -15 ఏళ్లకు దీర్ఘకాలిక ప్రణాళికల్ని తయారు చేసుకోవాలని ఆదేశించారు. డిమాండ్ డ్రివెన్ పంటలు, వాటర్ సెక్యూరిటీ, ఫుడ్ ప్రాసెసింగ్, అగ్రిటెక్ లాంటి పదిసూత్రాలను ఇంటిగ్రేట్ చేసుకోవాలన్నారు. హార్టికల్చర్ విషయంలో ఏపీ నెంబర్ 1 ఉన్నామన్నారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాల్లో పూర్వోదయ కింద అభివృద్ధి ప్రణాళికలు చేస్తున్నామని అన్నారు. 2047కు ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలిచేలా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఏ ఒక్కరు వెనుకపడినా లక్ష్యాలను చేరుకోవటం కష్టతరం అవుతుందని తెలిపారు. గేట్స్ ఫౌండేషన్, అగ్రివాచ్ లాంటి సంస్థల సేవలను వినియోగించుకుని రైతులకు లాభసాటిగా ఉండేలా చర్యలు తీసుకోవాని సమావేశంలో వెల్లడించారు.దేశీయంగా, అంతర్జాతీయ మార్కెట్లకు పంపేలా చర్యలు ఉండాలన్నారు. 60–70 వేల కోట్ల ప్రైవేటు పెట్టుబడులు కూడా ఈ ఉద్యాన పంటల రంగంలో రావాల్సిన అవసరం ఉందని చెప్పారు. నాణ్యమైన ఉత్పత్తులను పండించేలా రైతులకు అవగాహన చైతన్యం కల్పించాలని అన్నారు. సేవల రంగంలో పర్యాటకం కూడా కీలకమని స్పష్టం చేశారు. బాపట్లలోని సూర్యలంక లాంటి బీచ్‌ల వద్ద ప్రముఖ బ్రాండ్లు వచ్చేలా చూడాలని కలెక్టర్లకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. విశాఖ భాగస్వామ్య సదస్సులో చేసుకున్న ఒప్పందాలను గ్రౌండ్ చేసుకునేలా భూ కేటాయింపులు చేసుకోవాలని మంత్రి లోకేష్ అన్నారు. సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు దీనిపై దృష్టి పెట్టాలన్నారు. ఐటీ, పరిశ్రమలు, ఎంఎస్ఎంఈ మంత్రులంతా దీనిపై ప్రత్యేక దృష్టితో ఉన్నామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

# ఆధార్ డేటా సురక్షితం

## పార్లమెంటులో కేంద్రమంత్రి వెల్లడి



న్యూఢిల్లీ, **డిసెంబర్ 17 రిపబ్లిక్ న్యూస్.**
భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ డేటా బేస్ నుంచి ఆధార్‌కార్డు హోల్డర్ల డేటా దుర్వినియోగం జరగలేదని కేంద్రం స్పష్టంచేసింది. ఆధార్ డేటా బదిలీ, స్టోరేజీ సమయంలో అధునాతన ఎన్‌క్రిప్షన్ టెక్నాలజీని వినియోగిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. నేషనల్ క్రిటికల్ ఇన్ఫర్మేషన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రొటెక్షన్ సెంటర్ పర్యవేక్షణలో ఆధార్ వ్యవస్థ సురక్షితంగా ఉందని తెలిపారు. అధునాతన భద్రతా చర్యల కారణంగా పౌరుల ఆధార్ డేటా సురక్షితంగా ఉందని కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌కు వెల్లడించింది. ఈ మేరకు కేంద్ర ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద లోక్‌సభలో ఓ ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. ప్రపంచంలోనే అతిపెద్ద బయోమెట్రిక్ గుర్తింపు వ్యవస్థ అయిన ఉడాయ్‌లో సుమారు 134 కోట్ల మంది ఆధార్ హోల్డర్లు ఉన్నారు. ఇప్పటి వరకు 16వేల కోట్ల అథంటేకేషన్ లావాదేవీలు జరిగాయని కేంద్రమంత్రి తన సమాధానంలో వెల్లడించారు. బలమైన సాంకేతిక, సంస్థాగత భద్రతా చర్యల కారణంగా ఆధార్ డేటా సురక్షితంగా ఉందని తెలిపారు. ఆధార్ డేటా భద్రతకు ఉడాయ్.. డిఫెన్స్- ఇన్- డెప్త్ విధానాన్ని అనుసరిస్తూ బహుళ అంచెల భద్రతా వ్యవస్థను అమలు చేస్తోందన్నారు. ఇందులో ఒక లేయర్ దెబ్బతిన్నా.. మిగిలినవి డేటాకు రక్షణ కల్పిస్తాయని చెప్పారు. ఇది ఎప్పటికప్పుడు ఆధార్ సైబర్ సెక్యూరిటీకి సంబంధించి సూచనలు చేస్తుంటుందని పేర్కొన్నారు. దీనికితోడు స్వతంత్ర ఆడిట్ ఏజెన్సీలు కూడా ఆధార్ ఎకోసిస్టమ్‌ను నిరంతరం పర్యవేక్షిస్తున్నాయని తెలిపారు.